11 . 11. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

మంగళవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 162 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



సచివాలయం లో మైనారిటీ వెల్ఫేర్ మరియు పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన అజారుద్దీన్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్.

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 10:

## మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు

అందెశ్రీ మృతిపై ప్రధాని మోడీ సంతాపం



## తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు

అందెశ్రీ మృతికి సిఎం రేవంత్ తీవ్ర సంతాపం

అధికార లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం



తిరిగిరాని లోకాలకు వెళ్లిన తెలంగాణ గొంతుక

అస్వస్థతతో తెల్లవారు జామున కన్నుమూత



# మాయమైన మనిషి అందెశ్రీ

- తెలంగాణ గీతంగా అందెశ్రీ జయ..జయహే తెలంగాణ
- తీవ్ర విచారం వ్యక్తం చేసిన రేవంత్, కెసిఆర్, చంద్రబాబు
- పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం

మనిషిన్నవాడు మాయమై పోయాడు. మానవ్వం ఉన్న చోటుకు తిరిగి రాకుండా పోయారు. పల్లె అన్నీ నేర్పిందన్న ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూశారు. 64 ఏండ్ల అందెశ్రీ కొతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం రాత్రి లాలాగూడలోని తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గేయంగా గుర్తించింది.

**హైదరాబాద్,నవంబర్10( వెలుతురు):** 1961, జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తిలో అంటే ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలో ఉన్న రేబర్తిలో అందెశ్రీ జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లన్న. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. 'మాయమై పోతున్నడమ్మ మనిషన్నవాడు' అనే పాటతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అశు కవిత్వం చెప్పడంలో దిట్ట అయిన అందెశ్రీ.. ప్రజాకవి, ప్రకృతి కవిగా ప్రసిద్ధి చెందారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తన పాటలతో ప్రజలను ఉత్తేజితులను చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'తోపాటు ఎన్నో పాటలు రాశారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు.



## ఢిల్లీ ఎర్రకోట వద్ద భారీ పేలుడు

- కారులో పేలుడు పదార్థాలను రిమోట్‌తో పేల్చివేత
- 10 మంది మృతి..ముగ్గురి పరిస్థితి విషమం
- ఢిల్లీలో రెడ్ అలర్ట్ ప్రకటించిన పోలీసులు
- ముమ్మరంగా గాలింపు చర్యలు

## ఎర్రకోట వద్ద పేలుడు ఘటన

- ఆరా తీసిని ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,నవంబర్10(వెలుతురు):** ఎర్రకోట సమీపంలో చోటుచేసుకున్న పేలుడు ఘటనపై ప్రధాని మోడీ ఆరా తీశారు. కేంద్ర హోంశాఖ మంత్రి

## విద్యారంగానికి పునాదులు వేసిన మౌలానా



ఆజాద్ జయంతి సందర్భంగా స్మరించుకున్న రేవంత్

**హైదరాబాద్,నవంబర్10 ( వెలుతురు):** భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రిగా పని చేసి దేశ విద్యా రంగానికి పునాదులు వేసిన

## జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా మద్యం..డబ్బుల పంపిణీ



- ఆధారాలతో ఇసికి ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్
- చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్,నవంబర్10( వెలుతురు):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్

## ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం

- గడువులోగా విచారించని స్పీకర్
- మరోమారు సుప్రీం గడప తొక్కిన బిఆర్ఎస్



**న్యూఢిల్లీ,నవంబర్10( వెలుతురు):** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఫిరాయింపు ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు

## అత్యాధునికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

- రూ.715 కోట్లతో రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులు
- స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఏర్పాటు
- రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం
- ప్రత్యేకంగా 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు ఏర్పాటు
- ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

శంషాబాద్ విమానాశ్రయం తరహాలో ఆధునీకరణ



**హైదరాబాద్,నవంబర్10( వెలుతురు):** శంషాబాద్ విమానాశ్రయం మాదిరిగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దుతున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో అధునాతనంగా రూపుదిద్దుకోబోఓతోందని అన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా ఆధునీకరణ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం.. మీడియాతో ఆయన మాట్లాడారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను మెట్రో




హోటల్ తాజ్ కృష్ణ బంజారాహిల్స్ లో ఆదివారం ప్రెస్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో గౌరవనీయులు చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి గారితో ఏ. రాజేష్ వైస్ ప్రెసిడెంట్ తో పాటు ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు హైదరాబాద్

9391016666.

## బీహార్‌లో రెండోదశ పోలింగ్

- పలు పార్టీలకు చావోరేవోగా పోరు
- పలు ప్రాంతీయ పార్టీలు ఉనికి చాటుకునే యత్నం
- ఎంఐఎం కూడా ప్రభావం చూపే ప్రయత్నం



**పాట్నా,నవంబర్10( వెలుతురు):** బీహార్ ఎన్నికలలో రెండవ దశ ఓటింగ్ కొన్ని ప్రాంతీయ పార్టీలకు చావోరేవోగా మారాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వాస్తవానికి బీహార్ రెండవ దశ ఎన్నికల్లో అనేక అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇక్కడ పోటీలో ఉన్న చిన్న పార్టీల విజయ అవకాశాలు ఏకంగా

## మొంథా తుఫాన్ సమయంలో మంత్రుల పర్యవేక్షణ



- కేబినేట్‌లో అభినందించిన సిఎం చంద్రబాబు

**అమరావతి,నవంబర్10( వెలుతురు):** మొంథా తుఫాను సమయంలో క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేసినందుకు మంత్రులను సీఎం చంద్రబాబు అభినందించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం సందర్భంగా వారిని అభినందించారు. ప్రతీ మంత్రి స్వయంగా ప్రాంతాల్లో ఉండి ప్రజలకు వేగంగా సహాయం అందేలా చర్యలు తీసుకున్నారని

## మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు

**న్యూఢిల్లీ,నవంబర్10( వెలుతురు):**

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతి పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంతాపం తెలిపారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని స్పందిస్తూ.. అందెశ్రీ మృతి మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటన్నారు. ప్రజల పోరాటాలకు, ఆకాంక్షలకు అందెశ్రీ గొంతుకగా నిలిచారని అన్నారు. అందెశ్రీ కుటుంబసభ్యులకు, అభిమానులకు ప్రధాని మోడీ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. 'అందె శ్రీ మరణం మన సాంస్కృతిక, మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు. ఆయన ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి. ఒక గొప్ప కవి, మేధావి అయిన ఆయన, ప్రజల పోరాటాలకు , ఆకాంక్షలకు , అకుంఠిత స్ఫూర్తికి గొంతుకగా నిలిచారు. ఆయన పదాలకు హృదయాలను కదిలించే శక్తి, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను ఏకం చేసే శక్తి, ప్రజల సాంఘిక హృదయస్పందనకు రూపం ఇచ్చే శక్తి ఉన్నాయి. ఆయన సామాజిక స్పృహను, సాహితీ సౌందర్యంతో మిళితం చేసిన విధానం అద్వితీయం. వారి కుటుంబసభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. ఓం శాంతి' అంటూ ప్రధాన మోడీ తెలుగులో ట్వీట్ చేశారు. కాగా.. ప్రముఖ కవి అందెశ్రీ సోమవారం ఉదయం కన్నుమూశారు. ఇంట్లో కుప్పకూలి పడిపోయిన ఆయనను కుటుంబసభ్యులు గాంధీ ఆస్పత్రికి తరలించగా.. ఆయన అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. అందెశ్రీ మృతిపట్ల రాజకీయ నేతలు, సాహితీ వేత్తలు, ప్రముఖులు సంతాపం తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తదితరులు సంతాపం తెలియజేశారు.

## తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు

**హైదరాబాద్,నవంబర్10( వెలుతురు):**

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధనలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందని గుర్తు చేశారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామని, అందెశ్రీతో కలిసి పంచుకున్న ఆలోచనలు, ఆయనతో తనకున్న అనుబంధాన్ని సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ... ఆయన మరణం పట్ల ముఖ్యమంత్రి తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. స్వరాష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ప్రముఖ కవి, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీకి అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని చీఫ్ సెక్రెటరీకి ఆదేశాలు జారీ చేశారు.

## ఎర్రకోట వద్ద పేలుడు ఘటన

అమిత్ షాకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. మరోవైపు, ఈ పేలుడు ఘటనకు సంబంధించిన వివరాలను దిల్లీ పోలీస్ కమిషనర్ వెల్లడించారు. సాయంత్రం 6.52 గంటలకు ఓ వాహనం ఎర్రకోట సమీపంలోని రెడ్ సిగ్నల్ వద్ద వచ్చి ఆగిందని, ఆ వెంటనే పేలుడు సంభవించిందని తెలిపారు. పేలుడు ధాటికి పలు వాహనాలకు మంటలు అంటుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో పలువురు మృతి చెందగా.. మరికొంత మంది గాయపడినట్లు చెప్పారు. దేశ రాజధాని నగరం దిల్లీలో ఎర్రకోట సమీపంలోని ఓ కారులో జరిగిన పేలుడు ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన దిల్లీ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడారు. పేలుడు ఘటన వివరాలను అమిత్ షాకు కమిషనర్ వివరించారు. మరోవైపు, ఈ ఘటనకు సంబంధించి ఎప్పటికప్పుడు ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌ను హోంమంత్రి ఆరా తీస్తున్నారు. మరోవైపు, ఈ ఘటన తీవ్ర బాధాకరమని కాంగ్రెస్ పేర్కొంది. దీనిపై సమగ్రమైన, వేగవంతమైన దర్యాప్తు చేయాలని డిమాండ్ చేసింది. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. మరోవైపు, ఈ దుర్ఘటనపై దిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ స్పందించారు. పేలుడు జరిగి కొందరు మృతిచెందినట్లు వస్తున్న వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఇది చాలా బాధాకరమంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ పేలుడు ఎలా జరిగిందో, దీని వెనుక ఏదైనా కుట్ర ఉందా అనేదానిపై పోలీసులు, ప్రభుత్వం వెంటనే దర్యాప్తు చేయాలని కోరారు.

## ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం

ఇచ్చిన గడువు ముగిసినా, ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ పిటిషన్ దాఖలు చే సింది. ఈ పిటిషన్‌ను త్వరగా విచారణకు స్వీకరించాలని అభ్యర్థించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై జూలై 31న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని బీఆర్ఎస్ తన పిటిషన్‌లో గుర్తుచేసింది. అక్టోబర్ 31వ తేదీ లోపు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించిందని తెలిపింది. అత్యున్నత స్థానం ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. దీంతో ఇంకా ఫిరాయింపు నేతలు ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నారని చెప్పింది. అందుకే మరోసారి అత్యున్నత స్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని చెప్పింది. ఈ విషయంలో ప్రొసీడింగ్స్ ఆలస్యం చేస్తే.. వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవచ్చని సుప్రీంకోర్టు గతంలోనే చెప్పిందని బీఆర్ఎస్ తెలిపింది. ఇంకా ప్రొసీడింగ్స్ ఎవిడెన్స్ స్టేజిలోనే ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ తరఫు న్యాయవాదులు తెలిపారు. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి రిటైర్ అయ్యేంతవరకు ఈ ప్రక్రియను సాగదీయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ వాదనలు విన్న సీజేఐ.. నవంబర్ 24తో సుప్రీంకోర్టు ముగిసినట్లు కాదని స్పష్టం చేశారు. వచ్చే సోమవారం ఈ కేసు విచారణ జరుపుతామని తెలిపారు.

## మొంథా తుఫాన్ సమయంలో మంత్రుల పర్యవేక్షణ

ప్రశంసించారు. మొంథా తుఫాను సమయంలో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయడం వల్లే సహాయక చర్యలు అత్యంత వేగంగా జరిగాయని తెలిపారు సీఎం చంద్రబాబు. ఆర్టీజీ సెంటర్ ద్వారా నిరంతర పర్యవేక్షణ, టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంత్రులు, అధికారులు టీం స్పిరిట్‌తో పనిచేయడం ఈ ఫలితాలకు ప్రధాన కారణమని చంద్రబాబు పేర్కొన్నారు. తుఫాను సమయంలో అందరూ ఎలా కష్టపడ్డారో తాను ప్రత్యక్షంగా గమనించినట్టు వెల్లడించారు.

## విద్యారంగానికి పునాదులు వేసిన మౌలానా

ఘనత మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. మౌలానా జయంతి సందర్భంగా విద్యారంగ ప్రగతికి ఆయన చేసిన సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. మహనీయుడి జయంతి రోజునే నవంబరు 11న జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించుకుంటున్నామని చెప్పారు. సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్‌గా, వయోజన అక్షరాస్యత, సార్వత్రిక ప్రాథమిక విద్య, 14 సంవత్సరాల్లోపు బాలబాలికలందరికీ నిర్బంధ ఉచిత విద్య, వృత్తి శిక్షణలతో పాటు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటు వంటి విభిన్న విధానాలతో దేశంలో విద్యారంగాభివృద్ధికి ఆజాద్ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. మౌలానా ఆజాద్ స్ఫూర్తితో విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. అందులో భాగంగానే గ్రామీణ, నిరుపేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన ఉచిత విద్య అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు వివరించారు. ఐటీఐలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేశామని తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ఉపాధ్యాయులు, లెకర్చర్ల నియామకంతో రాష్ట్రంలో విద్యాభివృద్ధికి పాటుపడుతున్నామని పేర్కొన్నారు. జాతీయోద్యమంలో పాల్గొనడంతో పాటు అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షునిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించారని సీఎం కొనియాడారు. ఖిలాఫత్ ఉద్యమములో పాల్గొని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకముగా పోరాడారని గుర్తు చేశారు. జాతీయోద్యమములో హిందూ ముస్లిం ఐక్యతను కోరుకొని దేశ విభజనను వ్యతిరేకించాడని తెలిపారు. స్వాతంత్యం÷-ర అనంతరం మైనారిటీలకు గొంతుకగా నిలిచారని పేర్కొన్నారు.

## మాయమైన మనిషి అందెశ్రీ

2006లో గంగ సినిమాకు నంది పురస్కారం అందుకున్నారు. 2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కరం, లోక్‌నాయక్ పురస్కారం అందుకున్నారు.అందెశ్రీ ఆకస్మిక మృతిపట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందన్నారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామన్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ సీఎం సంతాపం వ్యక్తం చేశారు. కవి,రచయిత అందెశ్రీ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అందెశ్రీ మృతి పట్ల స్పీకర్ ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీ మృతి పట్ల భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతితి వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధన సాంస్కృతిక ఉద్యమంలో అందెశ్రీ పాల్గొన్నారని గుర్తుచేశారు. తన పాటలతో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని పేర్కొన్నారు. అందెశ్రీ మృతిపట్ల భారత రాష్ట్ర సమితి నేతలు కేటీఆర్, హరీశ్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీకి పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈమేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

# జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా మద్యం..డబ్బుల పంపిణీ

పార్టీ ఇష్టారాజ్యంగా మద్యాన్ని ప్రవహింపజేస్తూ, విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. లక్షకు పైగా చీరలు, మిక్సీ గ్రైండర్లను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. వీటన్నింటికీ సంబంధించిన ఫొటోలు, వీడియో ఆధారాలను ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించామని తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను కోరామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి డబ్బులు పంపిణీ చేయడంపై హైదరాబాద్ బీఆర్కే భవన్‌లో సీఈవో సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంతమంది పోలీసులు, ఇతర అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారిపోయారని విమర్శించారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. అధికార పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా జూబ్లీహిల్స్ ఓటర్లు తెలివైన వారు అని.. తగిన రీతిలో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని విషయాలను ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకొచ్చామని తెలిపారు. సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలను ఈసీకి అందజేసి.. ఆయా బూత్‌ల్లో కేంద్ర బలగాలను పెట్టాలని కోరామన్నారు. ముఖ్యంగా మహిళా పోలీసు అధికారులు, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లను నియమించి, లోపలికి వెళ్లే ఓటర్ల ఐడెంటిటీని గుర్తించాలని.. ఆ తర్వాతే వారిని పోలింగ్ బూత్‌లోకి అనుమతించాలని కోరామని తెలిపారు. ఓటర్ ఐడీ గుర్తించకుండా ఓటర్లను పోలింగ్ బూత్‌లకు పంపించకూడదని సూచించారు. మహిళా ఓటర్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఈసీని కోరామని హరీశ్‌రావు తెలిపారు. చాలావరకు ఫేక్ ఓటర్ ఐడీలను తయారుచేశారని.. దానికి సంబంధించిన వీడియోను ఎన్నికల ప్రధాన అధికారికి సమర్పించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం, ఫేక్ ఐడీ కార్డుల వివరాలను ఎలక్షన్ అబ్జర్వర్లకు కూడా అందజేశామని పేర్కొన్నారు. తొత్తులుగా మారిన అధికారులపై తప్పకుండా చర్యలు చేపడతామని సీఈవో హామీ ఇచ్చారని తెలిపారు.అధికారంలోకి వచ్చిన ఈ రెండేండ్లలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై రివ్యూ పెట్టలేదని.. ఇవాళ వాటిపై రివ్యూ పెట్టడం ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు. మొదటి అసెంబ్లీలోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ఆయన గుర్తుచేశారు. వాళ్లు అధికారంలోకి వచ్చాక ఎన్నోసార్లు కేబినెట్ సమావేశం జరిగిందని.. అసెంబ్లీ జరిగిందని తెలిపారు. కానీ ఈ ఆరు గ్యారంటీలపై ఏనాడూ రివ్యూ చేయలేదని అన్నారు. ఇప్పుడు ఆరు గ్యారంటీలపై రివ్యూ చేయడం జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేయడం కోసమే అని అన్నారు. జూబ్లీహిల్స్‌లో ఓటమి భయంతోనే సీఎం రేవంత్ రెడ్డి మోకాళ్లపై తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దివాలాకోరు రాజకీయాలు ప్రజలకు అర్థమయ్యాయని అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని డ్రామాలు ఆడినా కాంగ్రెస్‌ను ఓడించాలని జూబ్లీహిల్స్ ఓటర్లు ముందే నిర్ణయించుకున్నారని వ్యాఖ్యానించారు

# బీహార్‌లో రెండోదశ పోలింగ్


ఎన్నికల ఫలితాన్ని మార్చే అవకాశం ఉందని చెబుతున్నారు. పెద్ద పార్టీల వ్యూహాల మధ్య, హిందుస్తానీ అవామ్ మోర్చా, వికాస్‌షీల్ ఇన్సాన్ పార్టీ, రాష్ట్రీయ లోక్ మోర్చా, ఎంఐఎం వంటి పార్టీలు తమ ఉనికిని నిరూపించుకోడానికి విశేషంగా ప్రయత్నిస్తున్నాయి. బీహార్ రెండవ దశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మాజీ ముఖ్యమంత్రి జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చాకు చాలా కీలకం. ఆ పార్టీ ఇమామ్‌గంజ్, బారాచట్టి, టికారి, అత్రి, సికంద్ర, కుటుంబ నియోజకవర్గాలలో పోటీ చేస్తోంది. ఈ ప్రాంతాలలో ఊంఓ కు బలమైన పట్టు ఉంది. మాంఝీ కోడలు దీపా మాంఝీ ఇమామ్‌గంజ్ నుంచి, ఆయన వదిన జ్యోతి మాంఝీ బారాచట్టి నుంచి పోటీ చేస్తున్నారు. ఎన్నికల్లో పార్టీ విజయం సాధించి ఔఆంలో తన స్థానాన్ని నిలబెట్టుకోవడంపై పార్టీ ప్రత్యేక దృష్టిసారించింది. ఈ ఎన్నికల్లో సాధించే స్థానాలతో భవిష్యత్ రాజకీయాల్లో గొప్ప పాత్ర పోషించవచ్చని పార్టీ ఆశిస్తోంది. రెండవ దశ ఓటింగ్ వికాస్‌షీల్ ఇన్సాన్ పార్టీ అధినేత ముఖేష్ సాహ్నికి రాజకీయంగా కీలకమైనదిగా భావిస్తున్నారు. సాహ్నికి మహా కూటమి ఉప ముఖ్యమంత్రి పదవిని హామీ ఇచ్చింది. కాబట్టి ఆయన పార్టీ పనితీరు ఈ స్థానాన్ని దక్కించుకునే అవకాశాల తో నేరుగా ముడిపడి ఉందని రాజకీయ వర్గాలు పేర్కొన్నాయి. వీఐపీ దాదాపు 15 స్థానాల్లో పోటీ చేస్తోంది. సాహ్ని మొదట్లో 40 నుంచి 50 సీట్లు డిమాండ్ చేశారు. పార్టీకి నిషాద్ కమ్యూనిటీలో గణనీయమైన పట్టు ఉంది, సాహ్ని ఎక్కువగా ఈ ఓటు బ్యాంకుపై ఆధారపడుతున్నారు. బీహార్ జనాభాలో 36 శాతం మంది అత్యంత వెనుకబడిన తరగతులు (ఇఃఅ) కు చెందినవారు. ఈ సమాజంలో సాహ్ని పార్టీ తన పట్టును బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది. రెండవ దశలో ÷ఎఖ బాగా పనిచేస్తే, మహా కూటమిలో దాని స్థానం, భవిష్యత్తులో పోటీ చేసే స్థానాల సంఖ్య మరింత బలపడతాయని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. రెండో దశ ఉపేంద్ర కుష్వాహా రాష్ట్రీయ లోక్ మోర్చాకు కూడా కీలకం. ఖీఓఓ ఆరు సీట్లలో పోటీ చేస్తోంది, వాస్తవానికి ఈసారి పార్టీ ప్రభావం అది గెలిచే సీట్ల సంఖ్య కంటే దాని ఓట్ల విభజన సామర్థ్యాలపై ఎక్కువగా ఆధారపడి ఉంటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఉపేంద్ర కుష్వాహా కోయరి (కుష్వాహా) కమ్యూనిటీకి చెందిన ప్రముఖ నాయకుడు. ఆయన మద్దతు అనేక నియోజకవర్గాలలో నిర్ణయాత్మక పాత్ర పోషించవచ్చని అంటున్నారు. కుష్వాహా భార్య స్నేహలత ససారాం నుంచి పోటీ చేస్తున్నారు. ఆమె విజయం లేదా ఓటమి పార్టీ నైతికతను ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తుంది. ఔఆంలో కుష్వాహా పాత్ర ఈ దశ ఫలితాలపై ఆధారపడి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బీహార్ ఎన్నికలలో రెండవ దశ అసదుద్దీన్ ఓవైసీ పార్టీ ఎంఐఎం కి కూడా చాలా కీలకం. ముఖ్యంగా సీమాంచల్ ప్రాంతంలో ంఏఓఏ కిషన్‌గంజ్, అరారియా, పూర్ణియా వంటి ముస్లింలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలలో పోటీ చేస్తోంది. 2020 ఎన్నికలలో ఈ పార్టీ బీహార్‌లో ఐదు సీట్లను గెలుచుకుంది, ఇప్పుడు ఆ ప్రదర్శనను పునరావృతం చేయాలని యోచిస్తుంది. ఎంఐఎం ముస్లిం ఓట్లను ఏకీకృతం చేసి రాష్ట్రంలో తనను తాను ప్రధాన శక్తిగా నిలబెట్టుకోవాలని చూస్తోంది. పార్టీ వ్యూహం అభివృద్ధి, విద్య, అణగారిన వర్గాల సాధికారతపై దృష్టి పెట్టింది. సీమాంచల్‌లో ఎంఐఎం పనితీరు భవిష్యత్తులో బీహార్ రాజకీయాల్లో పార్టీ శాశ్వత స్థానాన్ని ఏర్పరచుకోగలదా లేదా అనేది నిర్ణయిస్తుంది. రెండవ దశ ఓటింగ్ ఈ పార్టీల మనుగడకు ముడిపడి ఉన్నాయి. ఊంఓ, ÷ఎఖ వంటి పార్టీలు పొత్తులలో తమ స్థానాలను బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తుండగా, పలుపార్టీలు తమ స్వతంత్ర గుర్తింపు, రాజకీయ ప్రభావాన్ని నొక్కి చెప్పడానికి చూస్తున్నాయి. వాస్తవానికి ఈ ఫలితాలు బీహార్ రాజకీయాల్లో పైన పేర్కొన్న పార్టీలు పోషించే రాజకీయమైన పాత్రను నిర్ణయిస్తాయి.

## అత్యాధునికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్




మార్గంతో అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు. రూ.715 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు సాగుతున్నాయి. స్టేషన్‌ను 1.65 లక్షల చ.మీ మేర కొత్తగా నిర్మిస్తున్నాం. ఈ స్టేషన్‌కు నిత్యం 1.97లక్షల ప్రయాణికులు వస్తుంటారు. 2.70లక్షల మంది ప్రయాణికుల అవసరాలకు తగినట్లు నిర్మిస్తున్నాం. నడుస్తున్న రైళ్లు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పనులు చేయాల్సి వస్తోంది. ఈ స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఉంటాయి. రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు కూడా ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది డిసెంబర్‌లోపు ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆధునిక సికింద్రాబాద్ స్టేషన్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాంఅని కిషన్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పునర్నిర్మిస్తున్నట్లు కిషన్ రెడ్డి ప్రకటించారు. దక్షిణ భారత దేశంలోనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని ఆయన పేర్కొంటూ.. అమృత్ భారత్ పథకం కింద రూ. 714 కోట్లతో ఈ స్టేషన్‌ను ఆధునీకరిస్తున్నామని, ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 1,97,000 మంది ప్రయాణికులు రోజువారీగా ఈ స్టేషన్‌కు వస్తున్నారని, ప్రతి గంటకు సుమారు 23 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ.. పనుల వేగం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. నూతన నిర్మాణాలలో భాగంగా సౌత్ మెయిన్ బిల్డింగ్, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, ట్రావెలర్ తో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. సౌత్ సైడ్ బ్లాక్ నిర్మాణం రాబోయే నాలుగు నెలల్లో పూర్తి అవుతుందని, మొత్తం పునర్నిర్మాణ పనులను 13 నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ స్టేషన్‌ను 3 ఎకరాల విస్తీర్ణంలో 3 వేల మంది కూర్చునే విధంగా నిర్మిస్తున్నామని.. ఇది శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మాదిరిగా అత్యాధునికంగా ఉండనుందని ఆయన పేర్కొన్నారు. నవీకరించబడిన స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు అందుబాటులోకి రానున్నాయి. అంతేకాకుండా, రెండు సబ్ స్టేషన్లు, అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ సిస్టమ్, 5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఎ÷-లాంట్, 5 లక్షల లీటర్ల సీవేజ్ ట్రీట్‌మెంట్ ఎ÷-లాంట్ వంటి సదుపాయాలు ఉండనున్నాయి. రోజుకు 2,70,000 మంది ప్రయాణికులు వచ్చినా సేవలు అందించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

# ఢిల్లీ ఎర్రకోట వద్ద భారీ పేలుడు




**న్యూఢిల్లీ,నవంబర్10( వెలుతురు):**

దేశ రాజధాని దిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నంబర్ 1 వద్ద పార్కింగ్ స్థలంలో నిలిపి ఉంచిన ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా 24 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది. పేలుడు ధాటికి మృతదేహాలు ఛిద్రమయ్యాయి. సోమవారం సాయంత్రం 6.55 గంటలకు పేలుడు సమాచారం అందినట్లు అగ్నిమాపక శాఖ ప్రకటించింది. ప్రమాదం అనంతరం ఏడు అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. పేలుడు నేపథ్యంలో దిల్లీలో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. దిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సహా క్లూస్ టీమ్ ఘటనా స్థలికి చేరుకున్నాయి. ప్రమాదం అనంతరం స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. పేలుడు ధాటికి చుట్టుపక్కనే ఉన్న పలు కార్లు, ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. కారులో ఉంచిన పేలుడు పదార్థాలను దూరం నుంచి ఎవరైనా రిమోట్ కంట్రోల్ సాయంతో పేల్చి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ప్రతి సోమవారం దిల్లీలోని పర్యాటక ప్రదేశాలు, మార్కెట్లకు సెలవు కావడంతో ప్రమాదం తీవ్రత తక్కువగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ పేలుడు జరిగినప్పుడు నేను గురుద్వారా వద్ద ఉన్నాను. భారీ శబ్దం వినిపించింది. అదేంటో మాకు అర్థంకాలేదు. అంత పెద్దగా వినిపించింది. ఆ వాహనానికి సమీపంలో ఉన్న మరికొన్ని వాహనాలూ పూర్తిగా దగ్ధమయ్యాయని ఓ ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. 7 ఫైరిరజన్ల సహాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఫోర్స్ కూడా ఘటనా స్థలికి చేరుకుంది. పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. దిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది.

## ఆండే శ్రీ గారికి నివాళి - ఒక యుగానికి వీడ్కోలు

**- డా. రేఖా బోయలపల్లి ఉపాధ్యక్షురాలు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్**

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 10:



తెలంగాణ ఆత్మను పదాల్లో పాడిన మహా కవి, సాహిత్య సూర్యుడు ఆండే శ్రీ ఇక లేరనే వార్త మనసు తట్టుకోలేనిది. ఆయన రాసిన ప్రతి పద్యం, ప్రతి గీతం ం తెలంగాణ భూమి గుండె చప్పుళ్లతో మిళితమై ఉంది. "జయ జయహే తెలంగాణా.." అనే గీతం ఆయన వాక్కుతో పుట్టి, కోట్ల హృదయాల్లో స్వరమై మార్మోగింది. ఆ గీతం కేవలం ఒక పాట కాదు, తెలంగాణ తల్లి శ్వాస. ఆండే శ్రీ గారి కలం తెలంగాణ భాషకు ఆత్మ ఇచ్చింది, తెలుగు అక్షరాలకు కొత్త గౌరవం తీసుకొచ్చింది. ఆయన కవిత్వం కేవలం సాహిత్యం కాదు , అది ఓ పిలుపు, ఓ విప్లవం, ఓ జాతి చైతన్యం. ప్రతి పేద మనిషి కన్నీటిలో, ప్రతి మహిళ ధైర్యంలో, ప్రతి యువకుడి స్వప్నంలో ఆయన అక్షరాలు మిగిలే ఉంటాయి. ఆయన వెళ్లిపోయినా, ఆయన స్వరం మన హృదయాల్లో ఎప్పటికీ మార్మోగుతూనే ఉంటుంది. సాహిత్య లోకం లో ఒక నక్షత్రం అస్తమించింది కానీ ఆయన వెలుగు మాత్రం ఎప్పటికీ మసకబారదు. ఆండే శ్రీ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నాను.

## టెక్నో-కల్చరల్ ఫెస్టివల్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**- 55 లక్షల రూ. నిధులు మంజూరు**

**- హైదరాబాద్ వేదికగా 'కల్చరల్ సావరినిటీ త్రూ సినిమా' ఉత్సవం**

**- తెలంగాణను కళలకు నిలయంగా సినిమా కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం ం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 10:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ – నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్, టెక్నో–కల్చరల్ ఫెస్టివల్ – కల్చరల్ సావరినిటీ త్రూ సినిమా" అనే విభిన్న సాంస్కృతిక–సినిమాటోగ్రఫీ ఉత్సవం నిర్వహణకు రూ. 55 లక్షల నిధులను మంజూరు చేసిందనీ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. జి.ఓ.ఆర్.టి.నెం.1551 ప్రకారం, ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (TGFDC) ఆధ్వర్యంలో ఈ నెలలో హైదరాబాద్‌లోని ప్రసాద్ మల్టీప్లెక్స్ మరియు హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నాయకత్వం వహిస్తున్నారు. ఆయన సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర సినీ–సాంస్కృతిక రంగాన్ని దేశవ్యాప్తంగా విస్తరించాలనే దిశగా ముందడుగు వేస్తోంది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... "తెలంగాణను దేశంలోని కళ, సంస్కృతి, సినిమాటోగ్రఫీ రంగాల కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ ఫెస్టివల్ ద్వారా ఈశాన్య రాష్ట్రాలతో సాంస్కృతిక, సృజనాత్మక బంధాలు మరింత బలపడతాయి," అన్నారు. ఈ ఫెస్టివల్‌లో జాతీయ అవార్డు గెలుచుకున్న చిత్రాల ప్రదర్శనలు, ప్యానెల్ చర్చలు, సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయి. తెలంగాణ రాష్ట్రం కల్చరల్ ఎక్స్చేంజ్‌కి కేంద్ర బిందువుగా ఎదుగుతున్నదని తెలిపారు.

## కవి అందెశ్రీ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 10:

ప్రముఖ కవి,రచయిత అందెశ్రీ మృతిపట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "అందెశ్రీ గారు నాకు అత్యంత ఆప్తుడు..ఆయన అకాల మరణం వ్యక్తిగతంగా నన్ను తీవ్రంగా కలచివేసింది. "జయ జయహే తెలంగాణ" అని ముక్కోటి గొంతుకైన అందెశ్రీ గారు స్వరాష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో వారి కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుంది. అందెశ్రీ మరణం యావత్ తెలంగాణ సమాజానికి తీరని లోటు. తీవ్ర విషాదంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. అందెశ్రీ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్న." అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

## అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు

**- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 10:



తెలంగాణ రాష్ట్ర కవి, ఉద్యమకారుడు, సాహితీవేత్త అందెశ్రీ గారి మరణం తెలంగాణకు తీరని లోటు అని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఆయన ఆకస్మిక మరణ వార్త తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. తెలంగాణ సాహితీ లోకంలో ఒక మహానుభావుడిని, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయే కవిని కోల్పోయామని అన్నారు. "జయ జయహే తెలంగాణ" పాట ద్వారా తెలంగాణ చరిత్ర, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని బలోపేతం చేసిన అందెశ్రీ గారి సేవలు మరువలేనివి. రాష్ట్ర అవతరణలో ఆయన పాత్ర అత్యంత కీలకమైంది," అని టిపీసీసీ చీఫ్ తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# పంట విక్రయాల్లో నిబంధనలు సడలించాలి

## మంత్రి తుమ్మలకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఎమ్మెల్యే రామారావు పటేల్ వినతి

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 10:

పత్తి సోయా మొక్కజొన్న విక్రయాల్లో నిబంధన సడలించి రైతుల నుంచి మద్దతు ధరతో కొనుగోలు చేయాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసి వినతి పత్రం ఇచ్చారు జిల్లాలో కురిసిన అకాల వర్షాల వల్ల సోయాబీన్ పంట నాణ్యత కొద్దిగా దెబ్బ తినడం వల్ల కొనుగోలు చేయడానికి అధికారులు నిరాకరిస్తున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు పంటను విక్రయించేందుకు రైతే రావాలని నిబంధనలు ఉండడంతో వృద్ధులు కొంతమంది మహిళలు రాలేని పరిస్థితి ఉందని అలాంటి సమయంలో వారి కుటుంబీకు లకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు పత్తి పంటలో 12 క్వింటాళ్ల వరకు విక్రయించేందుకు అవకాశం ఉండేదని దాన్ని 7 క్వింటాళ్లకు కుదించడం వల్ల



రైతుల నష్టపోతున్నారని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం 12 క్వింటాళ్ల పరిమితికి సన్నద్ధతో ఉందని రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడి పరిస్థితులు వివరిస్తూ లేఖ రాస్తే కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తుందని ఆయన మంత్రితో అన్నారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చాలామంది పరంబోకు భూముల్లో పంటలు సాగు చేశారని వీరితోపాటు అనేకమంది రైతులు ఇతర రైతుల భూమి భూములను కౌలుకు తీసుకొని పంటలు సాగు చేశారని వారి పేర్లు సర్వేలో లేకపోవడం వల్ల పంటలను విక్రయించుకోలేకపోతున్నారని ఆయన మంత్రికి వివరించారు పరిమితి పెంపు నాణ్యతలేని సోయా కొనుగోలు తదితర వాటిపై మంత్రి సిసిఐ అధికారులు సానుకూలంగా స్పందించారని త్వరలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పాయ శంకర్ అన్నారు.

## ధాన్యం సేకరణ మరియు పత్తి, మొక్కజొన్న, సోయాచిక్కుడు కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రులు ఉత్తమ్, తుమ్మల మరియు సీఎస్ రామక్రిష్ణారావు.

**- సీసీఐ కొత్త నిబంధనలపై పత్తి రైతుల ఇబ్బందులను మంత్రి దృష్టికి తెచ్చిన జిల్లా కలెక్టర్లు**

**- ఈ నవంబర్ నెల పంటల సేకరణకు కీలకమని జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల దిశానిర్దేశం**

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 10:

ధాన్యం కొనుగోళ్లలో సమస్యలపై జిల్లా కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్, తుమ్మల మరియు సీఎస్ రామక్రిష్ణారావు సమీక్ష చేశారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ల తో జరిగిన సమీక్షలో పత్తి మొక్కజొన్న సోయాచిక్కుడు కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ల అభిప్రాయాలు తెలుసుకున్నారు. మొక్కజొన్న కొనుగోలులో ఎకరాకు 18.5 క్వింటాలు నుంచి 25 క్వింటాళ్ల వరకు పరిమితి పెంచడం వల్ల రైతులు సంతోషంగా ఉన్నారని



జిల్లా కలెక్టర్లు మంత్రి తుమ్మలకు తెలిపారు. పత్తి కొనుగోలులో ఎల్1 ఎల్2 నిబంధనలు వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్లు మంత్రి తుమ్మల గారికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ... ఎకరాకు 7 క్వింటాలు పత్తి మాత్రమే కొనుగోలు చేయాలని సీసీఐ నిబంధన ఎత్తివేసి 12 క్వింటాలు కొనుగోలు చేయాలని కేంద్ర ప్రభుత్వం మీద రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెస్తామని మంత్రి



తుమ్మల తెలిపారు. వర్షాలవల్ల రంగుమారిన సోయాచిక్కుడు కొనుగోలు చేయాలని కేంద్రానికి ప్రతిపాదన పంపినట్లు జిల్లా కలెక్టర్లకు తెలిపారు మంత్రి తుమ్మల పంటల సేకరణకు ఈ నవంబర్ నెల కీలకమని జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల దిశానిర్దేశం చేశారు.

## ప్రజా కవి అందెశ్రీ పార్థివదేహానికి మంత్రి జూపల్లి నివాళులు



హైదరాబాద్ వెలుతురు నవంబర్ 10:

లాలాపేటలోని ప్రొ. జయశంకర్ ఇండోర్ స్టేడియంలో ప్రజా కవి, రచయిత అందెశ్రీ పార్థివదేహానికి పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నివాళులర్పించారు. అందెశ్రీ ఆత్మకు శాంతిచేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులు ఓదార్చారు. మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని అన్నారు. అందెశ్రీ ప్రజాకళలకు, ఉద్యమాలకు చేసిన సేవలు మరుపురానివని, వారు లేని లోటు పూడ్చలేనిదని తెలిపారు. ఆయన సాహితీ సంపద, ముఖ్యంగా "జయ జయహే తెలంగాణ" గీతం ఉన్నంత వరకు "అందెశ్రీ" మన గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోతారని పేర్కొన్నారు. సామాజిక రుగ్మతలను రూపుమాపి, ప్రజల్లో పరివర్తన తీసుకువచ్చే దిశగా ప్రభుత్వం కార్యచరణ రూపొందిస్తున్న సమయంలో అందెశ్రీ మన మధ్య లేకపోవడం బాధకరమని అన్నారు. రాష్ట్ర స్థాయి పదవిని కూడా సున్నితంగా తిరస్కరించారని చెప్పారు.

## పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క సంతాప ప్రకటన

**- ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతిపట్ల మంత్రి డా. సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.**

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 10:

తెలంగాణ ప్రజా సాహిత్యానికి, స్వరాష్ట్ర ఉద్యమానికి అందెశ్రీ అందించిన స్ఫూర్తి, సేవలు అపూర్వమని ఆమె పేర్కొన్నారు. ఆయన అకాల మరణం సాహిత్య లోకానికే కాకుండా మొత్తం తెలంగాణ సమాజానికి తీరని లోటు అని తెలిపారు. స్వరాష్ట్ర సాధనలో ఆయన రచనలు, గీతాలు ప్రజల్లో చైతన్యం, ఉద్యమ స్ఫూర్తిని రగిలించాయని గుర్తుచేశారు. అందెశ్రీ రచించిన "జయ జయహే తెలంగాణ" గీతం రాష్ట్ర గీతంగా ప్రతి తెలంగాణ బిడ్డ గర్వంగా ఆలపిస్తోందని అన్నారు. తెలంగాణ ఉన్నంతవరకు అంది శ్రీ అందించిన చైతన్యం సజీవమని తెలిపారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు మంత్రి సీతక్క ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## సంతాప సందేశం

**సహజ కవి, రచయిత అందెశ్రీ మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది**

**చదువు లేకపోయినా జీవిత అనుభవాలనే పాటలుగా రచించిన సహజ రచయిత అందెశ్రీ**

**నిరంతరం పేదల అభ్యున్నతి, తెలంగాణ అభివృద్ధి, ఆత్మగౌరవం, తెలంగాణ కు జరుగుతున్న అన్యాయం గురించి ఆలోచించే గొప్ప వ్యక్తి అందెశ్రీ.**


**అందెశ్రీ మరణం తెలంగాణ సమాజానికి ముఖ్యంగా సాహితీ లోకానికి తీరని లోటు**

**అందెశ్రీ రచించిన "మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు, జయజయహే తెలంగాణ" గీతాలు సదా చిరస్మరణీయం**

**అందెశ్రీ మనకు భౌతికంగా దూరమైనా ఆయన రాసిన పాటల రూపంలో సజీవంగా వుంటారు**

**అందెశ్రీ ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నా**

-కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



## ఢిల్లీ పేలుళ్ల ఘటనతో అలర్ట్

**- హైదరాబాద్‌లో హైఅలర్ట్ ప్రకటించిన పోలీసులు**

హైదరాబాద్,నవంబర్10( వెలుతురు):

ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడుతో దేశ రాజధాని ఢిల్లీలో అలజడి రేగింది. ఎర్రకోట మెట్రోస్టేషన్ గేట్ నంబర్ 1 వద్ద కారులో పేలుడు సంభవించి.. 8 మంది మృతి చెందగా పలువురికి గాయాలయ్యాయి. ఎర్రకోట పరిసర ప్రాంతాల్లో భీతావహ వాతావరణం నెలకొంది. దీంతో ఆ ప్రాంతంలో హై అలర్ట్ ప్రకటించారు. ఎన్ఐఏ బృందాలు రంగంలోకి దిగాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీ సహా పలు నగరాలను కేంద్ర హోం శాఖ అప్రమత్తం చేసింది. ముంబయి, హైదరాబాద్, కోల్‌కతా, బెంగళూరు తదితర నగరాల్లో హైఅలర్ట్ ప్రకటించింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు, ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. ముమ్మర తనిఖీలు సాగిస్తున్నారు. ఢిల్లీ పేలుళ్ల దృష్ట్యా నగరంలో అలర్ట్ ప్రకటించినట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. పలుచోట్ల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## నవీన్ యాదవ్ గెలుపు కోసం పని చేసిన ప్రతి కాంగ్రెస్ కుటుంబానికి ధన్యవాదాలు

**- రేఖ బోయలపల్లి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు**



హైదరాబాద్ వెలుతురు నవంబర్ 10:

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారం విజయవంతంగా ముగిసిన తర్వాత, సోమవారం రోజున మా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ని కలిసి ఆయనకు భవ్య విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించాను. ఈ ఉపఎన్నికల విజయానికి రాత్రి పగలు తేడా లేకుండా శ్రమించిన ప్రతి స్టార్ క్యాంపైనర్స్, కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎంఎల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు మరియు అంకితభావంతో పనిచేసిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు. ముఖ్యంగా ఇతర నియోజకవర్గాల నుంచి వచ్చి సహకరించిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు. మన అందరం కలిసి పనిచేసి మన అన్న నవీన్ కుమార్ యాదవ్ ని ఘన విజేతగా గెలిపిద్దాం.

## సిగ్నల్ వద్ద కారు ఆగీ..ఆగగానే పేలుడు

**- ఢిల్లీ నగర పోలీస్ కమిషనర్ వెల్లడి**

న్యూఢిల్లీ,నవంబర్10( వెలుతురు):

ఎర్రకోట మెట్రోస్టేషన్ సమీపంలో జరిగిన పేలుడు ఘటనపై ఢిల్లీ నగర పోలీస్ కమిషనర్ కీలక వివరాలను వెల్లడించారు. సాయంత్రం 6.52గంటల సమయంలో ఈ పేలుడు జరిగినట్లు వెల్లడించారు. ఎర్రకోట సమీపంలో నిదానంగా వచ్చి రెడ్‌లైట్ వద్ద కారు ఆగిందని, ఆగి ఆగుతుండగానే ఒక్కసారిగా పేలుడు జరిగిందని వివరించారు. ఈ పేలుడు ధాటికి సమీపంలోని వాహనాలు ధ్వంసమయ్యాయన్నారు. ఈ ఘటనలో పలువురు మృతి చెందగా.. మరికొంత మంది గాయపడినట్లు సీపీ చెప్పారు. మరోవైపు, పేలుడు ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఢిల్లీ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడారు. పేలుడు ఘటన వివరాలను అమిత్ షాకు కమిషనర్ వివరించారు. ఈ ఘటనకు సంబంధించి ఎప్పటికప్పుడు ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌ను హోంమంత్రి ఆరా తీస్తున్నారు. కారు పేలుడు ఘటన అత్యంత హృదయ విదారమైనదని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ ఘటనను తనను తీవ్ర ఆందోళన గురిచేసిందన్నారు. ఈ ఘటనలో చాలా మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారన్న వార్తలు తీవ్ర బాధాకరమని 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ దుఃఖ సమయంలో మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారంతా



త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు ఈ ఘటనపై సమగ్రమైన, వేగవంతమైన దర్యాప్తు చేయాలని కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా డిమాండ్ చేశారు. మరోవైపు, ఈ దుర్ఘటనపై ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ స్పందించారు. పేలుడు జరిగి కొందరు మృతిచెందినట్లు వస్తున్న వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఇది చాలా బాధాకరమంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ పేలుడు ఎలా జరిగిందో, దీని వెనుక ఏదైనా కుట్ర ఉందా అనేదానిపై పోలీసులు, ప్రభుత్వం వెంటనే దర్యాప్తు చేయాలని కోరారు.

# సంపాదకీయం..

# బీహార్‌లో రాహుల్ ఓట్ చోరీ పనిచేసేనా?

బీహార్ ఎన్నికలు ఓ రకంగా బిజెపికన్నా రాహుల్‌కే ప్రతిష్ఠాత్మకంగా భావించాలి. ఓట్ చోరీ పేరుతో మన ఎన్నికల వ్యవస్థను అప్రతిష్టపాలు చేసిన వ్యక్తిగా రాహుల్ చరిత్రలో నిలిచపోయారు. ఆయన మోడీ పాలన పై చేస్తున్న విమర్శలను సహేతుకంగా తీసుకోవచ్చు. కానీ ఓట్ చోరీ పేరుతో వ్యవస్థను బద్నాం చేస్తూ వచ్చారు. ఆయన అమెరికా వెళ్లి వచ్చినప్పుడల్లా ఏదో అంశం మీద రచ్చచేస్తూనే ఉన్నారు. పంజాబ్‌లో రైతులను రెచ్చగొడుతూనే వచ్చారు. అధికార లేమితో కాంగ్రెస్ నానాయాగీ చేస్తోందని చెప్పుకోవచ్చు. అలాగే తమ యూపిఎ పాలనలో అక్రమాలపై నోరు మెదపడం లేదు. బీహార్‌లో కాంగ్రెస్ ఎన్నటికీ విజయం సాధించే అవకాశం లేదు. బీహార్‌లో తొలిద ముగిసింది. రెండోదశ మంగళవారం ఎన్నికలు జరుగబోతున్నాయి. ఈ క్రమంలో తమదే అధికారం అని చెబుతున్న రాహుల్, ఓడిపోతే ఓట్‌చోరీతో మరింత యాగీ చేయాలన్న బలమైన వ్యూహంతో ఉన్నారు. ఇకపోతే ఇప్పటికే 9సార్లు సిఎంగా గెలిచిన నితీశ్ కుమార్‌కు ఓ రకంగా ఇవి చివరి ఎన్నికలని భావించాలి. గెలిస్తే పదోసారి సిఎంగా ప్రమాణం చేస్తారా లేదా అన్నది చూడాలి. 2020 అసెంబ్లీ ఎన్నికలలో జనతాదళ్ ఓట్ల వాటా 15 శాతంగా ఉన్నది. నితీశ్ మళ్లీ అధికారానికి రావడానికి ఇది విశేషంగా తోడ్పడింది. 2005 నుంచి ప్రతి ఎన్నికల్లోను రెండు వర్గాలు నితీశ్‌కు పూర్తి మద్దతునిస్తున్నాయి. మహిళలు, బాగా వెనుకబడిన కులాలవారు నితీశ్‌కు మద్దతునిస్తున్నారు. మహిళా ఓటర్ల శక్తిని జాతీయ రాజకీయ పక్షాలు కనుగొనక ముందే నితీశ్‌కుమార్ మహిళా ఓటర్ల ఆదరాభిమానాలను బాగా చూరగొన్నారు. మృదుభాషిగా పేరున్న నితీశ్ తన ప్రత్యర్థిగా మారిన స్నేహితుడు, పల్లెటూరి మనిషిలా వ్యవహరించే లాలూప్రసాద్‌కు పూర్తిగా భిన్నమైన వ్యక్తి. ఈ




కారణంగానే మహిళా ఓటర్లను నితీశ్ ఆకట్టుకున్నారు. అచంచలమైన కుల సంబంధిత విధేయతలతో పాటు మహిళా ఓటర్ల మద్దతు నితీశ్ విజయాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. 2005లో నితీశ్ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు చదువుకుంటున్న బాలికలు అందరికీ ఉచిత సైకిళ్లు పంపిణీ చేశారు. ఆనాడు లబ్ది పొందిన బాలికలు ఇప్పుడు వయోజన ఓటర్లుగా ఉన్నారు. ఆ మహిళా ఓటర్లే నితీశ్ నాయకత్వానికి, అధికార ప్రాభవానికి వెన్నుదన్నుగా ఉన్నారని చెప్పకతప్పదు. ఈ కారణంగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నితీశ్‌ను ఎన్‌డిఎ పక్షాన ఉంచుకునేందుకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. తనను వ్యతిరేకించిన వారిని క్షమించే అలవాటు లేని మోదీ, ఒకప్పుడు నితీశ్ తనను తీవ్రంగా వ్యతిరేకించారన్న వాస్తవాన్ని పూర్తిగా విస్మరించడం వెనక బీహార్ ప్రయోజనాలే ముఖ్యమని గుర్తించారని చెప్పకతప్పదు. బిహార్‌లో బీజేపీ ఎదుగుదలకు నితీశ్‌తో పొత్తు తప్పనిసరని ప్రధానమంత్రి గ్రహించారు. మరోమారు బీహార్‌లో ఎన్‌డిఎ విజయం సాధిస్తే.. సమీప భవిష్యత్తులో బిహార్‌లో కూడా ఏక్‌నాథ్ షిండే లాంటి తిరుగుబాటు సంభవించే అవకాశం లేకపోలేదు. అయినా ప్రస్తుతానికి మాత్రం బీజేపీ ఎన్నికల విజయాలకు నితీశ్‌కుమార్ ఆవశ్యకత అమితంగా ఉన్నది. లాలూప్రసాద్ యాదవ్‌తో ఉన్న రాజకీయ అనుబంధాన్ని తెగతెంపులు చేసుకుని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనత పార్టీతో నితీశ్ జతకట్టంలో ఆయన స్వార్థం కూడా ఉంది. నిరంతరాయంగా బీహార్ సిఎంగా నిలిచిపోవాలన్న ఆయన కాంక్షను కాదనలేం. రాజకీయ సౌలభ్యం కోసమే ఆయన మళ్లీ మోదీతో చేయి కలిపారు. అలాగని బీజేపీకి నితీశ్ కుమార్ పట్ల ప్రత్యేక ప్రేమ ఏమీ లేదు. 2013లో ప్రధానమంత్రి పదవికి అవసరమైన అర్హతలు నరేంద్ర మోదీకి లేనేలేవని తొట్టతొలుత నిరసన తెలిపిన నేత నితీశ్‌కుమార్. ఈ విషయాన్ని బీజేపీ మరచిపోయి ఉండదు. అయితే బిహార్‌లో ఎన్డీఏకు సమర్థంగా నేతృత్వం వహించగల నాయకుడు మరొకరు లేరన్న వాస్తవమూ బీజేపీకి బాగా తెలుసు. నితీశ్‌కు ప్రత్యామ్నాయంగా మరెవ్వరూ లేనందునే బీజేపీ ఆయనను ముఖ్యమంత్రిగా కొనసాగనిస్తోంది. వయసు మీదపడడంతో నితీశ్ కుమార్ కూడా తప్పని పరిస్థితుల్లో మోదీయే సర్వం అయిన ఢిల్లీ దర్బార్‌కు విధేయుడుగా ఉంటూ వస్తున్నారు. అయితే మారుతున్న కలానుగుణంగా బిహార్ ఓటర్లలో అత్యధికులు సైతం మౌలిక మార్పులు కోరుకుంటున్నారు. మరి ప్రశాంత్ కిశోర్ నాయకత్వంలోని జన్ సురాజ్ పార్టీకి వారు ఓటు వేస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. తేజస్వి యాదవ్ కూడా గట్టి పోటీ ఇస్తున్నారు. ఇకపోతే బీహార్ ఓటర్ల సవర్ణ రచ్చ కూడా చర్చకు దారితీస్తోంది. ఎంఐఎం కూడా ముస్లిం డామినేట్ ఉన్న ప్రాంతాల్లో బరిలోకి దిగింది. ఈ క్రమంలో బీహార్ ఎన్నికలు ఎవరికి మొగ్గ చూపుతాయి, ప్రజలు ఆలోచన ఏ విధంగా ఉందన్నది కూడా అంతుచిక్కడం లేదు. ఇప్పటికే బిహార్ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేయడంలో నితీశ్ రికార్డు సృష్టించారు.ఇప్పటికి మొత్తం తొమ్మిది సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. అనేక పరిమితులు ఉన్నప్పటికీ బిహార్‌కు ఆయన నాయకత్వం తప్పనిసరి అని పలువురు, ముఖ్యంగా బీజేపీ భావిస్తోంది. ఐదు సంవత్సరాల క్రితం కొత్త తరం బిహారీ రాజకీయ నాయకుడు చిరాగ్ పాశ్వాన్‌ను ప్రోత్సహించడం ద్వారా నితీశ్ స్థాయిని తగ్గించేందుకు బీజేపీ ప్రయత్నించింది. నితీశ్ ప్రాధాన్యాన్ని తగ్గించడం ద్వారా జనతాదళ్ (యునైటెడ్) పార్టీ ఓటర్లను తనవైపు తిప్పుకోవాలన్నది బీజేపీ ఎత్తుగడ. గత శాసనసభ ఎన్నికల్లో జనతాదళ్(యు) కేవలం 43 సీట్లు మాత్రమే కైవసం చేసుకోగా బీజేపీ 74 నియోజక వర్గాలలో జయపతాక నెగురవేసింది. అయినప్పటికీ నితీశ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించేందుకు బీజేపీ సంకోచించింది. తమ సొంత అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేసేందుకు సుముఖత చూపలేదు. నితీశ్ కుమార్ అపరచాణక్యుడు. బీజేపీ ఎత్తుగడలను అర్థం చేసుకు న్నారు. ఆ పార్టీతో పొత్తును కొనసాగించడం ప్రమాదకరమని భావించారు. మహారాష్ట్రలో శివసేనను నిలువు నా చీల్చివేసిన రీతిలో బిహార్‌లో తన పార్టీని బీజేపీ చీల్చకుండా ఉంటుందా అని నితీశ్ ఆలోచించారు. అందుకే బిజెపిని తన దగ్గరే పెట్టుకుని జాగ్రత్తగా ఉంటున్నారు. అయితే ఈసారి ఆయన పదోసారి సిఎంగా బాధ్యతలు స్వీకరిస్తారా లేదా అన్నది చూడాలి. ఈక్రమంలో తేజస్వీ యాదవ్ సిఎం కావడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకు కాంగ్రెస్ ఘట్‌బంధన్ కలసివస్తుందా లేదా అన్నది చూడాలి. అలాగే రాహుల్ ఓట్‌చోరీ ఆరోపణలు ఏమేరకు ఫలితం ఇస్తుందో చూడాలి.

## 40 రోజుల పాటు నిలిచిపోయిన ప్రభుత్వ కార్యకలాపాలు

**- షట్‌డౌన్ నుంచి బయటపడే దశలో అమెరికా**




**వాషింగ్టన్,నవంబర్10( వెలుతురు):**
అమెరికాలో నెలకొన్న ప్రభుత్వ షట్‌డౌన్ మేఘాలు వీడిపోనున్నాయి. దీనికి అనుకూలంగా ఆ దేశ సెనెట్ ఓటింగ్ జరిగింది. కొందరు డెమోక్రాట్లు కూడా అనుకూలంగా ఓటు వేయడంతో 40 రోజుల పాటు నిలిచిపోయిన ప్రభుత్వ కార్యకలాపాలు తిరిగి ప్రారంభం కానున్నాయి. అమెరికా ప్రభుత్వానికి నిధుల విడుదలకు సంబంధించిన బిల్లులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కాంగ్రెస్‌కు మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో మొదలైన షట్‌డౌన్ ఆదివారం నాటికి 40వ రోజుకు చేరుకుంది. దేశవ్యాప్తంగా విమాన సేవలకు అంతరాయం కలగడంతో ఈ ప్రతిష్టంభనను తొలగించడానికి సెనెటర్లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా షట్‌డౌన్ ముగించే దిశగా తొలిఅడుగు పడింది. ట్రంప్, రిపబ్లికన్లు ప్రతిపాదించిన ఓ డీల్‌కు కొందరు డెమోక్రాట్లు సానుకూలంగా స్పందించారు. చివరి నిమిషంలో టెక్సాస్ సెనెటర్ జాన్ కార్నిన్ ఓటుతో తీర్మానానికి అనుకూలంగా 60 ఓట్లు వచ్చాయి. సెనెట్‌లో రిపబ్లికన్ సభ్యుల సంఖ్య 53 కాగా.. డెమోక్రాట్ల సంఖ్య 45, ఇద్దరు స్వతంత్రులు ఉన్నారు. అక్కడ బిల్లు ఆమోదం పొందాలంటే 60 ఓట్లు రావాలి. ఇప్పుడు కనీసం ఎనిమిది మంది డెమోక్రాట్లు మద్దతు ఇచ్చారు. అమెరికాలో షట్‌డౌన్ మొదలైతే ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేం. 1981 నుంచి అక్కడి ప్రభుత్వం 15 సార్లు మూతపడింది. 2018-19 మధ్య దాదాపు 35 రోజులపాటు మూతపడగా.. అప్పటికి అదే సుదీర్ఘ షట్‌డౌన్. ట్రంప్ హయాంలో ప్రభుత్వ సేవలు నిలిచిపోవడం ఇది మూడోసారి. ఇప్పుడు తాజా షట్‌డౌన్‌కు తెరపడే దిశగా అడుగులు పడ్డాయి.

## బీహార్ నాడి ఎవరికి అనుకూలం

**- తేజస్వీ పాచిక పారేనా**

**- ప్రశాంత్ కిశోర్ ప్రభావం చూపేనా**

**- నేటి పోలింగ్‌తో తీర్పు ఇవ్వనున్న బీహార్ జనతా**




**పాట్నా,నవంబర్10( వెలుతురు):**
మూడున్నర దశాబ్దాల క్రితం మండల్ ఉద్యమంతో ప్రభవించిన నాయకద్వయం లాలూప్రసాద్ యాదవ్, నితీశ్‌కుమార్ ల హవా దగ్గర పడుతోంది. బీహార్‌లోనూ రాజకీయాలు మారుతున్నాయి. లాలూ తనయుడు తేజ్వీ యాదవ్ సైతం రాజకీయాలను ప్రభావితం చేసే దశకు చేరుకున్నారు. ఒకప్పుడు లాలే, నితీశ్‌లు 'బ్రదర్స్ బిహారీ'గా సుప్రసిద్ధమయ్యారు. అయితే పరస్పరం పూర్తిగా భిన్నమైన వ్యక్తిత్తంవ, భిన్నమైన రాజకీయ ఆలోచనలు వారిలో ఉండేవి. తొలి జనప్రియ నాయకుడుగా అధికార అందలాలు ఎక్కిన లాలూప్రసాద్ యాదవ్ అన్నిరకాల గడ్డి కరిచారు. దీంతో భార్య రబ్రీదేవీని గద్దెపై కూచోబెట్టారు. అద్వానీని అరెస్ట్ చేసి ప్రచారంలోకి వచ్చారు. అయితే గడ్డిదాణా కేసుతో పాటు, అనేక కేసుల్లో జైలుజీవితం గడిపి ప్రస్తుతం వయసుమీద పడడంతో ఇంటికే పరిమితం అయ్యారు. దీంతో ఇప్పుడు శారీరకంగా బలహీనుడుయ్యారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేక పోయారు. పార్టీ బాధ్యతలను పూర్తిగా కుమారుడు తేజస్వి యాదవ్‌కు అప్పగించారు. తేజస్వి నవతరం నాయకుడుగా యువతో మంచి ఫాలోయింగ్ దక్కించుకున్నారు. అయితే తండ్రిలో ఉన్న జన సమ్మోహన శక్తి ఈ యువనేతలో కానరాదు. అనేక ఉచిత పథకాలకు తోడు కాంగ్రెస్ కూటమిలో ఉంటూ అధికార పగ్గాలు అందుకోవాలని ఉవ్వీళ్లూరుతున్నారు. 1970 దశకంలో జయప్రకాష్ నారాయణ్ నాయకత్వంలో జరిగిన విద్యార్థి యువజన ఉద్యమం నుంచి పుట్టుకు వచ్చిన నాయకుడు నితీశ్‌కుమార్. ఆయనా ఇప్పుడు వృద్ధాప్య సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ ఇద్దరూ ఒకప్పుడు కలసి రాజకీయాలు చేశారు. తరవాత విడివడి ఎవరి దారి వారు చూసుకున్నారు. ఇకపోతే బిహార్ ప్రజలను ఆకట్టుకోగల సమర్థ నాయకత్వం బిహార్‌లో బీజేపీకి లేదు. దీంతో ఇక్కడ బిజెపి ఒంటరిగా అధికారం దక్కించుకునే పరిస్థితి లేదు. దీంతో నితీశ్ నీడ ఎదుగుతూ వస్తోంది. భారత జాతీయ కాంగ్రెస్ బీహార్‌లో పూర్తిగా తుడిచి పెట్టుకుపోయిందనే చెప్పాలి. ఇప్పుడు ఈ పార్టీ దాదాపు అచేతన స్థితిలో ఉన్నది. ఇక యువ నాయకుడు ప్రశాంత్ కిశోర్ బిహారీలను విశేషంగా ఆకట్టుకుంటున్నారు. జన్ సురాజ్ పార్టీతో ఈ వ్యూహకర్త ఎలాంటి అలజడి సష్టిస్తారా అన్నది చూడాలి. అయితే కులమే నిర్ణయాత్మక అంశంగా ఉన్న బిహార్ రాజకీయాలలో ఈ యువనేత జయపతాక ఎగురవేయగలడా? సంప్రదాయ అధికార నిర్మాణాలు, సామాజిక నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఈ కొత్త నేత బిహార్ సమాజంలో మౌలిక మార్పులు తీసుకువస్తానని వాగ్దానం చేస్తున్నారు.ప్రజా జీవితంలో నైతిక విలువలకు నిబద్ధమైన నేతగా పేరుపొందిన నితీశ్‌కుమార్ ఇప్పుడు తన రాజకీయ మనుగడను కాపాడుకోవడంపైనే దృష్టి పెట్టారు. సైద్ధాంతిక విశ్వాసాల స్థానంలో అవకాశవాద రాజకీయాలు ప్రబలిపోయాయి. బిహార్‌లో సుదీర్ఘకాలంగా ముఖ్యమంత్రిగా ఉన్న నితీశ్ జోలికి ఏ విధంగానూ పోయేందుకు బీజేపీ సాహసించడంలేదు. బహిరంగంగాను, అంతర్గతంగాను సీనియర్ నాయకుడుగా ఆయన్ని గౌరవిస్తోంది. బిహార్‌లోని బీజేపీ శ్రేణుల్లో పాతకాలం నాటి అగ్రకులాల ఆధిపత్యం ఇప్పటికీ బలీయంగా ఉన్నది. 2015లో బీజేపీ బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో సొంతంగా అన్ని స్థానాలకూ పోటీ చేసింది. మోదీ హవా ఉధృతంగా ఉన్న ఆ కాలంలో కూడా బీజేపీ చెప్పుకోదగ్గ ఫలితాలు సాధించలేకపోయింది. 2024 సార్వత్రక ఎన్నికలలో సొంతంగా మెజారిటీ సాధించలేకపోవడంతో నితీశ్‌కుమార్‌ను బీజేపీ ఏమీ చేయలేకపోతోంది. సంకీర్ణ రాజకీయ ధర్మాన్ని అనుసరిస్తోంది. తనకు మద్దతు నిచ్చిన ప్రతి పార్టీ పట్ల సానుకూల వైఖరితో వ్యవహరించడాన్ని బీజేపీ అలవరచుకున్నది. 2029 సార్వత్రక ఎన్నికలకు ఇంకా వ్యవధి ఉన్నప్పటికీ ప్రస్తుత దశలో నితీశ్‌ను తొలగించడం శ్రేయస్కరం కాదని బీజేపీ భావిస్తోంది. మొత్తంగా ఇప్పుడు త్రిముఖ పోటీ జరుగుతోంది. మంగళవారం తుదిదశ ఎన్నికలు జరుగున్నాయి. ప్రజలు ఎవరిని ఆదరిస్తారో..ఎవరిని తిరస్కరిస్తారో 14న తేలనుంది.

## కేరళలో కూలిన వాటర్ ట్యాంకర్

**- ఆయా ప్రాంతాల్లో పలు ఇళ్లలోకి చేరిన నీరు**

**- హఠాత్ పరిణామంతో భయాందోళనలో ప్రజలు**



**కొచ్చి,నవంబర్10( వెలుతురు):**
కేరళ వాటర్ అథారిటీ ఫీడర్ ట్యాంక్ సోమవారం తెల్లవారుజామున ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో ఆయా ప్రాంతాల్లో పలు ఇళ్లలోకి నీరు చేరింది. నీటి తాకిడికి పలు ఇళ్లు కూలిపోయాయి. దీంతో అనేక ఇళ్లు వరదలో చిక్కుకున్నాయి. ఈ హఠాత్ పరిణామంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నీరు ఉధృతంగా రావడంతో పలు ఇళ్ల పైభాగాలు కూలిపోయాయని.. అనేక వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయని అధికారులు పేర్కొన్నారు. కేరళలోని తమ్మనం అనే ప్రాంతంలో ఉన్న కేడబ్ల్యూఏ నీటి ట్యాంక్ కూలడంతో 1.38 కోట్ల లీటర్ల నీరు ఒక్కసారిగా జనావాసాలపై గుమ్మరించి నట్లు పడిపోయింది. తెల్లవారుజామున 2 గంటలకు కేడబ్ల్యూఏ ఫీడర్ పంప్ హౌస్‌లోని వాటర్ ట్యాంక్‌లో కొంత భాగం కూలిపోవడం తో ఈ సంఘటన జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న ఇళ్లల్లోకి భారీగా నీరు చేరడంతో అనేక ఎలక్ట్రిక్ పరికరాలు, ఫర్నిచర్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. సమీపంలోని ఆరోగ్య కేంద్రంలోకి నీరు చేరడంతో పెద్ద మొత్తంలో మందులు, వైద్య పరికరాలు పాడైనట్లు అధికారులు తెలిపారు. ఈ ట్యాంక్‌ను 50 ఏళ్ల క్రితం నిర్మించారని.. దీనినుంచి కొచ్చి, త్రిపునితుర ప్రాంతాలకు నీరు సరఫరా అవుతుందని ఎర్నాకుళం ఎమ్మెల్యే వినోద్ వెల్లడించారు. వరద వల్ల ప్రభావితమైన ప్రజలకు నష్టపరిహారం చెల్లించాలని కేడబ్ల్యూఏను కోరారు. కొచ్చి, ఇతర ప్రాంతాలకు నీటి సరఫరా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు కేడబ్ల్యూఏ అధికారులు తెలిపారు.

## దక్షిణాఫ్రికాలు జి20 సదస్సు బహిష్కరణ

**- అమెరికా ప్రకటనపై మండిపడ్డ సౌతాఫ్రికా ప్రభుత్వం**

**వాషింగ్టన్,నవంబర్10( వెలుతురు):**
దక్షిణాఫ్రికాలో నిర్వహించనున్న జీ20 సదస్సును బహిష్కరిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం సంచలనంగా మారింది. అమెరికా తరపున ఒక్క అధికారి కూడా జీ20 సదస్సుకు హాజరు కాబోరని ట్రంప్ ప్రకటించడంపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం మండిపడింది. ట్రంప్, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో చేసిన విమర్శలపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం, పాలక పార్టీ ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేశాయి. 'అమెరికా నాయకులు చేసిన ప్రకటనలు పూర్తిగా అవాస్తవాలు. వారిది సామ్రాజ్యవాద జోక్యం. దక్షిణాఫ్రికాలో జాతి వివక్ష లేదు. వర్ణవివక్ష సృష్టించిన అసమతుల్యతలను పరిష్కరించడానికే దక్షిణాఫ్రికా చట్టాలు పని చేస్తాయి. సామ్రాజ్యవాద సరసాలను మేము సరదాగా తీసుకోము. అమెరికా పాల్గొనకపోయినా సమ్మిట్ కొనసాగుతుంది. ట్రంప్ వాదనలు, కట్టుకథలను మేము తిరస్కరిస్తున్నాము. మా సార్వభౌమాధికారం పట్ల ట్రంప్ యంత్రాంగానికి ఎలాంటి గౌరవమూ లేదు. వారు మమ్మల్ని అమెరికా ఉపదేశం అని భావిస్తున్నారు' అంటూ ఏఎన్‌సీ సెక్రటరీ జనరల్ ఫికిలే ముబాలులా విమర్శించారు. క్షిణాఫ్రికా ప్రభుత్వం శ్వేత జాతి రైతులతో క్రూరంగా




వ్యవహరిస్తోందని ఆరోపించిన ట్రంప్ జీ20 శిఖరాగ్ర సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు . నవంబర్ 22-23 తేదీల్లో దక్షిణాఫ్రికా వేదికగా ఈ సదస్సు జరగబోతోంది. ఆఫ్రికానెర్ కమ్యూనిటీ (దక్షిణాఫ్రికాలోని శ్వేతజాతి రైతులు)పై హింస, దాడులు, భూములు, పొలాల స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలకు పాల్పడుతున్న వారికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం మద్దతు ఇస్తోందని ట్రంప్ ఆరోపించారు. అలాంటి దేశంలో జీ20 సదస్సు జరగడం అవమానకరమని, ఆ సదస్సుకు అమెరికా తరఫు నుంచి ఎవరూ హాజరుకాబోరని ట్రంప్ స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికలలో బీసీ బిడ్డ నవీన్ యాదవ్ ను గెలిపించండి

- రాజకీయాలకు అతీతంగా బీసీనే గెలిపించి జూబ్లీహిల్స్ లో బడుగుల ఐక్యత చాటాలి
- బీసీ నేత లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 10:** జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బీసీ బిడ్డ నవీన్ యాదవ్ కు మద్దతు పలకాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికలలో ఏమి జరగబోతుందో దేశమంతా ఎదురుచూస్తుందని, తెలుగు రాష్ట్రాల్లో బీసీల రాజకీయ భవిష్యత్ జూబ్లీహిల్స్ ఎన్నికల పై ఆధారపడి ఉందని, ఇలాంటి కీలక సమయంలో టిఆర్ఎస్, బిజెపిలలో ఉన్న బీసీలు కూడా బీసీ అభ్యర్థికి మద్దతు తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర జనాభాలో 60 శాతం పైగా ఉన్న బీసీలకు శాసనసభలో



19 మంది మాత్రమే బీసీ శాసనసభ్యులు ఉన్నారని జూబ్లీహిల్స్ ఎన్నికలలో నవీన్ యాదవ్ ను గెలిపించడం ద్వారా అసెంబ్లీలో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందని అలాగే రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రుల సంఖ్య కూడా పెరుగుతుందని, తద్వారా రానున్న 2028 ఎన్నికలలో బీసీలు రాజకీయాలను శాసిస్తారని ఆయన తెలిపారు.బీసీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా బీసీల ఆత్మగౌరవం పెరుగుతుందని, బీసీల రాజకీయ చైతన్యానికి నాంది పలుకుతున్నధన్నారు,ఈ ఎన్నికలలో బీసీలకు టికెట్లు ఇవ్వకుండా నిరాకరించిన బీసీ వ్యతిరేక పార్టీలకు కూడా బీసీలు తమ ఓటు ద్వారా వారికి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటు మనదే సీటు మనదే అనే నినాదాన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీలంతా తమ ఐక్యమత్యాన్ని ఓటు రూపంలో చూపించాలని జాజుల జూబ్లీహిల్స్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు



## ఓటమి భయంతో కాంగ్రెస్ డబ్బులు, చీరలతో మభ్యపెడుతోంది

- బీఆర్ఎస్ నేత రాజ్యలక్ష్మి



**హైదరాబాద్, వెలుతురు నవంబర్ 10:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీ చివరి అస్త్రంగా డబ్బులు, చీరలు పంచిపెట్టి ప్రజలను మభ్యపెడుతోందని బీఆర్ఎస్ సీనియర్ నేత రాజ్యలక్ష్మి విమర్శించారు. ఓటమి భయంతో ఏరులై డబ్బులు ఖర్చు చేస్తూ ప్రజలను కొనుగోలు చేసే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని ఆమె ఆరోపించారు. కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో ఓట్ల కోసం కాకుండా ప్రతి బతుకమ్మ పండుగకు పుట్టింటి చీర లాగా మహిళలకు అందజేశారాని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఉచిత పథకాల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ఇప్పుడు అదే పాత పద్ధతిని పునరావృతం చేస్తోందని ఆమె దుయ్యబట్టారు. ఇకనైనా ప్రజలు కాంగ్రెస్ అబద్ధపు, మోసపూరిత హామీలకు బలికాకుండా జాగ్రత్తపడాలని ఆమె పిలుపునిచ్చారు. "ఒకరోజు ఆశ చూపి దుర్మార్గపు పాలనను ఆదరించగలరా? పదేళ్లపాటు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిన సీఎం కే.సీ.ఆర్ పాలనను గుర్తు పెట్టుకోవాలి" అని రాజ్యలక్ష్మి అన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మహిళలకు బతుకమ్మ చీరలు ఇవ్వడంలో విఫలమైన కాంగ్రెస్ ఇప్పుడు ఒక్కరోజు ముందు ప్రలోభాలతో చీరలు పంచిపెడుతోందని ఆమె తీవ్రంగా విమర్శించారు.

## ఆరుట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ను పరిశీలించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు

- అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ కమిటీ సభ్యులు
- బుట్టి కృష్ణ ముదిరాజ్ కంబాలపల్లి బుగ్గ రాములు మార బౌరమ్మ లక్ష్మణ్



**మంచాల వెలుతురు నవంబర్ 10:** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఆరుట్ల ఇందిరమ్మ కమిటీ సభ్యులు కంబాలపల్లి బుగ్గ రాములు బుట్టి కృష్ణ ముదిరాజ్ మార బౌరమ్మ లక్ష్మణ్ ముందుగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారుడు పున్నం రాజు ఇంటికి వేస్తున్న స్లాబ్ ను అనంతరం మెడగోని సత్తమ్మ ఇంటి స్లాబ్ ను పరిశీలించారు ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు అన్ని చకచక నిర్మాణాలు జరుగుతున్నాయి అన్నారు ఇల్లు లేని నిరుపేదలు ఎవ్వరు ఆందోళన చెందవద్దు అన్నారు అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అన్నారు మొదటి విడతలో మంజూరైన ఇండ్లు మొత్తం పూర్తి అయిన తర్వాత రెండో విడతలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మఇండ్లు మంజూరు అవుతాయి అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అర్హులైన ప్రతిపేద కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యంగా ఉండాలి అనే దృఢ సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన కొనసాగిస్తున్నాడు అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాట ఇచ్చింది అంటే మాట నిలబెట్టుకునే ప్రభుత్వం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్యగౌడ్ నాయకులు జోగు ఎల్లయ్య మేడగోని రాజు తదితరులు పాల్గొన్నా రు

## అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటు

-టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరథ్



**వెలుతురు, హైదరాబాద్ నవంబర్ 10 :** ప్రముఖ కవి, రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ మరణం తెలంగాణ సమా జానికి తీరని లోటు అని టీడీపీ జా తీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్ అన్నారు. అందెశ్రీ మరణం పట్ల సోమవారం ఆయన ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. తన మాట, పాటతో పేదల జీవితాలను కండ్లకు కట్టినట్టు చూపిన గొప్ప కవి అందెశ్రీ అని తెలిపారు. మాయమైపోతున్న డమ్మామనిషన్నవాడు అనే పాటతో పాటు ఎన్నో ఉద్యమ గీతాలు రాశా రని గుర్తు చేశారు. తెలంగాణ సాహి తీ శిఖరం నేల కూలిందంటూ... ఆ యన మరణం పట్ల ఆయన తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. స్వరా ష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నా రు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ఈ సందర్భం గా ప్రగాఢ సానుభూతి తె లిపారు. ఆయన ఆత్మకు శాంతి చే కూరాలని భగవంతున్ని ప్రార్థించా రు.

## ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావలి శ్రీనివాస్ (హెూటల్) కుమారుడి రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంతటి రాజు గౌడ్



**మంచాల వెలుతురు నవంబర్ 10:** మంచాల మండలం కేంద్రంలోని దండేట్ కార్ శర్వంజి ఫంక్షన్ హాల్లో ఆదివారం రాత్రి జరిగిన ఆరుట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కావలి శ్రీనివాస్ ముదిరాజ్ (హెూటల్)కు మారుడి రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులు రవితేజ ముదిరాజ్ అఖిలను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతటి రాజుగౌడ్ మాధగోని జంగయ్యగౌడ్ కావలి రమేష్ ముదిరాజ్ లచ్చగారి జంగారెడ్డి నుకం బాలరాజ్ ముదిరాజ్ తవిటి నరసింహ ముదిరాజ్ జిలమోని శేఖర్ ముదిరాజ్ అంతటి కృష్ణ గౌడ్ భవాని హెూటల్ యజమాని అల్లంపల్లి శ్రీనివాస్ గుప్తా కొండూరి శేఖర్ ఆమంచ సంతోష్ పూజారి చంద్రయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## అందెశ్రీ ఆకాల మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటు

- జాజుల లింగం గౌడ్

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 10:** ప్రముఖ కవి,రచయిత అందెశ్రీ అకాల మరణం పట్ల బీసీ సంక్షేమ సంఘం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆయన పార్థివ దేహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నివాళు లర్పించారు. లాలాపేట జీహెచ్ఎంసీ స్టేడియంలో అందెశ్రీ పార్థివ దేహానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన అక్షరాన్ని ఇంధనంగా మరలచి ప్రజల్లో నిత్య చైతన్యాన్ని జలింపజేసిన గొప్ప యోధుడు అందెశ్రీ అని నిత్యం పేదల పక్షాన గుర్తుగా వినిపించిన నిస్వార్థ మట్టి మనిషి అని తెలంగాణ రాష్ట్ర గీతం అయిన



జయ జయ తెలంగాణ జననీ జయ కేతనం నిత్యం ప్రజల్లో గుండెల్లో ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ స్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వరికుప్పల మధు,బండి గారి భరత్ తదితరులు కూడా ఉన్నారు.

## హైదరాబాదు ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ - 2025 బ్రోచర్ ఆవిష్కరణ

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 10:** కరాటే ఇండియా ఆర్గనైజేషన్ (కేఐఓ) న్యూఢిల్లీ లోని ప్రధాన కార్యాలయంలో సోమవారం హైదరాబాద్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ – 2025 బ్రోచర్ ను కేఐఓ అండ్ సీకేఎఫ్ అధ్యక్షులు, ఏకేఎఫ్ ఈసీ సభ్యులు మరియు 8వ డాన్ బ్లాక్ బెల్ట్ హన్షీ భారత్ శర్మ ఆవిష్కరించారు. డిసెంబర్ 13, 14 తేదీల్లో హైదరాబాద్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా హన్షీ భారత్ శర్మ మాట్లాడుతూ... ఈ ఛాంపియన్షిప్ ను సీకోకై కరాటే తెలంగాణ సంస్థ, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ తో కలిసి నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమం కరాటే ఇండియా ఆర్గనైజేషన్ అనుమతితో జరుగుతుంది. ఇది వర్ల్డ్ కరాటే ఫెడరేషన్ (డబ్ల్యూకేఎఫ్) కు అనుబంధంగా ఉంది. "హైదరాబాదు ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ యువ కరాటే క్రీడాకారులకు తమ నైపుణ్యాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రదర్శించే అద్భుతమైన వేదికగా నిలుస్తుంది అన్నారు. దేశ వ్యాప్తంగా కరాటే కళ స్ఫూర్తిని మరింత పెంచడమే తమ లక్ష్యం అని తెలిపారు. మాస్టర్ టి. కనక రాజు (డబ్ల్యూకెఎఫ్ అండ్ ఏకెఎఫ్ జడ్జ్, సీకో అధికారిక




ఇన్స్ట్రక్టర్, తెలంగాణ), మాస్టర్ జే. ప్రవీణ్ కుమార్ (ఏకెఎఫ్ జడ్జ్ అండ్ డబ్ల్యూకెఎఫ్ కోచ్) లతో పాటు ఈ కార్యక్రమంలో టీ పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ, కరాటే ఇండియా ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ , కేఐఓ జాయింట్ సెక్రటరీ కీర్తన్ కొండ్రు ముఖ్య అతిథులుగా పాల్గొంటారు.

## పెన్షనర్ల లైఫ్ సర్టిఫికెట్ సమర్పణ

- సైబర్ మోసాల గురించి హెచ్చరిక

**హైదరాబాద్,నవంబర్10( వెలుతురు):** పింఛనుదారులు తమ వార్షిక డిజిటల్ జీవన ప్రమాణ పత్రం లైఫ్ సర్టిఫికెట్ సమర్పణలో జాగ్రత్తలు పాటించాలని కేంద్ర ప్రభుత్వ పింఛను, పింఛనర్ల సంక్షేమ విభాగం సూచించింది. నవంబర్ 1 నుంచి 30 వరకు జరుగుతున్న 'డీఎల్సీ క్యాంపెయిన్ 4.0'లో భాగంగా లైఫ్ సర్టిఫికెట్ల సమర్పణ కొనసాగుతోంది. ఈ పక్రియలో సైబర్ మోసాలకు గురయ్యే అవకాశం ఉందని ప్రభుత్వం తెలిపింది. ఇటీవల హైదరాబాద్లోని బర్కత్పురలో నివసించే విశ్రాంత ఉద్యోగి ఇలానే సైబర్ మోసానికి గురయ్యారు. లైఫ్ సర్టిఫికెట్ కోసం 'ఏపీకే' ఫైల్ పంపించి, ఇన్స్టాల్ చేయించిన సైబర్ నేరగాడు బాధితుడి ఖాతా నుంచి రూ.12.99 లక్షలు కొట్టేశాడు. ఈ నేపథ్యంలో పింఛన్దారులు తప్పనిసరిగా పాటించాల్సిన భద్రతా సూచనలను కేంద్రం విడుదల చేసింది. జీవన్ ప్రమాణ్ పత్రాన్ని అధికారిక వెబ్సైట్, పోస్టాఫీస్ యాప్ లేదా ఆధార్ ఫేస్ ఆర్డీ యాప్ ద్వారా మాత్రమే సమర్పించాలి. గుర్తు తెలియని ఏజెంట్లు లేదా అనధికారిక యాప్ల ద్వారా వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదు. ఆధార్ నంబర్, ఓటీపీ, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పీపీఓ నంబర్, మొబైల్ నంబర్ను ఎప్పుడూ అపరిచితులతో పంచుకోవద్దని హెచ్చరించింది.దప్రభుత్వ సంస్థలు ఎప్పుడూ ఫోన్ లేదా ఇ-మెయిల్ ద్వారా పాస్వర్డ్, ఓటీపీ, బ్యాంక్ పిన్ వంటి



వివరాలు అడగవు. ప్రభుత్వం పేరిట వచ్చే ఈమెయిళ్లు, మెసేజ్లను తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలి. ఫోన్లు, కంప్యూటర్లు తాజా సెక్యూరిటీ ప్యాచ్లు, యాంటీవైరస్ సాఫ్ట్వేర్లతో అప్డేట్ చేయాలి. లైఫ్ సర్టిఫికెట్ సమర్పణ సమయంలో సురక్షితమైన వైఫై లేదా మొబైల్ నెట్వర్క్ ఉపయోగించండని అన్నారు. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు వార్షిక జీవిత ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి. 80 ఏళ్లు పైబడిన సూపర్ సీనియర్ సిటిజన్లయితే అక్టోబర్ 1 నుంచే సమర్పణకు అనుమతి ఉంది. దీనిని సబ్మిట్ చేసిన తర్వాతే పెన్షన్ పంపిణీ చేసే ఏజెన్సీలు పెన్షన్ను బ్యాంక్ అకౌంట్లో వేస్తాయి. లైఫ్ సర్టిఫికెట్ సమర్పించేందుకు ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, పీపీఓ నంబర్, బ్యాంక్ అకౌంట్ నంబర్, పెన్షన్ ఇష్యూ చేసే అథారిటీ పేరు వంటి వివరాల్ని సిద్ధం చేసుకోవాలి.

## కేపీసీ ప్రాజెక్టు సంస్థలో జిఎస్టీ అధికారుల సోదాలు

**హైదరాబాద్,నవంబర్10( వెలుతురు):** నగరంలోని పంజాగుట్ట, బేగంపేటలో ఉన్న కేపీసీ ప్రాజెక్టు సంస్థకు చెందిన కార్యాలయాల్లో సోమవారం మధ్యాహ్నం నుంచి జీఎస్టీ అధికారుల సోదాలు కొనసాగాయి. ఏడు బృందాలుగా విడిపోయి తనిఖీలు




చేస్తున్నారు. ఈ సంస్థ వ్యాపార లావాదేవీలు, జీఎస్టీ చెల్లింపులకు వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. దీంతో వాణిజ్య పన్నుల కమిషనర్ రఘునందన్రావు ఆదేశాలతో అధికారులు సోదాలు చేపట్టారు. అర్ధరాత్రి వరకు తనిఖీలు కొనసాగే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

## హయత్ నగరలో ఘనంగా స్టూడెంట్ లెడ్ కార్ఫరెన్స్ నిర్వహించిన నారాయణ విద్యా సంస్థ




**హయత్నగర్ వెలుతురు నవంబర్ 10:** హయత్నగర్ నారాయణ పాఠశాలలో ఘనంగా e-kidz స్టూడెంట్ లెడ్ కార్ఫ్స్ రెప్స్ (SLC) విర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జి.యం. గోపాల్ రెడ్డి, ఏ జి యం రవీంద్రబాబు పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో నర్సరీ PP.1. PP2 చదివే విద్యార్థులచే వార్షిక ప్రణాళికలో భాగంగా తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను వారిద్వారానే వాటి ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభ పాఠాలను తిలకించిన తల్లిదండ్రులు ఎంతో ఆనందించారు. జీయం, గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విధ్యార్థులు చిన్న తనంలోనే వారు చేస్తున్న అభ్యాసాన్ని వారు గుర్తించి ఆయొక్క పాఠ్యంశాలను గుర్తించడం ఎంతో అభినందనీయంగా ఉందని చెప్పారు. ప్రియాంక ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లావణ్య, మానస కో. ఆర్డినేటర్ ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపల్ లావణ్య' మరియు తదితర ఉపాధ్యాయునిలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## తెలంగాణకు రాష్ట్ర గీతాన్ని అందించిన డాక్టర్ అందెశ్రీ మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించింది

- టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కృష్ణ యాదవ్



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 10:** ప్రముఖ కవి, రచయిత, తెలంగాణకు రాష్ట్ర గీతాన్ని అందించిన డాక్టర్ అందెశ్రీ మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించింది. తెలంగాణ మరియు తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ అందెశ్రీ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కృష్ణ యాదవ్. వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కే విద్యాసాగర్. తెలంగాణ ఉద్యమకారులు సిరిగిరి సుధాకర్. కరీముద్దీన్. బి కుమార్. స్వామి. నరసయ్య

## మహేశ్‌బాబు సినిమాలో శృతి పాట

**హైదరాబాద్,నవంబర్10( వెలుతురు):** మహేశ్బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న క్రేజీ ప్రాజెక్టు 'ఎస్ఎస్ఎంబీ 29' వర్కింగ్ టైటిల్. ఈ సినిమా తొలి వేడుకను రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ నెల 15న భారీ స్థాయిలో నిర్వహించనున్న సంగతి తెలిసిందే. టైటిల్ని ప్రకటించడంతో పాటు ఇంకా ఏవేం సర్ప్రైజ్లు ఇస్తారా? అని సినీ ప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా.. ఎవరూ ఊహించని అప్డేట్ వచ్చింది. ఈ చిత్రంలో తాను పవర్ఫుల్ పాట పాడినట్లు నటి శ్రుతి హాసన్ తెలిపారు. కీరవాణి సంగీత దర్శకత్వంలో పాడటం ఆనందంగా ఉందంటూ పోస్టు పెట్టారు. ఆయనతో కలిసి దిగిన ఫొటోను పంచుకున్నారు.

# తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ సృష్టికర్త అందెశ్రీ కి ఘన నివాళుల్లు



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 10:**
ప్రముఖ కవి గేయ రచయిత తెలంగాణ రాష్ట్రీయ గీతం జయ జయహే తెలంగాణ సృష్టికర్త అందెశ్రీ కీ రామన్నపేట మండలం నీరునెముల గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించి అనంతరం సామాజిక కార్యకర్త నోముల యాదగిరి మాట్లాడుతూ 1961 జులై నెల 18 వ తేదీన వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో అందెశ్రీ జన్మించారు. తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో తెలంగాణ సమాజాన్ని తట్టి లేపిన అందెశ్రీ, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని రచించి తెలంగాణ ప్రజలకు అందించారు. తెలంగాణ గేయం కోట్లాదిమంది ప్రజలను తట్టిలేపింది తన రచనలలో మరో అద్భుతమైన పాట వారు మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు అని మానవ సంబంధాలను గుర్తు చేస్తూ ఇలాంటి ఎన్నో అద్భుతమైన పాటలు రచించారు. ఆయన మరణం తెలంగాణ ప్రజలకు తీరని లోటని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చల్ల సత్య ప్రకాష్, నాగటి మహేష్, చిప్పలపల్లి రామచంద్రం, సుర్వి రాకేష్, నోముల సైదులు, మానుపాటి రాములు, నోముల శంకర్, సుర్వి వెంకన్న, చిప్పలపల్లి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ పాఠశాలలో తన పిల్లలని చదివిస్తున్న ఉపాధ్యాయుడు.

**- పదిమందికి ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయుడు**



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 10:**
పెద్దబోయిన. మనీ పి ఈ టి ఇంద్రపాలనగరం రామన్నపేట మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన ఇద్దరు పిల్లలను తాను పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాల ఇంద్రపాలనగరంలో తన ఇద్దరు పిల్లలను చదివించడం ప్రభుత్వ పాఠశాల అంటే చానా గౌరవం ఉండడమే దీనికి నిదర్శనం నేటి రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రభుత్వ ఉద్యోగం పొంది తమ పిల్లలను కాన్వెంట్ స్కూళ్లలో కార్పొరేట్ కళాశాలలో చదివిస్తున్న రోజుల్లో తాను ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి వచ్చిన కారణం చేత ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుంది. అని భవిష్యత్ తరాలకు పునాదిగా ఉంటుంది. అని తన పిల్లల్ని కూడా తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ నేడు ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగస్తులకు ప్రజలకు ఆదర్శంగా నిలిచినాడు. నేడు ఎన్నో అవకాశాలు ఉన్న తాను మాత్రం ప్రభుత్వ పాఠశాలలను బతికించాలని పదిమందికి ఆదర్శంగా నిలవాలని తన ఇద్దరు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చదివించడం చాలా గొప్ప విషయమని మండలంలో ఒక్కరిద్దరూ ఇలాంటి ఉపాధ్యాయులు ఉండడం చాలా గొప్ప విషయం. మనీ సార్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# పేదింటి ఆడ కూతురు పెళ్లికి ఆర్థిక సహాయం



**వెలుతురు, కల్వకుర్తి నవంబర్ 10 :**
కల్వకుర్తి నియోజకవర్గంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన పబ్బతి యశోద శ్రీనివాసులు కూతురు హారిక వివాహానికి మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్ రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు ఆయన అనుచరులు వీరేష్, మాజీ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి, బుచ్చి బాబు తదితరులు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు.



కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో రెండో స్నాతకోత్సవానికి హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ... పోలీస్ గౌరవ వందనంతో సాదర స్వాగతం పలికిన యూనివర్సిటీ సిబ్బంది.. 25 మందికి పీహెచ్డీ పట్టాలతో పాటు, 2018 నుంచి 2023 వరకు ప్రతిభ కనబర్చిన 161 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందించనున్న గవర్నర్.. గవర్నర్ తో పాటు హాజరైన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉప కులపతి జేబీరావు, శాతవాహన వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్. జిల్లా కలెక్టర్

**కరీంనగర్ వెలుతురు నవంబర్ 10:**

# రైతులను మోసం చేస్తున్న రైసు మిల్లులు

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం**

**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 10:**
సోమవారం రోజున బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాట్లాడుతూ నిన్న మునిపంపుల గ్రామంలో రైతుల ధాన్యం లారీలను నాగారం వాసవి రైస్ మిల్ వద్ద ఖాళీ చేయడానికి వెళ్ళగా రైస్ మిల్లు వారు ఖాళీ చేసుకోవడం లేదు. రైతులు అధికారులకు తెలియజేయగా మండల అగ్రికల్చర్ అధికారులు రైస్ మిల్ వద్దకు వెళ్లి లారీ లోడును దిగుమతి చేసుకోవాలని మిల్లు యజమానికి తెలపగా మిల్లు యజమాని లారీలో ధాన్యంలో తాలు ఉన్నదని ముక్క పాయ ఉన్నదని ఆ ముక్క పాయ వల్ల ఆరు నెలల తర్వాత మా యొక్క రైస్ మిల్లులకు నష్టం జరుగుతుందని మేము దించుకోమని కరాకండిగా తెలియజేయడం జరిగింది. రైతులు దించుకోవాలని రైస్ మిల్లై ఒత్తిడి చేయగా రైస్ మిల్లు వారు



ఒక్క లారీ ధాన్యం లోడుకు 10 పది క్వింటాళ్లు కట్ చేసుకుని దించుకోవడం జరిగింది. దీనితో గ్రామానికి చెందిన రైతులు బీసీ యాదయ్య కూనూరు లింగస్వామి గాది కృష్ణ పావిరాల నరేష్ కంబాలపల్లి కిరణ్ రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన చెందడం జరిగింది. కావున వాసవి రైస్ మిల్ యజమానిపై వెంటనే చర్యలు తీసుకొని ఎలాంటి కటింగ్ లేకుండా ఆగి ఉన్న లారీలను వెంటనే దించుకొని రైతులకు న్యాయం చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైస్ మిల్ వద్దా ధర్నా కార్యక్రమం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండ రంగారెడ్డి ఏసబోయిన భిక్షం కొసని అంజయ్య నక్క సత్తయ్య, నల్ల సైదులు, కరెంకొండ గోవర్ధన్, అక్కెనపల్లి మల్లయ్య, వంగాల సంపత్, గట్టు శేఖర్, రేముడాల వెంకన్న, వంగాల బాబు, వంగాల సాయి, మెడబోయిన నరేష్, గట్టు బన్నీ తదితరులు పాల్గొనడం జరిగింది.

# రైతులకు శాస్త్రీయ పద్ధతులపై అవగాహన

**- మల్లా రెడ్డి యూనివర్సిటీ విద్యార్థుల భూసారా పరీక్ష, జీవ విత్తన శుద్ధి ప్రదర్శన...**
**- తాటిపల్లి గ్రామంలో RAWE కార్యక్రమం...**
**- పర్యావరణ పరిరక్షణతో సుస్థిర వ్యవసాయం దిశగా ముందడుగు**



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 10:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం, తాటిపల్లి గ్రామంలో మల్లా రెడ్డి యూనివర్సిటీ (హైదరాబాద్) విద్యార్థులు తమ గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం (RAWE)లో భాగంగా రైతులకు భూసారా పరీక్ష (Soil Fertility Testing) మరియు జీవ విత్తన శుద్ధి (Biological Seed Treatment)పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మట్టిస్వభావం, పోషక పదార్థాల స్థాయి, పంటలకు అవసరమైన ఎరువుల సరైన వినియోగం వంటి అంశాలను వివరించారు. మట్టి నమూనా సేకరణలో జిగ్–జాగ్ మరియు క్వార్టర్ పద్ధతులను ప్రత్యక్షంగా చూపించి, ఖచ్చితమైన నమూనా సేకరణ వలన ల్యాబ్ ఫలితాలు సరిగ్గా వస్తాయని తెలిపారు. భూసారా పరీక్ష ద్వారా నైట్రోజన్, ఫాస్పరస్, పొటాష్, పిహెచ్ విలువ, సేంద్రియ కార్బన్, సూక్ష్మ పోషక పదార్థాల స్థాయిని తెలుసుకోవచ్చని విద్యార్థులు వివరించారు. సరిగ్గా మట్టి పరీక్షల ఆధారంగా సరైన ఎరువుల వినియోగం రైతులకు వ్యయం తగ్గించడంతో పాటు పర్యావరణ



కాలుష్యాన్ని నివారించడంలో దోహదపడు తుందని వారు తెలిపారు. తదుపరి విద్యార్థులు జీవ పద్ధతిలో సఫ్లవర్ విత్తనాల శుద్ధి (Biological Seed Treatment) పై ప్రదర్శన ఇచ్చారు. ట్రైకోడెర్మా అనే జీవ ఫంగస్ వాడకం ద్వారా విత్తనాలపై ఉండే రోగకారకాలను నియంత్రించి, పంట మొలక శాతం పెరిగి, పంటలు వ్యాధి నిరోధకత సాధిస్తాయని వివరించారు. ప్రదర్శనలో ట్రైకోడెర్మా పొడి, బెల్లం, నీటి మిశ్రమం తయారీ, విత్తన ముంచే సమయం, ఆరబెట్టే విధానం వంటి దశలను విద్యార్థులు ప్రత్యక్షంగా చూపించారు.

జీవ పద్ధతులు రసాయనాల వినియోగాన్ని తగ్గించి, మట్టిస్వాస్థ్యాన్ని కాపాడడంలో సహాయపడతాయని వివరించారు. రైతులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని అనేక ప్రశ్నలు అడిగి, ట్రైకోడెర్మా వాడకం ద్వారా పంట వ్యాధి నియంత్రణపై అవగాహన పొందారు. విద్యార్థుల ప్రయత్నాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. మల్లా రెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతులు మరియు జీవ సాంకేతికతల ద్వారా సుస్థిర వ్యవసాయ అభివృద్ధి సాధించడమే మా లక్ష్యం. రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించడం ద్వారా పర్యావరణహిత వ్యవసాయం వైపు మార్పు తీసుకురావడమే మా ధ్యేయమని తెలిపారు.

# జహీరాబాద్ ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుక - జాగో తెలంగాణ

**- పారిశుధ్యంపై స్పందించిన పురపాలక అధికారులు - ప్రజల్లో హర్షం..**

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 10:**
జహీరాబాద్ పట్టణ ప్రజల సమస్యలపై నిరంతరం గొంతు విప్పుతున్న జాగో తెలంగాణ సంస్థ ప్రశ్నించడంతో, పట్టణంలో పారిశుధ్య పనులపై పురపాలక సంఘం ప్రత్యేక






పాలనాధికారి మరియు కమిషనర్ స్పందించారు. ఈ క్రమంలో శివాలయం వద్ద గల ఊరికి కాలువల్లో పేరుకుపోయిన చెత్తను జెసిబి సహాయంతో తొలగించే పనులు ప్రారంభమయ్యాయి. దీర్ఘకాలంగా మూసుకుపోయిన ఈ మురికి కాలువలు టనుల కొద్దీ చెత్తతో నిండిపోయాయి. 10 అడుగుల దూరంలో రెండు ట్రాక్టర్లు నిండేలా చెత్త పేరుకుపోయి ఉండటంతో పక్క వీధుల్లో దుర్వాసన, దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రస్తుతం పురపాలక సిబ్బంది జెసిబి ల సహాయంతో కాలువలను శుభ్రం చేస్తుండటాన్ని ప్రజలు స్వాగతించారు. అయితే కాలువలపై ఆక్రమంగా వేసిన పైకప్పులు శుభ్రతకు అడ్డంకిగా మారుతున్నాయని, భవిష్యత్తులో ఇలాంటి నిర్మాణాలను నివారించేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని జాగో తెలంగాణ ప్రతినిధులు కోరారు. కాలువల పైనే టిఫిన్ సెంటర్లు, కూరగాయల మార్కెట్లు, వాహన రిపేరింగ్ సెంటర్లు నడుస్తుండటం వల్ల చెత్త మళ్లీ కాలువల్లో పడిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారులపై ఉన్న మురికి కాలువల పక్కన ఉన్న వ్యాపారులు తమ దుకాణాల చెత్తను నిర్లక్ష్యంగా కాలువల్లో వేయడం వల్ల పారిశుధ్యం దెబ్బతింటోందని వారు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రతి వీధి శుభ్రతలో సిబ్బంది క్రమబద్ధమైన పర్యవేక్షణ చేయాలని జాగో తెలంగాణ డిమాండ్ చేసింది. ఇక ఆనంద్ భవన్ హోటల్ వద్ద గతంలో కలెక్టర్ స్వయంగా పరిశీలించి శుభ్రత చర్యలు చేపట్టినా, తిరిగి పూర్వస్థితికి చేరుకున్న దృశ్యం బాధాకరమని జాగో తెలంగాణ నాయకులు అభిప్రాయపడ్డారు.

వ్యాపారులు, చిరుదుకాణదారులతో సమావేశాలు నిర్వహించి పారిశుధ్య నిబంధనలపై కఠిన మార్గదర్శకాలు అమలు చేయాలని వారు కోరారు. కాలుష్య భయం పెరుగుతున్న నేపథ్యంలో కొంతమంది వ్యాపారులు మురికి కాలువల్లో బోర్లు వేసుకోవడం వలన భూగర్భజలాలు కూడా కలుషితమయ్యే ప్రమాదం ఉందని జాగో తెలంగాణ హెచ్చరించింది. ఆ బోర్లను తక్షణమే మూసివేయాలని, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. పట్టణంలోని వాగులు, కాలువలు, నాలాలపై ఎవరి ఆక్రమాలైనా ఉపేక్షించకూడదని జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పి. రాములు నేత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహమ్మద్ ఇమ్రాన్, మాదినం శివప్రసాద్, ప్యార్ల దశరథ్, అరవింద్, బాలు, చింకు, సచిన్, సుప్పల పండరినాథ్ పాల్గొని అధికారులను కోరారు. జాగో తెలంగాణ తరపున వారు పేర్కొంటూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే కాదు, పట్టణ పరిశుభ్రతను నిలబెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత. అధికారులు, ప్రజలు కలిసి పనిచేస్తేనే జహీరాబాద్ అందమైన, పరిశుభ్రమైన పట్టణంగా మారగలదని అన్నారు.

# రేణికుంట లో బీజేపీ ఆధ్వర్యంలో సైకిల్ ల పంపిణి

**కరీంనగర్ వెలుతురు నవంబర్ 10:**
మోదీ గిఫ్ట్ పేరిట జాతీయ బీజేపీ నాయకులు, కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ 10 వ తరగతి విద్యార్థులు,విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్నటువంటి సైకిల్ లను సోమవారం బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది పంపిణి చేసారు.రవాణా సౌకర్యాలు లేక పాఠశాల కు రానటువంటి విద్యార్థులకు సహాయం చేసే ఉద్దేశ్యం లో భాగంగా బండి సంజయ్ సైకిల్ లను ఉచితంగా ఇస్తున్నట్లు బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు.సైకిల్ లే కాకుండా పరీక్ష రుసుం కూడా కేంద్ర మంత్రే చెల్లిస్తున్నాడని తెలిపారు. 10 వ తరగతి లో






అత్యధిక మార్కులు సంపాదించి కేంద్ర మంత్రికి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని సూచించారు.ఉచితంగా సైకిల్ లు అందించిన కేంద్ర మంత్రికి విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,బీజేపీ మండల ఉపాధ్యక్షులు తమ్మనివేణి రాజు యాదవ్, జిల్లా ఓబీసీ ఈసి సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కానుగంటి మధుకర్ రెడ్డి,మండల నాయకులు జంగ సునీల్ రెడ్డి, కాల్వ శ్రీనివాస్, తమ్మనివేణి మహేష్,వర్ణ దేవేందర్ రెడ్డి,మారం శివ, రేగూరి సుగుణాకర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కమిటీ చైర్మన్ గోనెల కవిత, పాఠశాల సిబ్బంది, విధార్థుల తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వందేమాతర 150వ వార్షికోత్సవం సందర్భంగా జహీరాబాద్ పోలీసుల పచ్చదనం కార్యక్రమం

**- డీఎస్పీ సైదా నాయక్ ఆధ్వర్యంలో 30 మొక్కలు నాటిన పోలీసులు...**

**- భవిష్యత్తు తరాల కోసం హరిత బాటలో అడుగు...**





**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 10:** వందేమాతర గీతం రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జహీరాబాద్ సబ్‌డివిజన్ డీఎస్పీ సైదా నాయక్ గారి ఆధ్వర్యంలో పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ టౌన్ సర్కిల్ సీఐ శివలింగం, ఎస్‌ఐ వినయ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో 30 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీఎస్పీ సైదా నాయక్ మాట్లాడుతూ, మొక్కలు వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయని, భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించడంలో ఇవి ప్రధానమైనవని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించి, ఈ దిశగా పోలీసులు ముందడుగు వేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు సంగమేశ్వర్, జగదీష్‌తో పాటు పలువురు పోలీసులు పాల్గొని మొక్కలు నాటారు. డీఎస్పీ సైదా నాయక్ ఈ సందర్భంలో పాల్గొన్న సిబ్బందిని అభినందించారు.

# మార్కండేయున్ని దర్శించుకున్న సీనియర్ రిపోర్టర్లు



**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 10 :**

నారాయణఖేర్ పట్టణ శివారులో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలోని చంద్రమౌళీశ్వరుడిని కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా నారాయణఖేడ్ పట్టణ సీనియర్ రిపోర్టర్లు జీవన్ పటేల్,మునిగాల మాణిక్ ప్రభు,వెంకటేశం,నర్సింలు దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మునిగాల మాణిక్ ప్రభు మాట్లాడుతూ మార్కండేయని ఆలయం అతి సుందరంగా నిర్మించారని ప్రశాంతంగా దేవుడిని దర్శించుకునే భాగ్యం కలిగినందుకు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆలయ బాధ్యులు నందాల పండరి, గున్నాల నర్సింలు, సామల సంగన్న, సోమ విట్టల్, గోస్కె శ్రీనివాస్,సాయి తదితరులు ఉన్నారు.

# జహీరాబాద్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం...**

**- మద్దతు ధరతో రైతులకు న్యాయం...**

**- దళారుల వద్ద అమ్మకానికి దూరంగా ఉండాలని సూచన...**



**జహీరాబాద్ వెలుతురు, నవంబర్ 10:**

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన సీడీసీ చైర్మన్ అబ్దుల్ ముబీన్, జహీరాబాద్ వ్యవసాయ శాఖ ఏ డీ భిక్షపతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామలింగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నదని, రైతులకు న్యాయమైన ధర లభించేందుకు మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. రైతులు ఈ కేంద్రాలను ఉపయోగించుకోవాలని, దళారుల వద్ద తక్కువ ధరలకు పంటలను విక్రయించి నష్టపోకూడదని సూచించారు. వ్యవసాయ శాఖ ఏ.డి. భిక్షపతి మాట్లాడుతూ ప్రభుత్వం క్వింటాలుకు రూ.2400 మద్దతు ధరను నిర్ణయించిందని పేర్కొన్నారు. 14 శాతం తేమ తగ్గకుండా మొక్కజొన్నలను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, అలా చేస్తే వారం రోజుల్లో రైతులకు చెల్లింపులు అందుతాయని తెలిపారు. రైతులు పంట సాగు ధ్రువీకరణ పత్రం, పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ చంద్రశేఖర్, డైరెక్టర్లు శంకర్ పటేల్, శేఖర్, జహీరాబాద్ మండల వ్యవసాయ విస్తరణ అధికారి లావణ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రదీప్‌కుమార్, వీరేందర్, రైతులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో ఘనంగా ఉర్దూ దినోత్సవం

**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 10 :**



నారాయణఖేడ్ పట్టణంలోని మైనారిటీ బాలుర ఉన్నత పాఠశాలలో అల్లామా ఇక్బాల్ జన్మదిన సందర్భంగా అంతర్జాతీయ ఉర్దూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రాములు మాట్లాడుతూ అల్లామా ఇక్బాల్ సేవలను స్మరించుకుంటూ పిల్లలు కూడా మంచిగా చదువుకొని ఉన్నత స్థాయి కి ఎదగాలాని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, పాఠశాల కోఆర్డినేటర్ జాకీర్ మరియు ఉపాధ్యాయులు కలిసి ఉర్దూ ఉపాధ్యాయులు ఐనా మరూఫ్ అలీ, అక్బర్, ఇస్రత్ సిద్దిఖా లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# మలచెల్మ తండాలో పేకాట స్థావరంపై జహీరాబాద్ రూరల్ పోలీసుల దాడి

**- ఆరుగురు జూదరులు అరెస్ట్, రూ.10,450 నగదు, ఐదు మొబైల్స్ స్వాధీనం...**



**జహీరాబాద్ వెలుతురు, నవంబర్ 10:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ రూరల్ పోలీస్ పరిధిలోని మలచెల్మ తండాలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. నమ్మదగిన సమాచారం ఆధారంగా ఎస్‌ఐ ఎం.కాశీనాథ్ నేతృత్వంలో పోలీసులు సిబ్బందితో కలిసి రైడ్ నిర్వహించారు. ఈ దాడిలో ఆరుగురు జూదరులను పట్టుకుని, వారి వద్ద నుండి రూ.10,450 నగదు, ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు సుమోటో కేసు నమోదు చేసి మరిన్ని విచారణలు చేపట్టారు. పేకాట వంటి సామాజిక చెడు అలవాట్లపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎస్‌ఐ ఎం.కాశీనాథ్ తెలిపారు.

## జహీరాబాద్‌లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి ...

# ఆరుగురు జూదరులు అరెస్ట్

**- రూ.8,550 నగదు, 52 పేకాట ముక్కలు స్వాధీనం...**

**- పట్టణ ఎస్సై వినయ్ కుమార్ నేతృత్వంలో దాడి...**



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 10:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పోలీసులు విశ్వసనీయ సమాచారం ఆధారంగా పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఆరుగురు జూదరులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.8,550 నగదు మరియు 52 పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల ప్రకారం, జహీరాబాద్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ శివారులో ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. వినయ్ కుమార్ తన సిబ్బందితో కలిసి రాత్రి దాడి చేపట్టారు. దాడి సమయంలో పోలీసులను గమనించిన జూదరులు పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీసులు వెంటనే చాకచక్యంగా స్పందించి వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితులపై చట్టపరమైన కేసులు నమోదు చేసి విచారణకు తరలించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ కె. వినయ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం వంటి సామాజిక చెడులను నిర్మూలించేందుకు పోలీసులు నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తారని చెప్పారు.

# మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ కు పెట్టడం సంతోషకారం

**- పీసీసీ నేత డాక్టర్ ప్రసాద్ సగరపు**



**హైదరాబాద్ వెలుతురు న్యూస్ నవంబర్ 10:** రైతు పక్షపాతి, స్వయనా రైతు, రైతు బాంధవుడు, SRSP జల సాధన కొరకు అహర్నిశలు శ్రమించిన కీ :శే రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి దక్కిన గౌరవం వారి పేరు శ్రీ రాం సాగర్ రెండవ దశ కు రైతు పక్షపాతి, స్వయనా రైతు, రైతు బాంధవుడు, SRSP జల సాధన కొరకు అహర్నిశలు శ్రమించిన కీ :శే రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి దక్కిన గౌరవం వారి పేరు శ్రీ రాం సాగర్ రెండవ దశ కు RDR SRSP STAGE-II కాలువ గా నామకరణం తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి, నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి, నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, మాజీ మంత్రి మోతుకు పల్లి నర్సింహులు కి మరియు రాష్ట్ర మంత్రి వర్గానికి పీసీసీ రాష్ట్ర నేత డాక్టర్ ప్రసాద్ సగరపు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు .


# బీహార్‌లో రాహుల్ ఓట్ చోరీ పనిచేసేనా?

**- నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక**

**- పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**- పోలింగ్ కేంద్రాలకు తరలిని ఎన్నికల సిబ్బంది**

**- డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ**




**హైదరాబాద్,నవంబర్10( వెలుతురు):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మొత్తం 4 లక్షల 1,365 మంది ఓటర్లు ఉన్నారు. 58 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నాలుగు ఈవీఎంలను ఏర్పాటు చేశారు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలింపు పక్రియ మొదలైంది. సిబ్బందికి ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రిని అధికారులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం కల్లా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు తరలించనున్నారు. 3 వేల మంది పోలింగ్ సిబ్బంది, 2 వేల మంది పోలీసులతో కలిపి మొత్తం 5 వేల మంది పోలీసులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విధుల్లో ఉన్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో 226 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. ఈసారి డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ జరుగనుంది. 103 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి.లయ్యాయి. సమస్యత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో భద్రత కట్టుదిట్టం చేయనున్నారు. 45 ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 230 మంది రౌడీ షీటర్లను బైండోవర్ చేశారు. ఎంసీసీ నిబంధనలు అతిక్రమించిన 27 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. కాగా.. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉపఎన్నిక అనివార్యమైంది. బీఆర్ఎస్ నుంచి మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత బరిలో ఉండగా.. కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పోటీలో ఉన్నారు. మూడు ప్రధాన పార్టీల నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎలాగైన ఉప ఎన్నికలో గెలవాలని బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తీవ్రంగా కృషి చేశాయి. మరి జూబ్లీహిల్స్ ప్రజలు ఎవరికి పట్టం కట్టనున్నారో చూడాలి.

## పశువులకు గాలి కుంట నివారణ టీకాలు డీవీహెచ్ఓ డాక్టర్ లింగారెడ్డి



**కరీంనగర్ వెలుతురు నవంబర్ 10:**

పాడి రైతులకు వర్షాల వలన బాగా నష్టం వాటిల్లి జబ్బున పడినందున వైరస్ గాలి కుంట వ్యాధి ప్రతి రైతు పాడి రైతు ఇంజక్షన్ వేపిచ్చుకో కోవాలి జాతీయ పశు వైద్యుల నివారణ భాగంగా గునుకుల కొండాపూర్ గుండ్లపల్లి విజిట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కరీంనగర్ డివి హెచ్ఓ డాక్టర్ లింగారెడ్డి డాక్టర్ సురేందర్ వీఎస్ కె విజయభాస్కర్ ఎల్ఎస్ఎ డైరీ ఫార్ సందర్శించడం పాడి రైతుల దగ్గరికి వెళ్లి వాళ్ళ సమస్యలు టీకాలు వేయించుకోవాలని పాడి రైతులు దేశానికి వెన్నుముకని లింగారెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో జాగిరి శ్రీనివాస్ గౌడ్ వి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు

# అందెశ్రీ మృతితో రేబర్తిలో విషాదఛాయలు

**- తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్న గ్రామస్థులు**

**సిద్దిపేట,నవంబర్10( వెలుతురు):**

తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రజా కవి, గాయకుడు డాక్టర్ అందెశ్రీ గుండెపోటుతో సోమవారం మృతి చెందాడు. అందెశ్రీ((64)) మృతితో ఆయన స్వగ్రామమైన సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రేబర్తి గ్రామానికి చెందిన అందె బొడ్డయ్య, ఎల్లమ్మ దంపతులకు ముగ్గురు సంతానం ఇద్దరు కుమారులు, ఒక కూతురు, వీరిలో ఒకరు అందె ఎల్లయ్య. చిన్ననాటి నుండి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాడు. తన తండ్రి బుడ్డయ్య గ్రామానికి చెందిన జక్కిరెడ్డి మల్లారెడ్డికి పశువుల కాపరిగా జీతం ఉంచాడు. అక్కడ నుండి అదే గ్రామానికి చెందిన ఎండీ మునీర్ వద్ద కూడా అందెశ్రీ పశువుల కాపరిగా జీతం ఉన్నాడు. జీతం చేస్తూనే మేస్త్రి పని నేర్చుకొని నిజామాబాద్ జిల్లాకు వలస కూలిగా వెళ్లి అక్కడ పనిచేశాడు. 1980 సంవత్సరంలో తిరిగి రేబర్తి గ్రామానికి వచ్చి అక్కడనుండి చేర్యాల ప్రాంతానికి మేస్త్రి పని చేశాడు. నాడు వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ చేర్యాలలో పాటలు, సాహిత్య పోటీలు నిర్వహించడంతో ఆ పోటీలలో మొట్టమొదటగా పాల్గొని మొదటి బహుమతి పొందాడు. 1987లో రేబర్తి సొసైటీ డైరెక్టర్‌గా గెలుపొందాడు. చేర్యాల మండలం బండపల్లి గ్రామానికి చెందిన మల్లవ్వ తో వివాహం జరిగింది. వీరికి నలుగురు సంతానం. ముగ్గురు కుమార్తెలు. ఒక కుమారుడు ఉన్నాడు. అప్పటి నుండి పాటలు రాస్తూ హైదరాబాద్‌కు కుటుంబంతో తరలి వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. శృంగేరి మఠానికి సంబంధించిన స్వామి శంకర్ మహారాజ్ ఇతను పాడుతుండగా విని ఇతడిని చేరదీసాడు. నాటి నుంచి నేటి వరకు ఆయన కలం నుంచి సమాజాన్ని మేలుకొల్పే ఎన్నో గేయాలు వెలువడ్డాయి. తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ పాటలు ఉద్యమాన్ని ఉర్రూలూగించాయి. సినీ నటుడు నారాయణ మూర్తి ద్వారా వచ్చిన విప్లవాత్మక సినిమాల విజయం వెనుక ఈ పాటలున్నాయి. తెలంగాణ, ప్రకృతి లాంటి అంశాలపై గేయరచన చేసారు. అందెశ్రీ మృతితో రేబర్తిలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని స్థానికులు కంటతడి పెట్టుకున్నారు.

## అందెశ్రీ మృతికి పవన్ కళ్యాణ్ సంతాపం

**అమరావతి,నవంబర్10( వెలుతురు):**

ప్రముఖ తెలుగు సాహితీవేత్త, గేయ రచయిత అందెశ్రీ మరణం బాధాకరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం' రచించి తెలంగాణ చరిత్రలో ఆయన చిరస్మరణీయంగా నిలిచారని కొనియాడారు. అందెశ్రీ మృతి పట్ల తీవ్ర సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అందెశ్రీ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అందెశ్రీ హఠాన్మరణం దిగ్భ్రాంతి కలిగించిందని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఆయన రచనా ప్రస్థానం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొంటుం దని తెలిపారు. గొర్రెల కాపరిగా, భవన నిర్మాణ కూలీగా జీవితం మొదలుపెట్టి అక్షర యాత్ర చేశారని అన్నారు. తెలంగాణ జానపదాలపై, మాండలికంపై పట్టు కలిగిన రచయిత ఆయన అని కొనియాడారు. పలు సినీ గీతాలు రచించారని.. 'మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు?' గీతం వింటే సమాజాన్ని అందెశ్రీ ఎంతగా చదివారో అర్థమవుతుందని అన్నారు.

# అందెశ్రీ మృతి పట్ల పలువురు సంతాపం

**- సాహితీ లోకానికి తీరని లోటని వెల్లడి**

**హైదరాబాద్,నవంబర్10( వెలుతురు):**

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతిపట్ల సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన అకాల మరణం బాధాకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అందెశ్రీ అకాల మరణం పట్ల మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సంతాపం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రచయిత మృతి చాలా బాధాకరమన్నారు. తెలంగాణ సాహితీ లోకానికి, రాష్ట్రానికి తీరని లోటన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. అందెశ్రీ అకాల మరణం పట్ల మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణంపై ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కవిగా మహోన్నతమైన పాత్రను నిర్వర్తించారు. అంతేకాకుండా తెలంగాణ ధూంధాం కార్యక్రమ రూపశిల్పిగా తెలంగాణ 10 జిల్లాల్లోని ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని కలిగించారు. 2014లో తెలంగాణ ప్రభుత్వం భారత అత్యున్నత పురస్కారానికి అందెశ్రీని ప్రతిపాదించింది. 'మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు', తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'ను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరనిలోటన్నారు. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అందెశ్రీ మృతి పట్ల ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంతాపం వ్యక్తం చేశారు. సాహితీ వనంలో మహా వటవృక్షం కూలిందన్నారు. అందెశ్రీ మరణం పట్ల మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, కొండ సురేఖ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కేంద్ర మంత్రి బండి సంజయ్, టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌండ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ హఠాన్మరణం పట్ల మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి ఇది ఎప్పటికీ పూడ్చలేని లోటన్నారు. మలిదశ ఉద్యమ కెరటమై, రాష్ట్ర సాధన ఆకాంక్షను కోట్లాది ప్రజలు గుండెల్లో బలంగా నిలిపిన చారిత్రక గీతాన్ని అందించారని చెప్పారు. ఆయన కలం నుంచి జాలువారిన ప్రతి పదం తెలంగాణ చరిత్రకు నిలువెత్తు సాక్ష్యమన్నారు. ఆయన సాహితీ సంపద, జయ జయహే తెలంగాణ గీతం ఉన్నంత వరకు అందెశ్రీ మన గెండెల్లో చిరస్మరణీయంగా ఉండి పోతారని చెప్పారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# విశాఖ సిఐఐ సదస్సుపై కేబినేట్‌లో చర్చ

- 14న తొలిరోజు ఓపెనింగ్ ప్లీనరీతో సదస్సు ప్రారంభం
- 9 లక్షల 76 వేల 248 కోట్లు పెట్టుబడులు వస్తాయని అంచనా




**అమరావతి,నవంబర్10( వెలుతురు):**

విశాఖలో ఈనెల 14, 15 తేదీలలో జరిగే 30వ పార్టనర్ షిప్ సమ్మిట్‌కు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేస్తోంది. పార్టనర్ షిప్ సమ్మిట్‌పై సోమవారంఏపీ కేబినెట్ సమావేశంలో చర్చించారు. ఈనెల 14న తొలిరోజు ఓపెనింగ్ ప్లీనరీతో సదస్సు ప్రారంభం కానుంది. తీవ్రమైన ప్రతికూల పరిస్థితులు, ఆర్థిక మందగమనం ఉన్నప్పటికీ భారత్ 65 శాతం వృద్ధి రేటును సాధించిన అంశంపై ఓపెనింగ్ ప్లీనరీలో చర్చ జరుగనుంది. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో కేంద్రం ప్రభుత్వం నుంచి మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, అశ్వినీ వైష్ణవ్, అన్నపూర్ణాదేవి, జితేంద్ర సింగ్‌లు హాజరుకానున్నారు. అలాగే ఈ సదస్సుకు 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన 8 మంది స్పీకర్‌లు ఈ సదస్సులో పాల్గొంటారు. పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ఒక ప్లీనరీ సెషన్, సీఐఐ ద్వారా జరిగే టెక్నికల్ సెషన్లు 27, రాష్ట్ర స్థాయిలో సీఐఐతో కలిసి సంయుక్తంగా 11 సెషన్‌లు జరుగనున్నాయి. దేశీయ అంశాలతో 5 సెషన్‌లు, ఒక వీడ్కోలు సెషన్‌లతో సదస్సుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సదస్సు ద్వారా 9 లక్షల 76 వేల 248 కోట్లు పెట్టుబడులు వస్తాయని అంచనా వేయగా.. దాదాపు 7 లక్షల 48వేల 427 మందికి ఉద్యోగావకాశాలు లభించే అవకాశం ఉంది. ఈ సదస్సులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 30 ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, 82 ప్రాజెక్టులకు శంఖుస్థాపనకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

# దేవాలయాల్లో తొక్కిసలాట ఘటనలపై చర్చ

- భవిష్యత్ ప్రమాదాల నివారణకు కేబినేట్ సబ్‌కమిటీ

**అమరావతి,నవంబర్10( వెలుతురు):**

రాష్ట్రంలోని దేవాలయాల్లో తొక్కిసలాట ఘటనల నివారణపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి సారించింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కేబినేట్ భేటీలో ఇటీవలి తొక్కిసలాట ఘటనపై చర్చి, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరక్కుండా చర్యలకు ఉపక్రమించింది. దేవాలయాల్లో తొక్కిసలాటల నివారణ, భద్రతా చర్యల పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన ఈ ఉపసంఘం, క్రమం తప్పకుండా పరిస్థితులను సమీక్షించి సూచనలు ఇవ్వనుంది. ప్రత్యేకంగా, 2019–24 మధ్యలో దేవాలయాలపై జరిగిన దాడులు, వాటిపై తీసుకున్న చర్యలపై పర్యవేక్షణ చేయాలని ఆదేశం ఈ నేపథ్యంలో ముగ్గురు మంత్రులతో కూడిన ఉపసంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, హోం మంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సభ్యులుగా ఉన్నారు. దేవాలయాల భద్రత, పర్యవేక్షణ, అవసరమైన చర్యలపై ఈ ఉపసంఘం సమగ్రంగా నివేదిక ఇవ్వనుంది. ఉపసంఘం సూచనల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖకు ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు.

# వందేమాతర నినాదం ఒక శక్తి

- నాలుగు దశల్లో వందేమాతరం ఉత్సవాలు
- సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి



**అమరావతి,నవంబర్10( వెలుతురు):**

ప్రతి భారతీయుడు అనునిత్యం గుర్తుపెట్టుకోవాల్సిన గేయం వందేమాతర గేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. భారత జాతీయ గేయమైన వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సీఎం మాట్లాడారు. వందేమాతర నినాదం ఒక శక్తి, పోరాటం, తలవంచని పౌరుషం, తిరుగులేని దేశభక్తి, స్వతంత్ర ఉద్యమాన్ని మలుపు తిప్పిన గేయమని కొనియాడారు. కులాలకు మతాలకు అతీతంగా వందేమాతర గేయం ఉంటుందని చెప్పారు. ఏడాది పాటు వందేమాతర ఉత్సవాలు నిర్వహించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని గుర్తుచేశారు. ప్రధాని పిలుపులో భాగంగా నాలుగు దశలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. ప్రతి భారతీయుడు అనునిత్యం గుర్తుపెట్టుకోవాల్సిన గేయం వందేమాతరం అని సీఎం పిలుపునిచ్చారు. వందేమాతరం అందరిలో దేశభక్తిని రగిలించిందని చెప్పారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా దేశాన్ని ప్రధానమంత్రి ముందు తీసుకెళ్తు న్నారని అన్నారు. చాలా దేశాల్లో సమర్థవంతమైన నాయకులు లేరని.. 2047వ సంవత్సరానికి భారతదేశం లో అన్నీ నెంబర్ వన్ స్థానంలో ఉంచేందుకు ప్రధాని ప్రయత్నిస్తున్నారని చెప్పారు. భారతదేశానికి ఆంధ్రప్రదేశ్ ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ గా తయారవుతుందన్నారు. 78 సంవత్సరాల్లో భారతదేశ శక్తి ఏమిటో ప్రపంచానికి చెప్పామన్నారు. అన్ని రంగాల్లో భారతదేశం ముందే ఉంటుందని కొనియాడారు. ఒకప్పుడు వందేమాతరం గేయం భారతదేశానికి స్వతంత్రం రావటానికి స్ఫూర్తినిచ్చిందని.. భారతదేశం నెంబర్ వన్ దేశంగా నిలబడటానికి వందేమాతరం ఒక టానిక్‌గా పనిచేస్తుందన్నారు.

# కడపలో చైతన్య స్కూల్ వద్ద ఉద్రిక్తత

- 9వ తరగతి విద్యార్థి ఆత్మహత్య

**కడప,నవంబర్10( వెలుతురు):**

కడప చైతన్య స్కూల్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. హాస్టల్ గదిలో 9వ తరగతి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. అయితే, తల్లిదండ్రులు మాత్రం.. తమ బిడ్డ మరణానికి స్కూల్ యాజమాన్యమే కారణమంటూ ఆందోళన చేపట్టారు. మార్చురీలో ఉన్న బాలిక మృతదేహాన్ని స్కూల్ వద్దకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న పోలీసులు బాలిక తల్లిదండ్రులు, బంధువులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బాధితులు రోడ్డుపైనే ధర్నా చేపట్టారు.మరోవైపు విద్యార్థిని మృతిపై విచారణ చేసేందుకు వెళ్లిన డీఈవో వెళ్లారు. డీఈవో వెళ్లినా యాజమాన్యం స్కూల్ గేట్ తాళం తీయలేదు. దాదాపు అరగంట సేపు స్కూల్ గేటు వద్ద డీఈవో వేచి ఉన్నారు. అయినప్పటికీ స్కూల్ యాజమాన్యం స్పందించకపోవడంపై డీఈవో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దేవుడిని అడ్డంపెట్టుకుని నీచ రాజకీయాలు

- తిరుమల శ్రీవారి లడ్డూ విషయంలో అసత్యాలు
- చంద్రబాబు, లోకేశ్ తీరు దారుణమన్న అంబటి

**అమరావతి,నవంబర్10( వెలుతురు):**

వైఎస్సార్‌సీపీ నేతలను వేధించడమే ఏకైక అజెండాతో చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తోందని వైకాపా నేత, మాజీమంత్÷–రి అంబటి రాంబాబు మండిపడ్డారు. ఏడాదిన్నర కాలంలో అనేక నిదర్శనాలున్నాయి.సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నీచరాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయాలను , దైవాన్ని అడ్డుపెట్టుకుని ఘోరమైన తప్పిదాలు చేస్తున్న చంద్రబాబును ఆ దేవుడు కూడా క్షమించడని అన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీపై నిందలు వేయడానికి తన ఎల్లో మీడియాను వాడుకుంటారు. వైఎస్సార్‌సీపీ నేతలపై కక్ష తీర్చుకునేందుకు ముందుగా కొన్ని కథనాలను రాయిస్తారు. ఏదో జరిగిపోతుందనే భావన ప్రజలకు కలిగేలా చేస్తారు. ఆ తర్వాత ఏదో పెద్ద నేరం చేసేశారని నమ్మించడానికి దర్యాప్తు కోసం సిట్‌ను ఏర్పాటు చేస్తారు.చంద్రబాబు మోచేతి నీళ్లు తాగే ఐపీఎస్ అధికారులతో సిట్ వేసి విచారణ చేయిస్తారు. ఎవరో ఒకరిని తీసుకొచ్చి బలవంతంగా వారితో వైఎస్సార్‌సీపీ నేతల పేర్లు చెప్పిస్తారు. బెదిరించి వైఎస్సార్‌సీపీ నేతల పేర్లు చెప్పిస్తారు.లేదంటే భౌతికంగా దాడి చేసి చెప్పిస్తారు. బలవంతంగా పేర్లు చెప్పించడం .. వైఎస్సార్‌సీపీ నేతలపై కేసులు పెట్టడమే చంద్రబాబు ప్రభుత్వం పని. దేవుడిని సైతం తన స్వార్థ రాజకీయాలకు వాడుకునే నీచమైన స్థితికి చంద్రబాబు దిగజారిపోయారు. చంద్రబాబు రాజకీయ కక్షలకు తిరుపతి



వెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని అడ్డుపెట్టుకుంటున్నారు. టిటిడిని అడ్డు పెట్టుకుని వైఎస్సార్‌సీపీ, వైఎస్ జగన్‌పై బురదజల్లుతున్నారు. పరమ పవిత్రమైన తిరుపతి లడ్డూని కల్తీ అయ్యిందని చంద్రబాబు దుర్మార్గంగా ప్రచారం చేశారు. జగన్‌పై బురద చల్లడానికే చంద్రబాబు ఇలాంటి తప్పుడు ప్రచారం చేశారు. పవిత్రమైన లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందంటూ అసత్య ప్రచారం చేశారు.సీబీఐ విచారణ జరిపించాలని మాజీ టీటీడీ ఛైర్మన్ వై.సుబ్బారెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు.కోర్టు సీబీఐ ఆధ్వర్యంలో సిట్ ద్వారా విచారణ చేయించాలని చెప్పింది. దేవుడిని సైతం రాజకీయాలకు వాడుకోవద్దని చంద్రబాబుకు చురకలు అంటించింది. కోర్టుకు వెళ్లినందుకు వైవీ సుబ్బారెడ్డిపై కక్ష తీర్చుకునేందుకు వరుస కథనాలు రాయించారు. చిన్న అప్పన్న అనే వ్యక్తిని జూన్ 6వ తేదీన సిట్ విచారించింది. వైఎస్సార్‌సీపీ నేతల పేర్లు చెప్పాలని చిన్న అప్పన్నపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చారు. ఏపీలో ఏదైనా పెద్ద ఇష్యూ జరగగానే లడ్డూ వ్యవహారాన్ని తెరపైకి తెస్తారు.నెయ్యిలో కల్తీ ఉందని ఇంత వరకూ నిరూపించలేకపోయారు. లడ్డూ ప్రసాదాన్ని ఇప్పటి వరకూ ఎక్కడికీ టెస్టుకు పంపించనే లేదు. కానీ లడ్డూ కల్తీ అయిపోయిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. చిన్న అప్పన్న 2018 వరకూ వైవి.సుబ్బారెడ్డి వద్ద పీఏగా పనిచేశారు. అంతకంటే ముందు వేమిరెడ్డి ప్రతాప్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి వద్ద కూడా పనిచేశారు. చంద్రబాబు టా÷–గ్గ్÷ట్ వైవీ సుబ్బారెడ్డి కాబట్టి వేరే నేతల పేర్లు బయటికి రావు. ఇప్పటి మంత్రి పార్థసారథి గతంలో టీటీడీ పర్చేజింగ్ కమిటీలో ఉన్నారు. వైవీ సుబ్బారెడ్డి వైఎస్సార్‌సీపీ నేత కాబట్టి ఆయన్ని టా÷–గ్గ్÷ట్ చేశారు.2014–19 మధ్య చంద్రబాబు హయాంలో నెయ్యి ఖరీదు 276 రూపాయలు మాత్రమే. ఏదో ఒక విధంగా దైవాన్ని అడ్డు పెట్టుకుని వైఎస్సార్‌సీపీ, జగన్‌పై బురదజల్లడమే చంద్రబాబు పని. మా పార్టీ నుంచి ప్రజలను దూరం చేయాలన్నదే చంద్రబాబు, లోకేష్ ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబు,లోకేష్ చేస్తున్నది చాలా నీచమైన రాజకీయం అని విమర్శలు గుప్పించారు. దేవాలయాలను, దైవాన్ని అడ్డుపెట్టుకుని ఘోరమైన తప్పిదాలు చేస్తున్న చంద్రబాబును దేవుడు కూడా క్షమించడు. ఎవరిపై కక్ష తీర్చుకుందాం..ఎవరిని లోపల వేద్దామనేదే చంద్రబాబు ఆలోచన .చంద్రబాబు,లోకేష్ వైఎస్సార్‌సీపీపై కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితువు పలికారు.

# ఎపికి పెట్టుబడులు రాకుండా వైసిపి కుట్రలు

- సిఐఐ సదస్సు జరిగే సమయంలో ర్యాలీలా
- జగన్ తీరుపై మండిపడ్డ ఎంపి శ్రీభరత్

**విశాఖపట్నం,నవంబర్10( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు రావడం వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఆయన అనుచరులకు నచ్చడం లేదని తెలుగుదేశం విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ ఆరోపణలు చేశారు. ఏపీ అభివృద్ధి చెందడం వైసీపీకి ఇష్టం లేదని ధ్వజమెత్తారు. అభివృద్ధి అంటే వైసీపీ నేతలకు తెలియదని ఆక్షేపించారు. ఏపీ విధ్వంసం, నాశనం చేయడంలో వైసీపీ నేతలు పీహెచ్‌డీ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు ఎంపీ శ్రీభరత్. ప్రపంచస్థాయి పెట్టుబడుల సదస్సు జరుగుతున్న సమయంలో వైసీపీ ర్యాలీలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఏపీకి మంచి చేయాలని చూస్తే తమ ప్రభుత్వాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. పిల్లల భవిష్యత్తు ముఖ్యమా.. స్వార్థ ప్రయోజనాలు ముఖ్యమా.. అన్నది ప్రజలు ఆలోచించాలని సూచించారు. చట్టం అందరికీ ఒకేలా వర్తిస్తుందని హెచ్చరించారు. వైసీపీ నేతలు ర్యాలీలు చేయాలనుకుంటే మరో సమయంలో చేసుకోవాలని సూచించారు. ర్యాలీల పేరుతో డైవర్ట్ చేద్దామని.. విశాఖకు చెడ్డ పేరు తెద్దామని చూస్తే ప్రభుత్వం తరఫున ముందుకెళ్తామని హెచ్చరించారు.పేదలను పూర్తి పేదరికంలోనే ఉంచాలనేది వైసీపీ సిద్ధాంతమని విమర్శించారు. జగన్ హయాంలో పేదలకు మేలు చేసే పథకాలు తీసేశారని మండిపడ్డారు. పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన సంస్థలను తిరిగి పంపించేశారని ఆక్షేపించారు. వైసీపీ చేసే పనులకు, మాట్లాడే మాటలకు నిబద్ధత లేదని.. అది ప్రజలకు కూడా తెలుసునని చెప్పుకొచ్చారు. సోమవారం విశాఖపట్నంలో ఎంపీ శ్రీభరత్ పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా విశాఖపట్నంలో యూనిటీ మార్చ్ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్ పాల్గొని మాట్లాడారు. ఈనెల 12వ తేదీన వైజాగ్ బీచ్‌రోడ్డులో, 17వ తేదీన గాజువాకలో యూనిటీ మార్చ్ జరుగుతోందని తెలిపారు. అందరినీ భాగస్వామ్యం చేసి పటేల్ స్ఫూర్తిని భావితరాలకు అందిస్తామని చెప్పుకొచ్చారు. ఈనెల 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో భాగస్వామ్య సదస్సు



జరుగనుందని తెలిపారు. ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పినా వైసీపీ నేతల్లో మార్పు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. రుషికొండ ప్యాలస్ కోసం ఖర్చు చేసిన డబ్బులు.. ఉత్తరాంధ్రలో మెడికల్ కాలేజీలకు పెట్టి ఉంటే పూర్తి అయ్యేవని వివరించారు. వైసీపీలో వ్యక్తిగతంగా తప్పులు చేసిన వాళ్లు సమాజంలో చాలా మంది ఉంటారని విమర్శించారు ఎంపీ శ్రీభరత్.ల్గ÷సీపీ నేతలు ఎవరూ తప్పు చేసినా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వార్నింగ్ ఇచ్చారు. వైసీపీలో అసభ్యంగా విమర్శించిన నేతలకి నామినేటెడ్ పదవి.. హత్య చేసిన వారికి మంత్రి పదవి ఇచ్చారని సెటైర్లు గుప్పించారు. గంజాయి కేసులో ఉన్నవారిని జైలుకెళ్లి పరామర్శించిన ఘనత జగన్‌కే దక్కుతోందని ఎద్దేవా చేశారు. ప్రపంచస్థాయిలో ఆంధ్రప్రదేశ్‌ను తీసుకెళ్లే ప్రయత్నం తాము చేస్తున్నామని వివరించారు ఎంపీ శ్రీభరత్. ÷శాఖలో జరిగే సమ్మిట్‌లో 410కి పైగా ఎంఓయూలు, రూ.9.8లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలపై సంతకాలు జ ర ు గ బో త ు న్నా య ు ని ఉద్ఘాటించారు. విశాఖ సమ్మిట్ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. పెట్టుబడులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తోందని నొక్కిచెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చిన 17 నెలల్లోనే మంత్రివర్గం రూ. 9 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపిందని గుర్తుచేశారు. వైజాగ్‌కు రానున్న పరిశ్రమలకు త్వరలోనే శంకుస్థాపనలు ఉంటాయని వివరించారు. పెట్టుబడులని ఆహ్వానించడం.. సాధ్యమైనంత త్వరగా ఆయా కంపెనీల గ్రౌండ్ వర్క్ చేసి.. వాటిని త్వరగా ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు.

# రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు

- క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ ఆమోదం
- కంప్యూటింగ్ విడిభాగాల సంస్థలకు కేంద్రంగా రాష్ట్రం
- విశాఖలో రహేజా సంస్థ పరిశ్రమ ఏర్పాటుకు ఆమోదం
- పలు పారిశ్రామిక సంస్థలకు భూ కేటాయింపులు
- కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి

**అమరావతి,నవంబర్10( వెలుతురు):**

రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశమైంది. దాదాపు మూడున్నర గంటల పాటు సాగిన ఈ భేటీలో.. సుమారు అజెండాలోని 70 అంశాలపై చర్చించారు. అనంతరం క్యాబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. క్వాంటం కంప్యూటింగ్ సంస్థలు, నిపుణులు, క్వాంటం కంప్యూటింగ్ విడిభాగాల సంస్థలకు ఏపీ కేంద్రంగా మారు తోందన్నారు. ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించడమే క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్ లక్ష్యమన్నారు.




5 వేల మంది నిపుణులు, స్టార్టప్‌లు రాష్ట్రానికి వస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా విశాఖలో రహేజా సంస్థ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.విశాఖ జిల్లా కాపులుప్పాడలో పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. తిరుపతి, ఓర్వకల్లులో పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. డెడికేటెడ్ డ్రోన్ ఇండస్ట్రీస్ ఏర్పాటుకు ఓర్వకల్లులో 50 ఎకరాల కేటాయింపు చేశారు. నెల్లూరులో ఫైబర్ సిమెంట్ ప్లాంటు కోసం బిర్లా గ్రూప్‌నకు భూమి కేటాయింపునకు కేబినేట్ ఆమోదించింది. ఓర్వకల్లులో సిగాచి ఇండస్ట్రియల్ లిమిటెడ్ సింథటిక్ ఆర్గానిక్ ప్లాంట్‌కు 100 ఎకరాల కేటాయింపు చేశారు. అనకాపల్లి జిల్లాలో డోస్కో ఇండియా లిమిటెడ్‌కు 150 ఎకరాల కేటాయింపునకు అనుమతి ఇచ్చింది. కృష్ణా జిల్లా బాపులపాడులో 40 ఎకరాల్లో వేద ఇన్నోవేషన్ పార్కు ఏర్పాటు కానుంది. అనంతపురంలో టీఎంటీ బార్ ప్లాంట్‌కు 300 ఎకరాలకుపైగా కేటాయింపునకు ఆమోదం దక్కింది. రాష్ట్రంలో డిజిటల్ అనుసంధాన స్పేర్ వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. ప్రతి మండలంలో 20–30 వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసేవారికి ప్రభుత్వ ఆర్థిక సాయం అందించనుంది. విశాఖలో ఐటీ సంస్థల ఏర్పాటు ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చింది. విశాఖలో రియాల్టీ లిమిటెడ్ ఐటీ పార్కు ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

## రాష్ట్రంలోని పేదలందరికీ గృహ సదుపాయం

- అర్హుల జాబితాను ర ఊపొందించాలి
- డిప్యూటి సిఎం పవన్ చర్యలకు సిఎం అభినందన

**అమరావతి,నవంబర్10( వెలుతురు):**

రాష్ట్రంలోని పేదలందరికీ గృహ సదుపాయం కల్పించే విషయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. నివాస స్థలం లేని వారందరి అర్హుల జాబితా రూపొందించి అందరికీ హౌస్ సైట్స్ దక్కేలా చూడాలన్నారు. సంవత్సరంలోగా నివాస స్థలం లేని వారికి లబ్ది చేకూరేలా ప్రభుత్వ చర్యలు ఉండాలని సూచించారు. ప్రభుత్వం చేసే మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు కూడా బాధ్యత తీసుకునేలా ఇన్చార్జ్ మంత్రులు చొరవ చూపాలని సీఎం దిశానిర్దేశర చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం విషయంలో జాప్యం తగదని అన్నారు. త్వరితగతిన సమస్యల పరిష్కారానికి సరైన విధానం రూపొందించాలని సూచించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సోమవారం మంత్రివర్గ సమావేశంలో పలు అంశాలపై మంత్రులతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు సీఎం చంద్రబాబు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులపై మంత్రులకు దిశానిర్దేశర చేశారు. వైజాగ్ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ ద్వారా యువతకు మనం ఏం చేస్తున్నామో తెలియజేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. పాఠశాలల్లో వాళ్లకు ఎవరికైన ఆసక్తి ఉంటే వాళ్ళు ఈ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ చూసే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకోసం మంత్రులు పనిచేయాలన్నారు. పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు ఉప రాష్ట్రపతి వస్తున్నారని.. పుట్టపర్తిని ఆధ్యాత్మిక కేంద్రంగా చేయాలని సూచించారు. ఈ సమ్మిట్‌కు ప్రెసిడెంట్, ప్రధాని, వైస్ ప్రెసిడెంట్, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, చాలామంది వస్తున్నారని చెప్పారు. కూటమి ఎమ్మెల్యేలు ఎవరైనా తప్పు చేస్తుంటే.. ఇన్‌చార్జి మంత్రులు జోక్యం చేసుకుని సరిచేయాలని దిశానిర్దేశర చేశారు. విషయాన్ని కూటమి ఎమ్మెల్యేలకు మంత్రులే వివరంగా చెప్పాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు. రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు ఎజెండాగా పెట్టుకుని ఇంచార్జి మంత్రులు పరిష్కారం చేయాలని ఆదేశించారు. అనంతపురంలో రెవెన్యూ సమస్యలను రెవెన్యూ అధికారులందరూ కూర్చోబెట్టి పరిష్కారం చేశారని గుర్తు చేశారు. అనేక వివాదాలకు సంబంధించి రెండు పార్టీలు రాజీ పడినప్పటికీ కొంతమంది ప్రజాప్రతినిధులు ఒప్పుకోవడం లేదన్నారు. మంత్రులు ఈ విషయమై ఎమ్మెల్యేలందరికీ గట్టిగా చెప్పాలని అన్నారు. ఎర్ర చందనం విషయంలో పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన ఆక్రమణలను తాను హెలికాప్టర్ నుంచి వీడియో తీశానని చెప్పారు. త్వరలోనే ఈ వీడియో రిలీజ్ చేస్తానని తెలిపారు. దీంతో పవన్ చొరవను సిఎం చంద్రబాబు అభినందించారు.

# ఓటర్ జాబితా స్పెషల్ రివిజన్

- ఇదో సూపర్ ఎమర్జెన్సీ లాంటిదే
- మరోమారు మండిపడ్డ మమతా బెనర్జీ



**కోల్‌కతా,నవంబర్10( వెలుతురు):**

ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి విరుచుకుపడ్డారు. కేంద్రం, ఎన్నికల కమిషన్‌పై విమర్శలు గుప్పించారు. డీమోనిటైజేషన్, ఎస్ఐఆర్ డ్రైవ్‌ను ఒకేగాట కడుతూ మొదటిది 'నోట్‌బందీ' అయితే, రెండవది 'ఓట్‌బందీ' అని అన్నారు. సిలిగురిలో సోమవారంనాడు మీడియాతో మాట్లాడుతూ సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలకు కొద్దిరోజుల ముందు ఎస్ఐఆర్ డ్రైవ్ చేపట్టాల్సిన అవసరం ఏముందని మమతా బెనర్జీ ప్రశ్నించారు. ఈ చర్యను సూపర్ ఎమర్జెన్సీతో ఆమె పోల్చారు. ఎస్ఐఆర్ పక్రియను ఉపసంహరించుకోవాల్సిందిగా ఈసీని కోరారు. ఎస్ఐఆర్‌ను విమర్శించినందుకు బీజేపీ తనను జైలుకు పంపినా, గొంతు కోసినా ప్రజల ఓటు హక్కులను మాత్రం ఊడలాక్కోలేరని అన్నారు. ఎస్ఐఆర్ పేరుతో ప్రజలను బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం వేధిస్తోంది. నోట్లరద్దు ఎలాటిందో ఓట్‌బందీ కూడా అలాంటిదే. ఎన్నికలకు ముందు ఇంత హడావిడిగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎందుకో నాకు అర్ధం కావడం లేదు. ఈసీ తక్షణం ఈ పక్రియను ఆపేయాలి. ఓటర్ల జాబితా రివిజన్ అనేది రెండు మూడు నెలల్లో పూర్తయ్యేది కాదు, బలవంతంగా దీన్ని నిర్వహిస్తున్నారు' అని మమత ఆక్షేపణ తెలిపారు. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో గత వారంలో ఎస్ఐఆర్ డ్రైవ్ మొదలైంది. డిసెంబర్ 9 నాటికి ముసాయిదా ఎన్నికల జాబితాను విడుదల చేస్తామని, ఫిబ్రవరి 7న తుది జాబితాను పబ్లిష్ చేస్తామని ఎన్నికల సంఘం తెలిపింది. రెండో విడత ఎస్ఐఆర్ పక్రియ నిర్వహిస్తున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అండమాన్ నికోబార్ ఐలాండ్స్, లక్షద్వీప్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ ఉన్నాయి. తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమబెంగాల్‌లో 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. అదే ఏడాది ఎన్నికలు జరగాల్సిన రాష్ట్రాల్లో అసోం కూడా ఉంది.

# తిరుమల ప్రసాదంలో కల్తీ వ్యవహారం

- సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సీబీఐ విచారణ
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి



**అమరావతి,నవంబర్10( వెలుతురు):**

వైసీపీ హయాంలో తిరుమల ప్రసాదంలో జరిగిన కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సీబీఐ విచారణ కొనసాగుతోందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. ధన దాహంతో శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేస్తారా అంటూ కోట్లాదిమంది భక్తులు బాధపడ్డారని చెప్పారు. వైసీపీ హయాంలో టీటీడీ ఛైర్మన్లుగా పనిచేసిన జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు తిరుమల పవిత్రత దెబ్బ తీసి మహాపాపానికి ఒడిగట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో భోలే బాబా డైరీకి సుగంధ ఆయిల్ అండ్ కెమికల్స్ సంస్థ ప్రమాదకర రసాయనాలు సరఫరా చేసి టీటీడీకి నెయ్యి ఇచ్చిందన్నారు. వైసీపీ హయాంలో పామాయిల్ పేరుతో తప్పుడు బిల్లులతో 6.5 లక్షల కిలోల మోనోగ్లిసరైడ్, అసిటిక్ యాసిడ్ ఎస్టర్‌లతో నెయ్యి తయారు చేశారని కొమ్మారెడ్డి మండిపడ్డారు. వైవీ సుబ్బారెడ్డి ఛైర్మన్‌గా ఉన్నప్పుడు భోలే బాబా 68.17 లక్షల కిలోల కల్తీ నెయ్యిని సరఫరా చేసి రూ.251 కోట్లు దోచుకుందని ఆరోపించారు. రసాయనాలతో తయారు చేసిన నెయ్యిని శ్రీవారి ప్రసాదానికి వాడి ఇంకా సమర్థించుకుంటారా? అంటూ ్గ÷ర్ అయ్యారు. 68 లక్షల కిలోల కల్తీ నెయ్యితో తిరుమల ప్రసాదాలను అపవిత్రం చేసి, పారదర్శకంగా ఉన్నామని సిగ్గులేకుండా చెప్పుకుంటారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022లో వైవీ సుబ్బారెడ్డి ఛైర్మన్‌గా ఉన్నప్పుడు నెయ్యిలో పామాయిల్ కలిసినట్టు నివేదికలు వచ్చినా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కల్తీ నెయ్యిలో సుబ్బారెడ్డి ప్రమేయం లేకపోతే, భోలేబాబా డైరెక్టర్ పొమిల్ జైన్‌ను ఎందుకు కలిశారని మండిపడ్డారు. చిన్న అప్పన్నని అడ్డం పెట్టుకుని సుబ్బారెడ్డికి కమిషన్లు ముట్టాయి కాబట్టే కాంట్రాక్టులు కొనసాగించారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో కమిషన్ల కోసం తెలిసి స్వామివారి ప్రసాదాన్ని కల్తీ చేశారని సిట్ రిమాండ్ రిపోర్ట్ తేల్చి చెప్పిందన్నారు. కల్తీ నెయ్యి కేసులో సుబ్బారెడ్డి పాత్ర లేకపోతే, బ్యాంకు ఖాతాలు, లావాదేవీల వివరాలు ఇవ్వమని సిట్ అడిగితే ఎందుకు కోర్టుకు వెళ్లారని ప్రశ్నించారు. ఒక్క లీటర్ కొనుగోలు చేయకుండా ప్రమాదకర రసాయనాలతో చేసిన నెయ్యిని వైసీపీ పెద్దలు రూ.320కి టెండర్ ఫైనల్ చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అనుమానాస్పదంగా రాజ్యలక్ష్మి మృతి

**ఎడ్యుకేషన్ లోన్ తీర్చేందుకు ఫండ్ రెయిజింగ్**

**బాపట్ల,నవంబర్10( వెలుతురు):**

అగ్రరాజ్యం అమెరికాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా కు చెందిన 23 ఏళ్ల విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మరణించిన నేపథ్యంలో స్నేహితులు ఫండ్ రెయింగ్ కార్యక్రమం చేపట్టారు. రాజ్యలక్ష్మి పేరెంట్స్ అమెరికాకు వెళ్లడం కోసం, ఆమె తీసుకున్న ఎడ్యుకేషన్ లోన్ తిరిగి చెల్లించడం కోసం, ఆ తర్వాత ఆమె పేరెంట్స్ బతుకుదెరువు కోసం తాను ఫండ్ రైజ్ చేస్తున్నానని కజిన్ చైతన్య తెలిపారు. టెక్సాస్‌లోని ఓ యూనివర్సిటీలో ఇటీవలే గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి ఉద్యోగాన్వేషణలో ఉన్న యార్లగడ్డ రాజ్యలక్ష్మి నవంబర్ 7న నిద్రలోనే ప్రాణాలు విడిచింది. ఆమె గత రెండు మూడు రోజులుగా దగ్గుతో బాధపడుతున్నదని రాజ్యలక్ష్మి స్నేహితురాళ్లు తెలిపారు. ఈ క్రమంలోనే నవంబర్ 6న రాత్రి నిద్రపోయిన రాజ్యలక్ష్మి 7న ఉదయం అలారం మోగుతున్నా లేవలేదని, తాము వెళ్లి చూసేసరికి చనిపోయి ఉందని చెప్పారు. రెండు మూడు రోజులుగా రాజ్యలక్ష్మి తీవ్రమైన దగ్గు, ఛాతినొప్పితో బాధపడుతున్నదని ఆమె స్నేహితురాళ్లు చెప్పారని అమెరికాలోనే ఉంటున్న ఆమె కజిన్ చైతన్య తెలిపారు. నవంబర్ 6న నిద్రపోయి మరుసటి రోజు లేవలేదని చెప్పారని, తాము వెళ్లి చూసేరికి ఆమె చనిపోయి ఉందని తెలిపారని అన్నారు. ఈ క్రమంలో తామె ఫండ్ రెయింగ్ కోసం స్నేహితుల నుంచి సాయం అర్థిస్తున్నామని తెలిపారు.

# ఢిల్లీ సమీపంలో భారీగా ఆయుధాల స్వాధీనం

- 2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాల స్వాధీనం
- హర్యానాతో కలసి కాశ్మీర్ పోలీసుల ఆపరేషన్
- పలువురు ఉగ్రవాదుల అరెస్ట్..వారిలో నలుగురు డాక్టర్లు



**న్యూఢిల్లీ,నవంబర్10( వెలుతురు):**

దేశ రాజధాని ఢిల్లీ సమీపంలో ఉగ్రవాదులకు సంబంధించిన ఆయుధాలు భారీఎత్తున లభ్యమయ్యాయి. హరియాణాలోని ఫరిదాబాద్‌లో 350 కిలోల అమ్మోనియం నైట్రేట్ సంబంధిత పేలుడు పదార్థాలు, ఒక రైఫిల్ సహా 20 టైమర్లను స్వాధీనం చేసుకున్నట్టు స్థానిక పోలీస్ కమిషనర్ సతేందర్ కుమార్ గుప్తా వెల్లడించారు. ఉగ్రనిరోధక చర్యల్లో జమ్మూకశ్మీర్ పోలీసులు భారీ విజయం సాధించారు. హరియాణా పోలీసులతో కలిసి నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో అంతర్రాష్ట్ర, అంతర్జాతీయ ఉగ్ర మాడ్యూల్ గుట్టురట్టు చేశారు. నిషేధిత జైషే మహమ్మద్, అన్సార్ ఘజ్వత్-ఉల్-హింద్ ఉగ్రసంస్థలతో సంబంధం ఉన్న ఎనిమిది మందిని అరెస్టు చేశారు. ఇందులో ముగ్గురు వైద్యులూ ఉన్నారు. ఈ క్రమంలోనే పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రితోపాటు 2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. జమ్మూకశ్మీర్ పోలీసు ప్రతినిధి వెల్లడించిన వివరాల ప్రకారం..అక్టోబరు 19న శ్రీనగర్‌లోని బన్‌పొరా నౌగామ్ ప్రాంతంలో పోలీసులు, భద్రతాబలగాలను లక్ష్యంగా చేసుకుని.. జైషే మహమ్మద్ పోస్టర్లు వెలిశాయి. ఈ వ్యవహారంపై ఉపా చట్టంతోపాటు ఆయా చట్టాల కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా.. ఉగ్రవాద భావజాలం కలిగిన విద్యార్థులు, ప్రొఫెషనల్స్‌తో కూడిన ఓ ఉగ్రవ్యవస్థ వెలుగుచూసింది. ఈ బృందానికి పాకిస్థాన్, ఇతర దేశాల నుంచి పనిచేస్తున్న హ్యాండ్లర్లతో సంబంధాలున్నాయి. సామాజిక, ధార్మిక కార్యక్రమాల ముసుగులో అవసరమైన నిధులు సేకరించారు. వ్యక్తుల్లో తీవ్రవాద భావజాలాన్ని ప్రేరేపించి ఉగ్రసంస్థల్లో చేర్పించడం, లాజిస్టిక్స్ ఏర్పాటు, ఆయుధాలు, మందుగుండు సామగ్రితోపాటు ఐఈడీల తయారీకి అవసరమైన పదార్థాల సేకరణలో పాల్గొన్నట్లు గుర్తించాం. ఈ కార్యకలాపాల సమన్వయం కోసం నిందితులు ఎన్‌క్రిప్టెడ్ ఛానెళ్లను ఉపయోగించారని పోలీసు ప్రతినిధి వెల్లడించారు. ఉగ్ర పోస్టర్లు అంటించిన డాక్టర్‌ను విచారిస్తే భారీ ఆయుధ డంప్ వెలుగులోకి.. వచ్చింది. అరెస్టైన వైద్యుల్లో జమ్మూకశ్మీర్‌లోని కుల్గాంకు చెందిన డా.ఆదిల్, పుల్వామాకు చెందిన డా.ముజమ్మిల్ అహ్మద్, లఖ్‌నవూకు చెందిన డా.షాహీన్ ఉన్నారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో డా.ముజమ్మిల్ అహ్మద్ అద్దె నివాసంలో పోలీసులు భారీ ఎత్తున పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఇతడు అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయంలో బోధకుడిగా పనిచేస్తున్నాడు. శ్రీనగర్‌లో జైషే మమహ్మద్ పోస్టర్లు వేసిన కేసులోనూ వాంటెడ్‌గా ఉన్నాడు. ఇతడిని అరెస్టు చేసినట్లు అంతకుముందు ఫరీదాబాద్ కమిషనర్ సతేందర్ కుమార్ గుప్తా వెల్లడించారు. మరోవైపు.. షాహీన్ కారులో ఓ ఏకే-47 రైఫిల్ లభ్యమైంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా జమ్మూకశ్మీర్ లోని ఆయా ప్రాంతాలతోపాటు హరియాణాలోని ఫరీదాబాద్, ఉత్తర్‌ప్రదేశ్‌లోని సహారన్‌పుర్‌లో స్థానిక పోలీసులతో కలిసి సోదాలు నిర్వహించాం. ఈ క్రమంలోనే మరికొంతమంది నిందితుల పాత్ర బయటపడింది. వారినీ అరెస్టు చేస్తాం. ఇప్పటివరకు ఓ చైనీస్ స్టార్, బెరెట్టా పిస్టల్స్, ఏకే 56, ఏకే క్రింకోవ్ రైఫిళ్లు, 2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాలు స్వాధీనం చేసుకున్నాం. నిధులకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోందని జమ్మూకశ్మీర్ పోలీసు ప్రతినిధి తెలిపారు. వీటితో పాటు మూడు మ్యాగజైన్లు, పిస్టల్, వాకీటాకీ సెట్‌ను స్వాధీనపరచుకున్నట్టు ఆయన పేర్కొన్నారు. శ్రీనగర్‌లో అక్టోబర్ 27న జైష్-ఎ-మహమ్మద్ ఉగ్రవాద సంస్థకు మద్దతుగా పలు పోస్టర్లు వెలిశాయి. వీటిని కశ్మీర్‌కు చెందిన వైద్యుడు ఆదిల్ అహ్మద్ రాథర్ వేసినట్టు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు పసిగట్టారు. సదరు వ్యక్తి ఉత్తర్ ప్రదేశ్ సహరాన్‌పుర్‌లోని ఓ ఆస్పత్రిలో వైద్యుడిగా సేవలందిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. అతణ్ని గతవారం అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. నిందితుడు గతేడాది అక్టోబర్ ముందువరకూ అనంత్‌నాగ్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో విధులు నిర్వర్తించాడని, అక్కడ అతని లాకర్‌ను తనిఖీ చేయగా ఒక రైఫిల్ దొరికిందని తెలిపారు. అతను ఇచ్చిన సమాచారం ప్రకారమే ఫరిదాబాద్‌లో ఈ రికవరీ జరిగినట్టు వెల్లడించారు. నిందితుడు రాథర్ చెప్పిన ప్రకారం.. ముజామ్మిల్ షకీల్ అనే మరో డాక్టర్ వద్ద కూడా పేలుడు పదార్థాలు, ఆయుధ సామాగ్రి నిల్వ ఉన్నట్టు తేలింది. దీంతో పుల్వామాకు చెందిన షీకల్‌నూ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇతడు ఫరిదాబాద్‌లోని ఆల్-ఫలాహ్ ఆస్పత్రిలో పనిచేస్తున్నాడు. ఈ ఘటనకు సంబంధించి ఓ మహిళా వైద్యురాలి కారులో ఒక రైఫిల్, పిస్టల్ బయటపడ్డాయి. ఆమె మందుగుండు సామాగ్రిని నిల్వచేసేందుకు వినియోగించిన కారును స్వాధీనం చేసుకున్న దర్యాప్తు అధికారులు.. ఆమెపై విచారణ చేపట్టారు.

# ఔషధ తయారీలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలు

- కోల్డ్ రిఫ్ మరణాలతో కేంద్రం అప్రమత్తం
- తయారీ కంపెనీలకు అల్టిమేటమ్

**న్యూఢిల్లీ,నవంబర్10( వెలుతురు):**

జనవరి ఒకటి నాటికి అంతర్జాతీయ ప్రమాణాలు పాటించాలని ఔషధ తయారీ సంస్థలను కేంద్రం ఆదేశించింది.ఔషధ తయారీసంస్థలు.. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా కఠినమైన నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నట్లు నిర్ధరించుకోవాలి. 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల మధ్యప్రదేశ్‌లో 20 మందికి పైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల ఆయా రాష్ట్రల్లో పలువురు చిన్నారులు మృతి చెందిన ఘటన కలకలం సృష్టించిన నేపథ్యంలో సోమవారం ఔషధ తయారీదారులకు కేంద్ర ప్రభుత్వం అల్టిమేటం ఇచ్చింది. లేకపోతే కంపెనీలు మూసుకోవాల్సిందేనని హెచ్చరించింది.ఈ మేరకు సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఆదేశాలు జారీచేసింది. జనవరి ఒకటి నాటికి ఔషధ తయారీసంస్థలు గ్లోబల్ గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్ కు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేసింది. ఈ తేదీలో ఎలాంటి పొడిగింపులు ఉండవని తేల్చిచెప్పింది. భారత్‌లో తయారైన కొన్ని దగ్గుమందుల వల్ల స్వదేశంతో పాటు విదేశాల్లో పిల్లల మరణాలు సంభవించిన సంగతి తెలిసిందే. భారత్ నుంచి ఎగుమతి అయిన ఈ మందుల వల్ల గాంబియా, ఉజ్బెకిస్థాన్, కామెరూన్ వంటి దేశాల్లో చిన్నారులు మృతి చెందిన ఘటనలు వెలుగుచూశాయి.




ప్రభుత్వ నిబంధనల అమలులో నిర్లక్ష్యం, పాత తయారీ విధానాలు అనుసరిస్తోందంటూ భారత్‌పై అంతర్జాతీయంగా ఒత్తిడి వస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం తీవ్రంగా స్పందించింది. ఈ దగ్గు మందును తమిళనాడు లోని కాంచీపురానికి చెందిన శ్రేసన్ ఫార్మా యూనిట్ తయారుచేసింది. మరణాల నేపథ్యంలో ఈ కంపెనీలో తనిఖీ చేయగా.. సిరప్‌లో 48.6 శాతం అత్యంత విషపూరితమైన డైఇథైలిన్ ÷-లగైకాల్ ఉందని తేలినట్లు విచారణాధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. దగ్గుమందు తయారీ విషయంలో సరైన పర్యవేక్షణ లేదని, సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో విషపూరితమైన సిరప్ మార్కెట్లోకి ప్రవేశించిందని, ఆ నిర్లక్ష్యం పిల్లల మరణాలకు దారితీసిందని దర్యాప్తులో భాగంగా గుర్తించారు. సరైన తయారీ పద్ధతులు అవలంబించడం లేదని, 300కు పైగా ఉల్లంఘనలను రికార్డు చేసినట్లు చెప్పారు. శ్రేసన్ ఫార్మా అనుమతులను తమిళనాడు ప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే.

# కర్నాటక సిఎం మార్పుపై ఊహాగానాలు

- మీడియాకు మొహం చాటేసిన సిద్ధరామయ్య

**మైసూరు,నవంబర్10( వెలుతురు):**

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎప్పుడు తన స్వస్థలం మైసూరు వచ్చినా విమానాశ్రయం వద్ద మీడియాతో ముచ్చటించడం ఆనవాయితీ. అయితే తొలిసారి ఆయన సోమవారంనాడు మైసూరు విమానశ్రయం వద్ద మీడియాను కలవకుండానే వెళ్లిపోయారు. కర్ణాటకలో సీఎం మార్పు జరుగనుందనే ఊహాగానాల నేపథ్యంలో సీఎం తొలిసారి మీడియాకు ముఖం చాటేయడం ఆసక్తికరంగా మారింది. సిద్ధరామయ్య మొదటి సారి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఎప్పుడు మైసూరులో అడుగుపెట్టినా విమానాశ్రయం వద్ద మీడియాతో సంభాషించడం పరిపాటి. సీఎం తాజా షెడ్యూల్ ప్రకారం మైసూరులో ఆయన రెండ్రోజుల పర్యటన జరపనున్నారు. మైసూరులోనే రాత్రి బస చేసి మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి బెంగళూరు బయలుదేరుతారు. మీడియాకు ఈ విషయం తెలియజేసిన సమాచార, ప్రజాసంబంధాల శాఖ వారికోసం ఉదయం 9.30 గంటలకు ఒక వాహనం కూడా ఏర్పాటు చేసింది. సీఎం 10.25 గంటలకు విమానాశ్రయానికి చేరుకున్నారు.



అయితే మీడియాతో మాట్లాడకుండానే ఆయన ముందుకు వెళ్లిపోయారు. కర్ణాటకలో సీఎం మార్పు, క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ జరగనుందంటూ కొద్దికాలం వినిపిస్తున్న ఊహాగానాల మధ్య సీఎం చర్య మరోసారి చర్చనీయాంశమైంది. ముందుగా ఇచ్చిన హామీకి అనుగుణంగా పార్టీ ఏ క్షణంలోనైనా తనకు సీఎంగా అవకాశం కల్పిస్తుందని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ భావిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా ఆయన సోమవారంనాడు ఢిల్లీలోనే ఉన్నారు. నవంబర్ 14న బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే కర్ణాటక కాంగ్రెస్‌లోనూ, రాష్ట్ర ప్రభుత్వంలోనూ కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయనే ప్రచారం కూడా బలంగానే ఉంది. ÷ూగా, కర్ణాటకలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా కొనసాగిన రికార్డు దివంగత మాజీ ముఖ్యమంత్రి డి దేవరాజ అర్స్ కు ఉంది. ఆయన సుమారు 7.6 సంవత్సరాలు అంటే 2,792 రోజులు ముఖ్యమంత్రిగా ఉన్నారు. 2026 జనవరి 6వ తేదీ నాటికి సిద్ధరామయ్య ఆ రికార్డును సమం చేసే వీలుంది. సెకెండ్ టర్మ్‌లోనూ ఇదేళ్ల పాటు పూర్తికాలం సీఎంగా కొనసాగాలని సిద్ధరామయ్య పట్టుదలతో ఉన్నారని కాంగ్రెస్ సీనియర్ నేతలు చెబుతున్నారు.

# తిరుమల పరకామణి చోరీ కేసు

- దర్యాప్తు ముమ్మరం చేసిన సిఐడి

**తిరుమల,నవంబర్10( వెలుతురు):**

తిరుమల పరకామణి చోరీ కేసులో అక్రమాలపై సీఐడీ దర్యాప్తు ముమ్మరం చేసింది. హైకోర్టు ఆదేశాలతో సిఐడి దర్యాప్తు చేపట్టింది. ఇప్పటికే సిసి టివి ఫుటేజీని పరిశీలించింది. తాజాగా తిరుపతి పద్మావతి అతిథి గృహంలో అధికారుల విచారణ కొనసాగుతోంది. గతంలో తిరుమల వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో పని చేసిన పోలీసులు ఎస్సై లక్ష్మీరెడ్డి, సీఐ జగన్‌మోహన్ రెడ్డి విచారణకు హాజరయ్యారు. పరకామణి చోరీ సమయంలో తితిదే వీజీవోగా పనిచేసిన గిరిధర్ కూడా విచారణకు వచ్చారు. తిరుమల పరకామణిలో రవికుమార్ అనే వ్యక్తి ఓ మఠం తరఫున పనిచేసేవాడు. ఏళ్లతరబడి గుమస్తాగా ఉంటూ.. విదేశీ కరెన్సీని లెక్కించేవాడు. చాలాకాలంగా విదేశీ కరెన్సీని



పక్కదోవ పట్టించారనే ఆరోపణలు అతనిపై ఉన్నాయి. వైకాపా హయాంలో 2023 ఏప్రిల్ 29న విదేశీ కరెన్సీని లెక్కిస్తూ.. అందులో కొన్ని నోట్లను పంచెలో ప్రత్యేకంగా కుట్టించుకున్న అరల్లో దాచుకున్నాడు. అతని కదలికలపై అనుమానం వచ్చి సిబ్బంది తనిఖీ చేయగా పట్టుబడ్డాడు. దీనిపై అప్పటి ఏవీఎస్వో సతీష్‌కుమార్ ఫిర్యాదు చేయడంతో రవికుమార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆరోజు అతడు 900 డాలర్లు అపహరించగా, అప్పట్లో వాటి విలువ రూ.72 వేలుగా తేల్చారు. అసలు దొరికింది 112 నోట్లని, రికార్డుల్లో తొమ్మిది నోట్లే చూపించారనే ఆరోపణలు వచ్చాయి. ఇలా చాలాకాలంగా పరకామణిలో చేతివాటం చూపించి కాజేసిన సొమ్ముతో రవికుమార్ రూ.కోట్లకు పడగలెత్తాడని ఆరోపణలున్నాయి. ఇది తెలుసుకున్న వైకాపాలోని కొందరు పెద్దలు లోక్‌అదాలత్‌లో కేసును రాజీ చేయించి, అతడి ఆస్తులను కొట్టేసినట్లు చెబుతున్నారు.

# నేడు బీహార్‌లో రెండోదశ ఎన్నికలు

**- 122 స్థానాలకు రెండో దశలో పోలింగ్**

**- అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం**



**పాట్నా,నవంబర్10( వెలుతురు):**
బీహార్‌లో రెండో దశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొదటి దశలో 121 స్థానాల్లో పోలింగ్ జరుగగా.. మిగిలిన 122 స్థానాలకు రెండో దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ దశలో మొత్తం 1302 మంది అభ్యర్థులు తమ భవితవ్యాన్ని పరీక్షించుకోనున్నారు. సుమారుగా 4 కోట్ల మంది ఓటర్లు వారి గెలుపోటములను నిర్ధారించనున్నారు. రెండో దశలో భాగంగా పశ్చిమ చంపారన్, తూర్పు చంపారన్, సీతామర్హి, మధుబని, సుపౌల్, అరేరియా, కిషన్‌గంజ్ తదితర జిల్లాల్లో పోలింగ్ జరుగనుంది. పోలింగ్ నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు చేశారు. మొత్తం 4 లక్షల మంది పోలీసులు, పారా మిలిటరీ బలగాలను ఇందుకు వినియోగించారు. ఇప్పటికే సిబ్బంది పోలింగ్‌కు అవసరమైన సామాగ్రితో సంబంధిత బూత్‌లకు చేరుకున్నారు.తొలి దశలో మాదిరిగా ఈ దిశలో కూడా నితీశ్ సర్కారులోని పలువురు మంత్రులు, ముఖ్య నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకో నున్నారు. ఈ ఎన్నికల్లో మహాగఠ్‌బంధన్, ఎన్డీయే కూటమిల మధ్యనే ప్రధాన పోటీ నెలకొని ఉంది. వీరితోపాటు కొత్తగా ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ, లాలూ యాదవ్ పెద్దకుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ నేతృత్వంలోని జన్‌శక్తి జనతాదళ్ పార్టీ బరిలో నిలిచాయి.

## యూపి స్కూళ్లలో వందేమాతరం తప్పనిసరి

**- పిల్లలకు దేశభక్తి అలవాటు చేయాలన్న యోగి**



**లక్నో,నవంబర్10( వెలుతురు):**
ఉత్తర్ ప్రదేశ్‌లో యోగి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లో ఇకమీదట వందేమాతరం గేయాన్ని తప్పనిసరిగా ఆలపించాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ సోమవారం తెలిపారు. ఈ మేరకు గోరఖ్‌పూర్‌లో 'ఏక్తా యాత్ర పేరిట నిర్వహించిన సామూహిక వందేమాతరం కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు. ఇలా ప్రతీ పాఠశాలలో జాతీయ గేయాన్ని పాడటం ద్వారా.. పిల్లలకు చిన్ననాటి నుంచే దేశభక్తితో పాటు జాతీయ గేయంపై గౌరవభావం వంటివి అలవడతాయన్నారు. వందేమాతరంను వ్యతిరేకించే వారు దేశ ఐక్యత, సమగ్రతను అవమానించినట్టేనని ఈ సందర్భంగా యోగి అన్నారు. దేశంలో నివసించే ప్రతి పౌరుడూ విధేయతగా, ఐక్యత కోసం పనిచేయాలని కాంక్షిస్తున్నట్టు ఆయన చెప్పారు. కులం, ప్రాంతం, భాషల పేరుతో సమాజాన్ని విభజించే వంటి అంశాలను గుర్తించి ఎప్పటికప్పుడు వాటిని వ్యతిరేకించాలని యోగి సూచించారు. ఇలాంటి విభజనలు కొత్త జిన్నాలను సృష్టించే కుట్రలో భాగమని అని ఆయన చెప్పుకొచ్చారు. దేశంలో నూతన జిన్నాలకు తెరలేపకుండా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. భారత స్వాతంత్య ఉద్యమ సమయంలో ఎందరికో స్ఫూర్తి రగిలించిన 'వందేమాతరం' గేయాన్ని 1875 నవంబర్ 7న బంకిం చంద్ర ఛటర్జీ రచించారు. ఇది తొలిసారిగా 'ఆనంద్‌మఠ్' నవలలో ప్రచురితమైంది. ఈ గేయానికి 2025 నవంబర్ 7 నాటికి 150 వసంతాలు పూర్తయ్యాయి. దీనిని ఏడాది పాటు దేశవ్యాప్తంగా ఓ ప్రత్యేక కార్యక్రమంగా నిర్వహించాలని ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పీఎం నరేంద్రమోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. 'వందేమాతరం' అనే పదం ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడం సహా.. నూతన భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుందని మోదీ పేర్కొన్నారు.

## మరో పది కార్పోరేషన్లకు డైరెక్టర్లు

**- ఏపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ**

**అమరావతి,నవంబర్10( వెలుతురు):**
కూటమి ప్రభుత్వం మరో పది కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమించింది. ఒక్కో కార్పొరేషన్‌కు దాదాపు 15 మంది చొప్పున డైరెక్టర్లను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. తెదేపాతోపాటు జనసేన, భాజపా నేతలకు కార్పొరేషన్ డైరెక్టర్లుగా ప్రాధాన్యత ఇచ్చింది. ఏపీ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు, ఎస్సీ కమిషన్, మైనార్టీ కమిషన్, లేబర్ వెల్ఫేర్‌బోర్డు, కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, కోమటి/కళింగ, వైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బోర్డు, దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ, ముదలియర్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్, సగర/ఉప్పర వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం జాబితాను విడుదల చేసింది.

## అనుమానాస్పదంగా రాజ్యలక్ష్మి మృతి

**- ఎడ్యుకేషన్ లోన్ తీర్చేందుకు ఫండ్ రెయిజింగ్**



**బాపట్ల,నవంబర్10( వెలుతురు):**
అగ్రరాజ్యం అమెరికాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా కు చెందిన 23 ఏళ్ల విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మరణించిన నేపథ్యంలో స్నేహితులు ఫండ్ రెయింగ్ కార్యక్రమం చేపట్టారు. రాజ్యలక్ష్మి పేరెంట్స్ అమెరికాకు వెళ్లడం కోసం, ఆమె తీసుకున్న ఎడ్యుకేషన్ లోన్ తిరిగి చెల్లించడం కోసం, ఆ తర్వాత ఆమె పేరెంట్స్ బతుకుదెరువు కోసం తాను ఫండ్ రైజ్ చేస్తున్నానని కజిన్ చైతన్య తెలిపారు. టెక్సాస్‌లోని ఓ యూనివర్సిటీలో ఇటీవలే గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి ఉద్యోగాన్వేషణలో ఉన్న యార్లగడ్డ రాజ్యలక్ష్మి నవంబర్ 7న నిద్రలోనే ప్రాణాలు విడిచింది. ఆమె గత రెండు మూడు రోజులుగా దగ్గుతో బాధపడుతున్నదని రాజ్యలక్ష్మి స్నేహితురాళ్లు తెలిపారు. ఈ క్రమంలోనే నవంబర్ 6న రాత్రి నిద్రపోయిన రాజ్యలక్ష్మి 7న ఉదయం అలారం మోగుతున్నా లేవలేదని, తాము వెళ్లి చూసేసరికి చనిపోయి ఉందని చెప్పారు. రెండు మూడు రోజులుగా రాజ్యలక్ష్మి తీవ్రమైన దగ్గు, ఛాతినొప్పితో బాధపడుతున్నదని ఆమె స్నేహితురాళ్లు చెప్పారని అమెరికాలోనే ఉంటున్న ఆమె కజిన్ చైతన్య తెలిపారు. నవంబర్ 6న నిద్రపోయి మరుసటి రోజు లేవలేదని చెప్పారని, తాము వెళ్లి చూసేరికి ఆమె చనిపోయి ఉందని తెలిపారని అన్నారు. ఈ క్రమంలో తామె ఫండ్ రెయింగ్ కోసం స్నేహితుల నుంచి సాయం అర్థిస్తున్నామని తెలిపారు.

# సభకు రాని జగన్ గురించి ఏం మాట్లాడుతాం

**- ప్రతిపక్ష హోదా ఇవ్వడానికి నేనెవరిని**

**- అసెంబ్లీకి వస్తే మాట్లాడే అవకాశం ఇస్తా**

**- అందరి ఎమ్మెల్యేల లాగా ఆయనా ఓ ఎమ్మెల్యేనే**

**- జగన్‌పై స్పీకర్ అయన్నపాత్రుడు ఆసక్తిక కామెంట్స్**



**రాజమండ్రి, నవంబర్ 10 వెలుతురు:**
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై ఆసక్తికర కామెంట్స్ చేశారు. నాకేం సంబంధం అంటూనే.. జగన్‌పై సెటైర్లు వేశారు. జగన్ ఒక సాధారణ ఎమ్మెల్యే మాత్రమే అన్న అయ్యన్న.. అసెంబ్లీకి రాకపోవడంపై తనదైన శైలిలో కామెంట్స్ చేశారు. సోమవారం నాడు అనపర్తి మండలం కుతుకులూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. జగన్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదంటూ పలువురు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. జగన్ ఒక సాధారణ ఎమ్మెల్యే. వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా లేదు. జగన్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదంటూ చాలా మంది నన్ను ప్రశ్నిస్తున్నాను. జగన్ రాకపోతే నాకేమి సంబంధం. సభాపతిగా అన్ని పార్టీల ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం ఇవ్వడం నా బాధ్యత. బాధ్యత ప్రకారమే జగన్‌కు మాట్లాడే అవకాశం ఇస్తాం. ప్రతిపక్ష హోదా ఇస్తేనే జగన్ అసెంబ్లీకి వస్తానంటున్నాడు. దేశంలో ఎక్కడా 11 సీట్లకు ప్రతిపక్ష హోదా ఇచ్చిన దాఖలాలు లేవు. ప్రతిపక్ష హోదాపై జగన్ నిందలు వేయడం తప్పు. ప్రజలే జగన్‌కు 11 సీట్లు ఇస్తే నేనేం చేస్తాను. నేను అసెంబ్లీలో రాజ్యాంగబద్ధంగానే నడుచుకుంటున్నాను.' అని స్పీకర్ అయ్యన్న చెప్పుకొచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభవం తరువాత వైఎస్ జగన్ అసెంబ్లీ వైపు చూసిందే లేదు. ప్రమాణ స్వీకారం సమయంలో మాత్రమే ఆయన అసెంబ్లీకి వచ్చి వెళ్లారు. ఆ తరువాత సభకు వచ్చిన సందర్భమే లేదు. అదేమంటే.. తనకు ప్రతిపక్ష హోదా కావాలని.. అలాగైతేనే అసెంబ్లీకి వస్తానంటూ వింత వాదనలు చేస్తున్నారు. అయితే, అసెంబ్లీ నిబంధనల ప్రకారం వైసీపీకి ప్రతిపక్ష హోదా వచ్చే పరిస్థితి లేదు. కేవలం 11 అసెంబ్లీ స్థానాలు గెలిచిన వైసీపీకి ప్రతిపక్ష హోదా ఎలా ఇస్తారంటూ అధికారపక్షం ఎదురు ప్రశ్నిస్తోంది. అయినప్పటికీ.. మొండిపట్టుదలతో ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానంటూ జగన్ సభకు డుమ్మా కొడుతూనే ఉన్నారు. ఈ వ్యవహారం పొలిటికల్‌గా ఇప్పటికీ హాట్ డిస్కషన్‌గా నడుస్తోంది.

## ఎర్రకోట వద్ద జరిగిన పేలుగు ఘటన

**- అన్నకోణాల్లో దర్యాప్తు సాగుతోంది**

**- కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి**




**న్యూఢిల్లీ,నవంబర్10( వెలుతురు):**
ఎర్రకోట సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన భారీ పేలుడు ఘటనపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వేగంగా స్పందించారు. ఈ ఘటనపై అన్ని కోణాల నుంచి దర్యాప్తు జరుపనున్నట్టు చెప్పారు. 'సాయంత్రం 7 గంటలకు పేలుడు జరిగింది. ఎర్రకోట సమీపంలోని సుభాష్ మార్గ్ ట్రాఫిక్స్ సిగ్నల్ వద్ద కారులో పేలుడు సంభవించింది. ఈ పేలుడులో పలువురు పాదచారులు గాయపడగా, కొన్ని వాహనాలు దెబ్బతిన్నాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం పలువురు ప్రాణాలు కోల్పోయారు. పేలుడు జరిగిన 10 నిమిషాల్లోనే ఢిల్లీ క్రైం బ్రాంచ్, ఢిల్లీ స్పెషల్ బ్రాంచ్ పోలీసు ఘటనా స్థలికి చేరుకున్నారు. ఎన్ఎస్‌జీ, ఎన్ఐఏ టీమ్‌లు, ఎఫ్ఎస్ఎల్ టీమ్‌లు కూలంకషంగా దర్యాప్తు జరుపుతున్నాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలు పరిశీలించాలని ఆదేశాలిచ్చాం. ఢిల్లీ సీపీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌చార్జితో మాట్లాడాను. వారిరువురూ ఘటనా స్థలి వద్ద ఉన్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర విచారణ జరుపుతాం. ఆ వివారాలను పబ్లిక్‌కు తెలియజేస్తాం. ఆసుపత్రికి స్వయంగా వెళ్లి క్షతగాత్రుల పరిస్థితిని తెలుసుకుంటాను' అని అమిత్‌షా తెలిపారు. ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో పేలుడు ఘటన పై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ఈ ఘటనపై ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్ఎస్‌జీ, ఎన్ఐఏ, ఫోరెన్సిక్ బృందాలు సమగ్ర దర్యాప్తు ప్రారంభించాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలను పరిశీలించాలని ఆదేశించాం. ఢిల్లీ సీపీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌ఛార్జ్‌తో మాట్లాడాను. వారు ప్రస్తుతం ఘటనా స్థలంలో పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తాం. వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతాం అని అమిత్ షా తెలిపారు. అంతకుముందు ఈ ఘటనపై అమిత్ షా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడారు. పేలుడు ఘటన వివరాలను ఆయనకు కమిషనర్ వివరించారు. ఈ ఘటనకు సంబంధించి ఎప్పటికప్పుడు ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌ను కేంద్ర హోంమంత్రి ఆరా తీస్తున్నారు.

## డీప్‌ఫేక్ సమస్యలపై సిజెఐ ఆందోళన

**- అప్రమత్తంగా ఉండాలని న్యాయవాదులకు హెచ్చరిక**




**న్యూఢిల్లీ,నవంబర్10( వెలుతురు):**
ఆధునిక సాంకేతిక యుగంలో చాలా మంది డీప్‌ఫేక్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. వాయిస్ క్లోనింగ్, డీప్‌ఫేక్, చాట్‌బాట్ ఫిషింగ్ వంటి టూల్స్, యాప్స్‌ను ఉపయోగించి దీని ద్వారా సైబర్ నేరగాళ్లు తేలికగా మోసాలకు పాల్పడుతున్నారు. ఈ డీప్‌ఫేక్ ఫొటోలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ సైతం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏఐ దుర్వినియోగం న్యాయవ్యవస్థపై కూడా పెరుగుతుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎందరో న్యాయమూర్తులు, న్యాయవాదుల మార్ఫింగ్ చిత్రాలు కూడా తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఏఐ దుర్వినియోగం విషయంలో న్యాయవాదులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సాధారణ ఏఐకి, జెన్ ఏఐకి మధ్య చాలా వ్యత్యాసముందని..జెన్ ఏఐని న్యాయవ్యవస్థలోకి వస్తే అది ఉనికిలో లేని చట్టాలను కూడా రూపొందిస్తుందని న్యాయవాది కార్తికేయ రావల్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. దీని వల్ల న్యాయ వ్యవస్థలో అస్పష్టత నెలకొంటుందని.. కాబట్టి న్యాయ సంస్థలలో జనరేటివ్ ఏఐ వినియోగాన్ని నియంత్రించడానికి మార్గదర్శకాలను రూపొందించేలా ఆదేశాలు జారీ చేయాలని సుప్రీం కోర్టును కోరారు. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ బి.ఆర్. గవాయ్ ధర్మాసనం సోషల్ మీడియాలో తమ డీప్ ఫేక్ ఫొటోలు కూడా ఉండడం చూసి ఆందోళనకు గురైనట్లు పేర్కొంది. ఈ కేసుపై విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఏఐ అనేది మనిషి మెదడు లాగా ఆలోచించి, నేర్చుకుని, సమస్యలు పరిష్కరించే టెక్నాలజీ. కానీ జనరేటివ్ ఏఐ కేవలం మనం అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పడమే కాకుండా కొత్త విషయాలను సృష్టిస్తుంది. దానికి ఒక్క మాట చెప్పగానే ఎటువంటి సమాచారం ఇవ్వకపోయినా కథలు రాస్తుంది. ఫొటోలు, వీడియోలు రూపొందిస్తుంది. పాటలు కంపోజ్ చేస్తుంది. ఎటువంటి కొత్త విషయాలనైనా సొంతంగా సృష్టించ గలుగుతుంది.

## గ్రూప్-2 అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్

**- నేటి నుంచి తెలుగువర్సిటీలో ప్రక్రియ**

**హైదరాబాద్,నవంబర్10( వెలుతురు):**
గ్రూప్-3 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాలను టీజీపీఎస్సీ పరిశీలించనుంది. మంగళవారం నుంచి హైదరాబాద్ నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనుంది. ఈ ప్రక్రియ నవంబర్ 26 వరకు కొనసాగనుంది. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరిశీలన జరుగనుందని టీజీపీఎస్సీ వెల్లడించింది. ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు 2 జిరాక్స్ సెట్లు కూడా తమతోపాటు తీసుకురావాల్సి ఉంటుంది. ధ్రువపత్రాల పరిశీలన కు ఎంపికైన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్ల జాబితాను టీజీపీఎస్సీ ఇప్పటికే లిలిలి.బిణబాబఞ. ఐనీల.తిని వెబ్‌సైట్‌లో ఉంచింది. వెరిఫికేషన్‌కు ఏ రోజు, ఏ షెడ్యూల్‌లో హాజరు కావాలనే పూర్తి వివరాలను అందుబాటులో ఉంచినట్లు కమిషన్ కార్యదర్శి ప్రియాంక వెల్లడించారు. అభ్యర్థులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం హాజరు కావాలని సూచించారు. కాగా, కమిషన్ పేర్కొన్న తేదీలలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకాని అభ్యర్థుల అభ్యర్థిత్వం తదుపరి ప్రక్రియకు పరిగణించబడదని స్పష్టం చేశారు. వెరిఫికేషన్‌కు హాజరైన వారికి సంబంధించి ఏవైనా పెండింగ్‌లో ఉన్న పత్రాలు ఉంటే, వాటిని నవంబర్ 29 (రిజర్వ్ డే) సాయంత్రం 5 గంటల తర్వాత అంగీకరించబడవని వెల్లడించారు.




## ప్రైవేట్ ఆస్పత్రికి వినియోగదారుల ఫోరం షాక్

**- గర్భిణి మృతికి కారణమైనందుకు కోటి పరిహారం చెల్లించాలని ఆదేశం**

**నల్లగొండ,నవంబర్10( వెలుతురు):**
నార్కట్‌పల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి యాజమాన్యానికి నల్గొండ జిల్లా వినియోగదారుల ఫోరం బిగ్ షాక్ ఇచ్చింది. ఓ మహిళకు నిర్లక్ష్యంగా వైద్యం చేసి, ఆమె ప్రాణాలు బలిగొన్న కేసులో బాధిత కుటుంబానికి రూ.కోటి పరిహారం చెల్లించాలని ఆదేశించింది. నెల రోజుల్లో ఆ డబ్బు చెల్లించకపోతే 9శాతం వడ్డీతో ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళ్తే.. నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన స్వాతిని 2018 జులై 9న డెలివరీ కోసం కుటుంబ సభ్యులు నార్కట్‌పల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. జులై 13 రాత్రి ఆమెకు సర్జరీ చేసిన వైద్యులు.. రెండు సార్లు మత్తు మందు ఇవ్వడంతో వైద్యం వికటించి.. 14న స్వాతి మృతి చెందారు. దానిని కప్పిపుచ్చుకునేందుకు వైద్యులు సినిమా రేంజ్‌లో సీన్ క్రియేట్ చేసి.. తమ తప్పులేదని నిరూపించు కునేందుకు ప్రయత్నించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేయగా.. పలుమార్లు విచారణ చేపట్టిన ఫోరం తాజాగా తీర్పు వెలురించింది.

## ఢిల్లీ పేలుళ్లతో హైదరాబాద్‌లో అప్రమత్తం

**- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో విస్తృత తనిఖీలు**

**హైదరాబాద్,నవంబర్10( వెలుతురు):**
దేశ రాజధాని ఢిల్లీ సోమవారం సాయంత్రం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. ఎర్రకోట మెట్రోస్టేషన్ సమీపంలో ఒక్కసారిగా కారులో పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి 11 మంది మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఢిల్లీ పేలుడుతో కేంద్ర హోంమంత్రిత్వశాఖ అప్రమత్తమైంది. పలు రాష్ట్రాలను సైతం అప్రమత్తం చేసింది. ఇదే సమయంలో మంగళవారం ఎన్నికలు జరిగే హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ లో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. పలు కార్లను, అనుమానిత వాహనాలను పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. ఢిల్లీ పేలుడు ఘటనతో హైదరాబాద్ పోలీసులు అప్రమత్తమయ్యారు. పాతబస్తీలో అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు ప్రారంభించారు. ప్రధానంగా హైదరాబాద్ పాత నగరం నాకాబందీతో పాటు ఇతర రద్దీ ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఢిల్లీ పేలుళ్ల దృష్ట్యా హైదరాబాద్ సిటీ కమిషనర్ వీసీ సజ్జనార్ నగర ప్రజలకు కీలక విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. మంగళవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనుంది. దీంతో ఈ నియోజకవర్గంలో పోలీసులు అప్రమత్తమయ్యారు.

## విశాఖలో వివాహిత ఆత్మహత్య

**విశాఖపట్టణం,నవంబర్10( వెలుతురు):**
ఏపీలో మరో దారుణ ఘటన జరిగింది. విశాఖపట్నం నగరంలోని గోపాలపట్నం ప్రాంతం ఇంద్రనగర్ లో మహిళ శ్యామల (28) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. దిలీప్ కుమార్ అనే వ్యక్తితో శ్యామలకు వివాహం జరిగి సంవత్సరకాలం అయింది. అయితే పిల్లలను కనే విషయంలో భార్య భర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవని చెబుతున్నారు. ఈ క్రమంలోనే రాత్రి 11 గంటల సమయంలో భర్త దిలీప్ కుమార్ ఇంటికి వచ్చి చూసే సరికి శ్యామల ఉరివేసుకొని కనిపించింది. ఒక్కసారిగా షాక్ కు గురైన దిలీప్.. పోలీసులకు సమాచారం అందించారు. భర్త దిలీప్ వేధింపులు తాళలేక తమ కూతురు శ్యామల ఆత్మహత్య చేసుకుందంటూ పోలీసులకు మృతురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## యువ హీరో శర్వానంద్ తాజా చిత్రం బైకర్

అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటిస్తున్న చిత్రం బైకర్. ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీరు బైకర్ స్పీడ్ ఎలా ఉందో చూశారు. ఇక ఇప్పుడు ప్రెప్పీ మెలోడీ టైం వచ్చేసిందంటూ.. ఫస్ట్ సింగిల్ ప్రోమో అప్‌డేట్ లుక్ విడుదల చేశారు. హెల్మెట్ పెట్టుకున్న హీరోయిన్‌తో రొమాంటిక్ మూడ్‌లో ఉన్న శర్వానంద్ స్టిల్ సాంగ్‌పై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ పాట ప్రోమోను నవంబర్ 11న లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. గిబ్రాన్ మ్యాజికల్ ఆల్బమ్‌ను రెడీ చేస్తున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్.. ఇక్కడ ప్రతీ బైకర్‌కు ఓ కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ.. చావుకు ఎదురెళ్లే కథ.. అంటూ సాగే వాయిస్‌తో ఓవర్‌తో మొదలైన గ్లింప్స్ బైక్ రేసుతో సాగుతుంది. ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ అంటూ బైక్ రేసింగ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్ధంగా ఉండండి.. అంటూ శర్వానంద్ టీం ఇప్పటికే బైకర్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేస్తుంది. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ కృష్ణారెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. బైకర్‌లో డాక్టర్ రాజశేఖర్ శర్వానంద్ తండ్రి పాత్రలో కనిపించనుండగా బ్రహ్మాజి, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు.





## ప్రేమంటే మూవీ నుంచి పెళ్లి షురూ పాట విడుదల




ప్రియదర్శి, ఆనంది జంటగా తెరకెక్కిన చిత్రం 'ప్రేమంటే' శ్రీ వేంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ బేనర్‌పై పుస్కూర్ రామ్‌మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మించారు. రానా దగ్గుబాటి సమర్పిస్తున్నారు. ఈనెల 21న విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఈ చిత్రం నుంచి పెళ్లి పాట 'పెళ్లి షురూ'ను హీరోయిన్ శ్రీలీల చేతుల మీదుగా విడుదల చేశారు.వివాహ వేడుకల ఉత్సాహాన్ని, సంబరాన్ని తెలిపేలా ఉన్న ఈ పాటను శ్రీమణి రాశారు. దీపక్ బ్లూ, శ్రేయా ఘోషల్ ఆలపించగా, లియోన్ జేమ్స్ సంగీతం అందించారు. ఈ పాట నూతన జంట భావోద్వేగాలను అందంగా ఆవిష్కరిస్తుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి ఎడిటర్: రాఘవేంద్ర తిరుణ్, సినిమాటోగ్రఫీ: విశ్వనాథ్ రెడ్డి.

## రవితేజ కొత్త సినిమా పోస్టర్ ఔట్

మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఆర్76 తెరకెక్కుతున్నసంగతి తెలిసిందే. సుధాకర్ చెరుకూరి భారీగా ఈ సినిమాను ప్లాన్ చేసారు. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్ కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమాకి 'భర్త మహాశయులారా' టైటిల్ అనుకుంటున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే సోమవారం ఈ సినిమా టైటిల్ విడుదల చేయడానికి టైం ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ లోపే టైటిల్ సగం చెప్పి చెప్పకుండా పోస్టర్స్ లీక్ చేసారు. టైటిల్ చూస్తే.. మొత్తానికి 'భర్త మహాశయులారా' టైటిల్నే ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. తాజాగా ఓ పాట కోసం ప్రత్యేకమైన సెట్ వేశారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో రూపొందుతున్న అదిరిపోయే డ్యాన్స్ నంబర్ చిత్రీకరిస్తున్నారు. ఎమోషనల్ కథలతో అలరించే దర్శకుడు కిశోర్ తిరుమల ఈ చిత్రాన్ని అన్ని వర్గాల ప్రేక్షకుల ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు. ఈ సినిమాకి సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ ప్రసాద్ మూరెళ్ళ. నేషనల్ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.




## రాజాసాహెబ్‌పై పెరుగుతున్న అంచనాలు



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న హారర్–కామెడీ ది రాజా సాబ్ చిత్రం పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమా నుండి ఫస్ట్ సింగిల్ ఎప్పుడు వస్తుందన్న దానిపై అభిమానుల మధ్య పెద్ద చర్చ జరుగుతోంది. దీనిపై చివరికి నిర్మాత ఎస్‌కేఎన్ స్పందించి క్లారిటీ ఇచ్చారు. ఎస్‌కేఎన్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఫస్ట్ సింగిల్ విడుదలలో ఆలస్యం రావడానికి కారణం ఉత్తర భారత, తెలుగు మార్కెటింగ్ టీమ్‌ల మధ్య చర్చలు అని చెప్పారు. మొదటగా 'రెబెల్ సాబ్' అనే ఎనర్జిటిక్ సాంగ్‌ను ముందుగా విడుదల చేయాలని అనుకున్నా, ఉత్తర భారత పంపిణీ దారులు మాత్రం ముందుగా మెలోడి సాంగ్ రిలీజ్ చేయాలని సూచించారని తెలిపారు. ఈ భిన్నాభి ప్రాయాల వల్లే చిన్న ఆలస్యం జరిగిందని అన్నారు.దక్షిణ భారత మార్కెట్లో సాధారణంగా లిరికల్ వీడియోలు మాత్రమే రిలీజ్ చేసి, పూర్తి సాంగ్ వీడియోలను థియేటర్స్‌లో చూపిస్తారని, కానీ ఉత్తర భారత మార్కెట్లో మాత్రం పూర్తి వీడియో సాంగ్స్ ముందుగానే విడుదల చేస్తారని ఎస్‌కేఎన్ వివరించారు. ఇందుకే ఆలస్యం జరిగుతుందని తెలియజేశారు. 'ది రాజా సాబ్'లో ఐటెమ్ సాంగ్ ఉండదని, అయితే ఒక పాపులర్ హిందీ సాంగ్‌ను రీమిక్స్ వెర్షన్‌గా తీస్తున్నామని నిర్మాత తెలిపారు. ప్రతి సాంగ్ రిలీజ్ మధ్య 10–14 రోజుల గ్యాప్ ఇస్తారని, ఇలా చేయడం వల్ల ప్రేక్షకులు ప్రతి సాంగ్‌ను మంచి మ్యూజిక్ అనుభవంతో ఆస్వాదించగలరని చెప్పారు. ఎస్‌కేఎన్ ప్రకారం, ఫస్ట్ సింగిల్ నవంబర్ మూడో లేదా నాలుగో వారంలో విడుదల కానుంది. ఆ తర్వాత సినిమా ప్రమోషన్లు డిసెంబర్ చివరి వరకు కొనసాగుతాయి. ఈ క్రమంలో 'ది రాజా సాబ్' నువచ్చే జనవరి 9న, సంక్రాంతి సీజన్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి టీమ్ సన్నాహాలు చేస్తోంది. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మొత్తానికి, 'ది రాజా సాబ్' ఫస్ట్ సింగిల్‌పై ఉన్న ఆసక్తి మరింత పెరిగింది. నిర్మాత ఎస్‌కేఎన్ ఇచ్చిన తాజా అప్‌డేట్‌తో అభిమానులు ఊరట చెందారు. మెలోడి సాంగ్ రూపంలో రాబోయే ఈ ఫస్ట్ సింగిల్, ప్రభాస్ మ్యూజిక్ జర్నీకి కొత్త ఛాప్టర్‌గా నిలిచే అవకాశముంది.

## మీ ఆతిథ్యం అదుర్స్.. ప్రభాస్‌కు ఇమాన్వీ కితాబు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఆతిథ్యం ఎలా ఉంటుందో అభిమానులు, మూవీ లవర్స్‌కు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు ప్రభాస్ ఇంటి భోజనం ఎంత ప్రత్యేకమో పలు సందర్భాల్లో షేర్ చేసుకున్నారు. ప్రభాస్ ఆతిథ్యాన్ని స్వీకరించిన వారిలో తాజాగా అతడి కోస్టార్ ఇమాన్వీ కూడా చేరిపోయింది. ప్రభాస్, ఇమాన్వీ కాంబినేషన్‌లో ఫౌజీ సినిమా వస్తోన్న విషయం తెలిసిందే. ఫౌజీ మూవీ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. షూటింగ్ బ్రేక్ టైంలో ఇమాన్వీ ప్రభాస్ ఇంట్లో పసందైన భోజనాన్ని రుచి చూసింది. సర్‌ప్రైజింగ్‌గా, సంతోషంగా అనిపించింది.. మీ ఆతిథ్యానికి నా మనస్సు, పొట్ట నిండుగా మారిపోయాయి. ప్రభాస్ గారు మీ ఆతిథ్యానికి ధన్యవాదాలు.. అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది ఇమాన్వీ. ఇప్పుడీ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న ఫౌజీ చిత్రంలో శాండల్ వుడ్ భామ, సింగర్ చైత్ర జే అచర్ కీలక పాత్రలో నటిస్తోంది. పీరియాడిక్ యాక్షన్ రొమాంటిక్ డ్రామా వస్తోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026 ఆగస్టులో విడుదల చేసేందుకు ఎ÷–లాన్ చేస్తున్నారు. ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ చేస్తున్నాడు. దీంతోపాటు సలార్ 2, కల్కి 2, స్పిరిట్ చిత్రాలు ట్రాక్‌పై ఉన్నాయి.



## తండ్రీకొడుకుల పోటాపోటీ పాటల డ్యాన్స్‌లు

### దుమ్మురేపుతున్న చిరు, చరణ్‌లు

ఒకప్పుడు హీరోల మధ్య పోటీ ఉండేది. ఒక హీరో చేసిన కథ, పాట,్గ ÷ట్ హిట్టయితే అలాంటిదే తమ హీరో కూడా చేయాలని అభిమానులు కోరుకునేవారు. అందుకు తగ్గట్టే హీరోలు, దర్శకులు ఆయా సన్నివేశాలను డిజైన్ చేసుకునేవారు. ఇప్పుడు సొంతవారి నుంచే పోటీ ఎదురవుతోంది. అటు చిరంజీవి , ఇటు రామ్‌చరణ్ తమ కొత్త చిత్రాల్లోని పాటలతో సోషల్ మీడియాను ఊపేస్తున్నారు. పోటీ మాట ఎలా ఉన్నా, మెగా అభిమానులు మాత్రం ఆనందంలో తేలియాడుతున్నారు.అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' . నయనతార కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. చిత్ర ప్రచారంలో భాగంగా విడుదల చేసిన 'మీసాల పిల్ల సాంగ్ యూత్‌ను విశేషంగా ఆకట్టుకుంటోంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం, ఉదిత్ నారాయణ్ గాత్రానికి చిరంజీవి గ్రేస్ తోడవడంతో ఈ పాట ట్రెండ్ అవుతోంది. ఇప్పటికే 50 మిలియన్ వ్యూస్‌తో దూసుకుపోతోంది. సాంగ్‌ను ఎంజాయ్ చేస్తూ డ్యాన్స్ చేయడంలో చిరంజీవి ఆయనకు ఆయనే సాటి. తెరపై ఆ గ్రేస్ చిరులో మాత్రమే చూడగలం. తండ్రి బాటలోనే పయనిస్తూ అదరగొడుతున్నారు రామ్‌చరణ్. ఆయన కథానాయకుడి గా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పెద్ది'. జాన్వీకపూర్ కథానాయిక. ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకుడు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ నుంచి 'చికిరి.. చికిరి' అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఇందులో చరణ్ వేసిన స్టెప్ సోషల్‌మీడియాను ఊపేస్తోంది. చిన్నా, పెద్దా వయసుతో సంబంధం లేకుండా దీన్ని రీక్రియేట్ చేసి, పంచుకుంటున్నారు. అతి తక్కువ సమయంలోనే ఈ పాట 50 మిలియన్ వ్యూస్‌ను సొంతం చేసుకోవడం గమనార్హం. వచ్చే ఏడాది మార్చి 27న 'పెద్ది ప్రేక్షకుల ముందుకురానుంది.



## మరోమారు పెరిగిన బంగారం ధరలు

**- 24 క్యారెట్ల బంగారం ధర 1, 23, 220కి చేరిక**



**హైదరాబాద్,నవంబర్10( వెలుతురు):**
ఇటీవలి కాలంలో వరుసగా తగ్గుతూ వస్తున్న బంగారం ధర సోమవారం మళ్లీ పెరిగింది. తీసుకుంది. 10వతేదీ ఉదయం 9 గంటల తర్వాత బంగారం ధర భారీగా పెరిగింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 23, 220కి చేరింది. గతంతో పోల్చుకుంటే దాదాపు రూ.1200 పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 11, 950కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే దాదాపు రూ.1100 పెరిగింది.ఇటీవల ధర బాగా తగ్గడంతో కొనుగోళ్లు పెరగడమే ఈ పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఇక, ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 23, 370కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 13, 100కి చేరుకుంది.ఇక వెండి ధరల్లో కూడా భారీ పెరుగుదల నమోదైంది. కేజీకి 2,500 రూపాయల మేర వెండి ధర పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ. 1, 67, 000గా ఉంది. ఇక, ఢిల్లీలో కిలో వెండి ధర రూ.1, 55, 000గా ఉంది. పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడూ మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు మిక్షించుకోవాల్సి ఉంటుంది.

## ఆస్పత్రికి తీసుకుని వచ్చేసరికే మృతి

**- అందెశ్రీ మరణంపై గాంధీ వైద్యుల వివరణ**



**హైదరాబాద్,నవంబర్10( వెలుతురు):**
కవి అందెశ్రీ రణపై గాంధీ వైద్యులు వివరణ ఇచ్చారు. అస్వస్థతకు గురైన ప్రముఖ కవి, రచయిత అందెశ్రీని సోమవారం ఉదయం 7.20 గంటలకు గాంధీ ఆసుపత్రికి తీసుకువచ్చారని వైద్యుడు సునీల్ కుమార్ తెలిపారు. అప్పటికే ఆయన గుండెపోటుతో చనిపోయారని చెప్పారు. 'మా దగ్గరికి వచ్చేటప్పటికే ఆయన చనిపోయి 5 లేదా 6 గంటలు అయినట్లు ఉంది. అందెశ్రీకి 15 సంవత్సరాలుగా రక్తపోటు ఉంది. దీనికి సంబంధించిన మందులను నెలరోజులుగా ఆయన వాడటం లేదని తెలిసింది. 3 రోజులుగా ఆయాసంతో బాధపడుతున్నారు. రాత్రి భోజనం చేశాక మామూలుగానే పడుకున్నారు. ఉదయం వెళ్లి చూస్తే కిందపడి ఉన్నారని కుటుంబ సభ్యులు చెప్పారని సునీల్ కుమార్ తెలిపారు.

## కార్తీక సోమవారంతో శైవక్షేత్రాల్లో రద్దీ

**- పంచారామ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు**

**- భక్తులతో కిటకిటలాడిన శైవాలయాలు**



**అమరావతి,నవంబర్10( వెలుతురు):**
కార్తీక మాసం మూడో సోమవారంతో శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటాడాయి. శివుడికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసంలో ఆ మహాదేవుడుని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తుంటారు. కార్తీక మాసం ఎంతో పవిత్రమైనది, విశిష్టమైనది అని పురాణాలు చెబుతున్నాయి. కార్తీక మాసంలో భక్తులు నదుల్లో పుణ్యస్నానాలు ఆచరిస్తుంటారు. అరటి డొప్పల్లో దీపాలు వెలిగించి నదుల్లో వదులుతుంటారు. శైవక్షేత్రాల్లో శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహి స్తుంటారు. హర హర మహాదేవ శంభోశంకర అంటూ శివనామస్మరణతో ఆలయాలు మార్మోగుతుంటాయి. ఇక కార్తీక మాసం మూడో సోమవారం సందర్భంగా ఏపీలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పంచారామ క్షేత్రం, ద్రాక్షరామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం, పాదగయా క్షేత్రం, శ్రీశైలం ఆలయాలకు భక్తులు పోటెత్తారు. వేకువజామునే పుణ్యస్నానాలు ఆచరించి ఈశ్వరుడిని దర్శించుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోని క్షీరా రామలింగేశ్వర స్వామి వారి పంచారామ క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. పవిత్ర కార్తీకమాసం మూడవ సోమవారం సందర్భంగా వేకువజాము నుంచి స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు. విశాఖపట్నంలో కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే శివాలయాలకు భక్తులు క్యూకట్టారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కార్తీక మాసం మూడవ సోమవారం కావడంతో ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. పంచాక్షరీనామంతో ఆలయంలో మార్మోగింది. తెల్లవారుజామున నుంచే భక్తులు సప్త గోదావరిలో స్నానమాచరించి శ్రీ స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి, స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. ÷ూజమండ్రిలో కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా భక్తులు గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించి.. కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శైవ క్షేత్రాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకినాడ జిల్లాలోని పిఠాపురం పాదగయ పుణ్యక్షేత్రంలో పెద్ద ఎత్తున కార్తీకమాస పూజలు నిర్వహించారు. కార్తీక మాసం మూడవ సోమవారం కావడంతో అరటి డొప్పలపై కార్తీక దీపాలు వెలిగించి పుష్కరిణిలో వదులుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పూజలు చేస్తున్నారు. రాజరాజేశ్వరి సమేత ఉమాకుక్కుటేశ్వర స్వామి వారిని, పదవ శక్తిపీఠం పురుహూతికా దేవి అమ్మ వార్లను దర్శించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శ్రీశైలంలో భక్తులు కార్తీకమాసం పూజలు నిర్వహించారు. మూడవ సోమవారం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. దీంతో స్వామి వారి దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. వేకువజామున నుంచే పాతాళగంగలో భక్తులు పుణ్యస్నాలు ఆచరించి గంగమ్మ ఒడిలో కార్తీక దీపాలను వదులుతూ మొక్కులు తీర్చుకుంటున్నారు. క్యూ కంపార్టుమెంట్‌లలో వేచి ఉన్న భక్తులకు శివసేవకులు పులిహోర, బిస్కెట్లు మంచినీటిని పంపిణీ చేస్తున్నారు. గంగాధర మండపం వద్ద మహిళా భక్తులు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

# అందెశ్రీమృతికి మంత్రుల సంతాపం

**- తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు**



**హైదరాబాద్,నవంబర్10( వెలుతురు):**
ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతిపై తెలంగాణ మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ కీలక పాత్ర పోషించారని వారు కొనియాడారు. ఈ మేరకు మంత్రులు ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ ప్రజాగాయకుడు అందెశ్రీ అకాల మరణంపై తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అందెశ్రీ హఠాన్మరణంపై మంత్రి సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి ఇది ఎప్పటికీ పూడ్చలేని లోటని పేర్కొన్నారు. మలిదశ ఉద్యమ కెరటమై, రాష్ట్ర సాధన ఆకాంక్షను కోట్లాది ప్రజల గుండెల్లో బలంగా నిలిపిన చారిత్రక గీతాన్ని అందించిన మహనీయుడు అందెశ్రీ అని కొనియాడారు. ఆయన కలం నుంచి జాలువారిన ప్రతి పదం, తెలంగాణ చరిత్రకు నిలువెత్తు సాక్ష్యమని తెలిపారు. ఆయన సాహితీ సంపద, ముఖ్యంగా జయ జయహే తెలంగాణ గీతం ఉన్నంత వరకు అందెశ్రీ మన గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోతారని కొనియాడారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ ప్రజాగాయకుడు అందెశ్రీ అకాల మరణంపై తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావంలో ఆయన రచనలు, గానం కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.ప్రముఖ కవి రచయిత, తెలంగాణ రాష్ట్ర గీతం సృష్టికర్త అందెశ్రీ మరణంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతిపై తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మల్లు భట్టి విక్రమార్క ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతిపై తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్ర దిగ్బాం÷-రతి వ్యక్తం చేశారు. తనకు అత్యంత ఆప్తుడని.. ఆయన అకాల మరణం వ్యక్తిగతంగా తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. 'జయ జయహే తెలంగాణ' అని ముక్కోటి గొంతుకైన అందెశ్రీ స్వరాష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో వారి కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందని ప్రశంసించారు. ఆయన మరణం యావత్ తెలంగాణ సమాజానికి తీరని లోటని అన్నారు. తీవ్ర విషాదంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతిపై మంత్రి వాకిటి శ్రీహరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ మరణం తెలంగాణ సాహిత్య లోకానికి తీరని లోటని తెలిపారు. అందెశ్రీ పాటతో తెలంగాణ చరిత్ర, ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని నొక్కి చెబుతూ ఉద్యమాన్ని తీవ్రతరం చేశారని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో ఆయన పాత్ర కీలకమైనదని ఉద్ఘాటించారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మంత్రి వాకిటి శ్రీహరి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రముఖ కవి, గాయకుడు అందెశ్రీ మరణంపై ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. జయ జయహే తెలంగాణ ఉద్యమ గీతా రచయిత అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు అని జితేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## అందెశ్రీ మరణం తీరనిలోటు

**- భౌతిక కాయం వద్ద కిషన్ రెడ్డి నివాళి**



**హైదరాబాద్,నవంబర్10( వెలుతురు):**
ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మరణం తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి తీరని లోటని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అందెశ్రీతో పాల్గొనే అవకాశం తనకు వచ్చిందని గుర్తుచేశారు. తనతో పాటు పోరుయాత్రలో చాలా సభల్లో ఆయన పాల్గొనేవారని చెప్పుకొచ్చారు. చాలాసార్లు తమ ఇంటికి వచ్చి సమకాలీన అంశాలు, రాజకీయాల పై చర్చించామని గుర్తుచేశారు. అలాగే అందెశ్రీ తనకు సలహాలు కూడా ఇచ్చేవారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అందెశ్రీ నివాసానికి కిషన్‌రెడ్డి వెళ్లి ఆయన పార్థీవదేహానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. అందెశ్రీతో తనకు ఉన్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. 'మాయమైపో తున్నడమ్మ మనిషన్న వాడు, జయ జయహే తెలంగాణ' వంటి అద్భుతమైన పాటలను తెలంగాణ ఉద్యమ సమయంలో రాశారని పేర్కొన్నారు. ఆయన పాటలతో లక్షలాది మందిలో స్ఫూర్తి రగిలించారని తెలిపారు. అందెశ్రీ మృతిని తెలంగాణ సమాజం, కవులు, కళాకారులు జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పుకొచ్చారు. అనేక విషయాలను ముక్కుసూటిగా చెప్పే గొప్ప వ్యక్తిత్వం అందెశ్రీదని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నదులపై పరిశోధన చేసి పుస్తకం రాయాలనే సంకల్పంతో ఆయన అనేక పరిశోధనలు చేశారని వివరించారు. దురదృష్టవ శాత్తూ ఆ పుస్తకం పూర్తి కాకుండానే వారు దూరమ య్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంటే అందెశ్రీకి ఎంతో అభిమానం ఉందని తెలిపారు. చాలా పేదరికం నుంచి, గ్రామీణ ప్రాంతాల నుంచి ఆయన వచ్చారని వివరించారు. గ్రామీణ ప్రాంతాల సాహిత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసి, ప్రజల హృదయాలను గెలుచుకున్నారని కొనియాడారు. సమాజంలో మార్పు రావాలని, ప్రజల్లో చైతన్యం కలిగించాలని ప్రతి క్షణం అందెశ్రీ ఆలోచించేవారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.







Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com